సప్తగిరి రియల్ ఎస్టేట్స్
క్లియర్ టైటిల్ డీలింగ్ మా ప్రత్యేకత.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com

సప్తగిరి శ్రీనిలయ
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

సంపుటి : 19 | సంచిక : 115 | వెల : 4 | గురువారం 10 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని
# అమ్మేస్తారు

- ప్రభుత్వ సంస్థలన్నీ ప్రైవేట్ పరం అవుతున్నాయి
- ఎన్నికల సంస్థలు కూడా మోడీ గుప్పిట చిక్కుకున్నాయి
- బ్యాలెట్ పోరే దేశానికి శ్రీరామరక్ష
- అహ్మదాబాద్ కాంగ్రెస్ సభలో మల్లికార్జున ఖర్గే

**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** ప్రధాని మోడీ ఏదో ఒకరోజు దేశాన్ని అమ్మేస్తారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. మోడీ స్వరాష్ట్రమైన గుజరాత్ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ- (ఏఐసిసి) సమావేశాలు జరుగు తున్నాయి. అహ్మదాబాద్‌లో జరుగుతున్న ఈ సమావే శాల్లో ఆయన మాట్లాడుతూ.. 'దేశ ఆర్థిక వ్యవస్థలో గుత్తాధితప్యం నెలకొల్పబడుతోంది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తున్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ దెబ్బతింది. వారు బలహీన వర్గాల వారికి ఉద్యోగాలు ఇవ్వడం లేదు. వారు ప్రభుత్వరంగాన్ని ఒక్కొక్కటిగా అమ్మేస్తూ.. తమ స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఇదే కొనసాగితే.. మోడీ ఏదో ఒకరోజు ఈ దేశాన్ని అమ్మేస్తారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నిర్మించిన ప్రభుత్వ రంగ కర్మాగారాలను నాశనం చేస్తున్నారు. మీరు, నేను దేశం కోసం ఏం చేస్తున్నాం? భవిష్యత్ తరాలకు మనం ఏమి ఇవ్వాలను కుంటున్నాము? కాంగ్రెస్‌ను దుర్భాలాషలాడడం తప్ప మోడీ దగ్గర వేరే సమాధానాలు లేవు అని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంస్థలు కూడా వారి నియం త్రణలోకే వెళ్లాయి. ప్రభుత్వం వివరాలు 2లో

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

- ఉగ్రవాదం లాంటి సవాళ్లకు జైనమత విలువలే సమాధానం
- మహావీర్ జయంత్యుత్సవంలో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 09:** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, వివరాలు 2లో

## మాజీ గవర్నర్ తమిళసైకి
# పితృ వియోగం

- సంతాపం తెలిపిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణ మాజీ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ తండ్రి,తమిళనాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గొప్ప సాహితీవేత్త కుమారి అనంతన్ (హరికృష్ణన్ నాడార్ అనంతకృష్ణన్) మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మహాత్ముడి సిద్ధాంతాలను పునికిపుచ్చుకున్న దేశ భక్తుడు, తమిళ భాషా ప్రేమికుడు, అనంతన్ గారిని కోల్పోవడం ఎంతో బాధాకరం అని పేర్కొన్నారు. కుమారి అనంతన్ నాలుగుసార్లు శాసనసభకు, ఒకసారి పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు అందించారని గుర్తుచేశారు. తండ్రిని కోల్పోయి దుఃఖంలో ఉన్న తమిళ సై కి, వారి కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. అనంతన్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

## పెట్రోల ధరలతో
# కేంద్రం ఆర్థిక దోపిడీ

- సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు
- సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ
- పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి
- కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ


2లో



## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

- జల్‌పల్లి నివాసం ముందు మనోజ్ బైఠాయింపు
- ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసుల మొహరింపు
- ఆస్తి పంచాయితీ కాదంటున్న మంచు మనోజ్

**హైదరాబాద్,ఏప్రిల్9:** నటుడు మోహన్‌బాబు కుటుంబం మరోమారు రోడ్డున పడింది. సొంత గొడవలతో పోలీస్ స్టేషన్ ఎక్కిన తనయులు తాజాగా మరో వివరాలు 2లో

## గృహ వినియోగదారులకు
# శుభవార్త

- మరింత తగ్గనున్న ఇఎంఐ భారం
- ఆర్‌బిఐ నిర్ణయంపై రియల్టర్ల ఆనందం



**హైదరాబాద్,ఏప్రిల్9 :** రెపోరేటు తగ్గడంతో గృహరుణ వినియోగదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోమారు శుభవార్త చెప్పింది. దీంతో వడ్డీలు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. స్తబ్దుగా ఉన్న రియల్ రంగానికి ఇది బూమ్ ఇస్తుందని రియల్ ఎస్టే వర్గాలు చెబుతున్నాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు- తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటా యని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తంచేశాయి. ఆర్‌బీఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తంచేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తు ందని పేర్కొంటున్నాయి. ఆర్‌బీఐ తీసుకున్న నిర్ణయాన్ని బ్యాంకులు ఎంత వేగం అమలుచేసి.. వినియోగదారులకు ప్రయోజనాన్ని బదిలీ చేయడంపై ఈ ఊరట ఆధారపడి ఉంటుంది. ఎక్స్‌టర్నల్ బెంచ్ మార్క్ లెండింగ్ రేటు-పై తీసుకున్న రుణాలను బ్యాంకులు వెంటనే సవరించాల్సి ఉంటు-ంది. మూడు నెలలకోసారి సమీక్షించి నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆర్‌బీఐ నిబంధనలు చెబుతున్నాయి. ఒకవేళ వివరాలు 2లో



# కోలుకుంటున్న మార్క్ శంకర్

- మరో మూడు రోజులు ఆస్పత్రిలోనే చికిత్స
- కొడుకు ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో పవన్ సంప్రదింపులు
- మార్క్ ఫోటోను విడుదల చేసిన కుటుంబ సభ్యులు

**అమరావతి,ఏప్రిల్ 09:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనో విచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటు-చేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాలు 2లో

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు
# అటకెక్కించారు

- ఒక్క హామీ లమలు చేయలేక చతికిల పడ్డారు
- కెసిఆర్‌ది సాగుభాష ..రేవంత్‌ది చావు భాష
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**సంగారెడ్డి,ఏప్రిల్9:** కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవన్నది ప్రజలకు అర్థమయి పోయిందన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం బుధవారం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు.హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్న ది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో,నీళ్ళేవో అర్థం అయిపోయింది. నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని హరీశ్‌రావు గుర్తు చేశారు. కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## భారతదేశంలో జైనానిది విడదీయలేని బంధం

(మొదటి పేజీ తరువాయి)

యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదా యాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టు-బడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు- చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావిం చారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

## రేపు యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించనున్న సిఎం రేవంత్

**హైదరాబాద్,ఏప్రిల్9:** సైనిక్ స్కూల్స్ తరహాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. నేడు ఉదయం 9:45 గంటలకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో ఈ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమానికి సిఎంతో పాటు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు హాజరుకానున్నారు. ఈ మేరకు అధికారులు తగిన ఏర్పాట్లు పరిశీలిస్తున్నారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభించడంపై హైదరాబాద్ సిపి సివి ఆనంద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశంసించారు. ఈ మేరకు ఆయన తాజాగా ఒక వీడియో విడుదల చేశారు.పోలీస్ లైఫ్ అనేది చాలా కష్టంతో కూడుకుందని, వారి డ్యూటీల కారణంగా కుటుంబంతో తక్కువ సమయం గడపాల్సి వస్తుందన్నారు. ఇక, ఈ స్కూళ్లలో 50 శాతం అడ్మిషన్స్ అమరుల పిల్లలు, హోంగార్డ్, కానిస్టేబుల్స్ నుంచి ఐపిఎస్ పిల్లల వరకు రిజర్వేషన్ ఉంటుందని ఆయన తెలిపారు. మరో 50 శాతం అడ్మిషన్స్ నాన్ పోలీస్ పిల్లలకు (సివిలియన్) ఉంటాయని ఆయన తెలిపారు. ఈ స్కూల్ ఫీజులు కూడా తక్కువగా ఉంటాయని చెప్పుకొచ్చారు. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో ఇంటర్నేషనల్ లెవల్ ఎడ్యుకేషన్, సిబిఎస్సీ సిలబస్ అందుబాటులో ఉంటుందని ఆయన తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు

**హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణలో పెను ప్రకం పనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పాస్‌పోర్టును పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు చేసింది. ఆయనపై రెడ్ కార్నర్ నోటీ సులతో అథారిటీ ఈ నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తన ఆరోగ్యం బాగోలేదని.. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని, ఇండియాకు రాలేనని తప్పించుకునే ప్రయత్నిస్తుండటంతో.. తెలంగాణ పోలీసులు, కేంద్ర ప్రభుత్వం, యూఎస్ కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్ రావును ఇండియాకు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.కాగా, ఈ కేసులో ఏ6గా ఉన్న శ్రవణ్ రావు మంగళవారం సిట్ అధికారులు విచారించారు. గత ఎన్నికల సందర్భంగా శ్రవణ్ రావు వాడిన రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్న సిట్ అధికారులు.. సెల్ ఫోన్‌లలోని సమాచారం ఆధారంగా ప్రశ్నించారు.

## రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం:బూర నర్సయ్య గౌడ్

**హైదరాబాద్,ఏప్రిల్9:** తెలంగాణలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం లో బుధవారం ఆయన తెలంగాణ టైగర్ ఆలే నరేంద్ర వర్ధంతి సందర్భంగా ఆయనకి నివాళులర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశం, ధర్మం, డెవలప్మెంట్ అంశాలతో పరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. దేశంలో అత్యధిక కుటుంబాలు జీవిస్తున్నది ఎంఎస్ఎంఈ సెక్టార్‌పై ఆధారపడేనని అన్నారు. ఈ రంగమే జీడీపీలో ప్రధానపాత్ర పోషిస్తుందని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మెన్నుముక లాంటిది ఎంఎస్ఎంఈ సెక్టార్ అని అన్నారు.ఎంఎస్ఎంఈ రంగంలో భాగంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లను ప్రవేశపెట్టారని అన్నారు. దేశంలో మోదీ ప్రభుత్వంలో 52 కోట్ల మంది చిన్న పారిశ్రామికవేత్తలకు

## ఏదో ఒకరోజు మోడీ దేశాన్ని అమ్మేస్తారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిదానిలో జోక్యం చేసుకుంటూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ అభివృద్ధి చెందడంతో.. ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలు ఇవిఎంలను వదిలి బ్యాలెట్‌పేపర్స్ వైపు మళ్లాయి. ప్రపంచంలో ఇవిఎంలు ఎక్కడా అందుబాటులో లేవు. దేశంలో 140 కోట్ల మంది ప్రజాస్వామ్యాన్ని నమ్ముతారు. ఇప్పుడో లేక తరువాతో.. ఈ దేశ యువత మనకు ఇవిఎంలు వద్దు.. బ్యాలెట్ పేపర్లు కావాలని నినదిస్తారు అని ఖర్గే అన్నారు.భారత్‌పై అమెరికా 26 శాతం పన్నులను విధించింది. ఈ విషయంపై పార్లమెంటు చర్చించనీయలేదు. ఈ విషయంపై మేము చర్చించాలని పట్టుబట్టాము. కానీ వారు చర్చకు అనుమతించలేదు. ముఖ్యమైన ప్రజా సమస్యలను చర్చించడానికి బదులుగా.. ప్రభుత్వం పార్లమెంటు-లో మత విభజన గురించి చర్చించింది. దీనికోసం తెల్లవారుజామున 3-4 గంటల వరకు చర్చలు నిర్వహించింది. మణిపూర్ వంటి అంశాలపై ఉదయం 4.40 గంటలకు ప్రారంభమైంది. ఆరోజు మణిపూర్ అంశంపై మేము తరువాతరోజు మాట్లాడతామని అమిత్‌షాకు చెప్పాము. దీంతో ఈ విషయంపై మమ్మల్ని చర్చకే అనుమతించలేదు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ఆ నేతలు ఇలాంటివి చేస్తున్నారు అని ఖర్గే విమర్శించారు. ఈ ప్రభుత్వానికి యువతకు ఉద్యోగాలు ఇచ్చే ఉద్దేశం లేదు. దేశంలో అన్నింటా ప్రభుత్వ ఆధిపత్యమే కొనసాగుతున్నదని, కేంద్ర ఎన్నికల సంఘం కూడా ప్రభుత్వ నియంత్రణలోనే ఉన్నదని, అందుకే ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు.

# పెట్రోల ధరలతో కేంద్రం ఆర్థిక దోపిడీ

- **సెస్సు వసూళ్లతో సొంత రాజకీయ ప్రచారాలు**
- **సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న మోడీ**
- **పెంచిన ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి**
- **కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరికి కెటిఆర్ లేఖ**



**హైదరాబాద్,ఏప్రిల్9:** పెట్రోల్ రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతూ రాష్ట్రాల హక్కులను కబళిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. వసూలైన సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా తమ సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారని మండిపడ్డారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలకు మోడీ ప్రభుత్వం పాల్పడు తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతుంటే అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తుందన్నారు. ఆకాశాన్నంటుతున్న పెట్రో ధరలపై కేంద్ర పెట్రోలియం,సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, ఇంధన ధరల్లో ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన దేశాల్లో ఒకటిగా మనదేశం నిలిచిందని విమర్శించారు. భూటాన్, పాకిస్తాన్, ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన శ్రీలంకలో కూడా పెట్రో, డిజిల్, ఎల్‌పీజీ ధరలు భారత్‌లో కంటే చౌకగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఎల్పీజీ సిలిండర్ ధర రూ. 1,100 దాటడం పేద, మధ్యతరగతి ఆడపడుచులకు భరించలేని భారంగా మారిందన్నారు కేటీ-ఆర్. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన ఒక క్రూరమైన జోక్‌గా మారిందన్నారు. ఒకప్పుడు ఉజ్వల యోజన కింద సిలిండర్లు తీసుకున్న మహిళలు, పెరిగిన గ్యాస్ ధరలతో మళ్లీ కట్టెలపైనే వంట చేస్తున్నారని చెప్పారు. గతంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు 100 డాలర్లు దాటినప్పుడు కూడా ఇప్పటితో పోలిస్తే దేశంలో ఇంధన ధరలు తక్కువగా ఉన్నాయని, ఇప్పుడు క్రూడ్ ధరలు తగ్గినప్పటికీ ప్రజలపై భారం పెంచడం దేనికి సంకేతమని కేటీఆర్ ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వంలోని మంత్రులతో పాటు బిజెపి నేతలు అంతా గతంలో పెట్రో ధరలు తగ్గించమని ఆందోళన కార్యక్రమాలు చేసిన విషయాన్ని కేటీఆర్ తన లేఖలో ప్రస్తావించారు. కేంద్రం పెంచుతున్న పెట్రోల్ గ్యాస్ ధరల వలన పేద ప్రజల జేబులు ఖాళీ అవుతుండగా ఆయిల్ కంపెనీలకు వేలకోట్ల రూపాయలు చేరుతున్నాయన్నారు. ఎన్నికల సమయంలో ధరలు స్థిరంగా ఉంచి, ఓట్లు- పండగ అయిపోగానే పెంచడం ప్రజల్ని వంచించడమే అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మినిమం గవర్నమెంట్, మాక్సిమం గవర్నన్స్ అన్న కేంద్ర ప్రభుత్వ నినాదం 'మాక్సిమం టాక్సేషన్, మినిమం రిలీఫ్'గా మారిందని విమర్శించారు. మోడీ చెప్పిన 'అచ్ఛే దిన్' అంటే ఈఎంఐలు కట్టలేక, ఇంధన బిల్లుల భారం భరించలేక మిడిల్ క్లాస్ సతమతమవడం, సిలిండర్ తెచ్చుకోవాలా? సరుకులు కొనుక్కోవాలా? అన్న మీమాంసలో పేదలు ఉండిపోవడం, రాష్ట్రాలు తమ స్వయంప్రతిపత్తిని కోల్పోవడమేనా అని కేటీఆర్ పశ్నించారు. దేశంలోని కోట్లాది ప్రజల తరపున రాసిన ఈ లేఖలో, ప్రజల తరపున కొన్ని డిమాండ్లను కేంద్రమంత్రి ముందు కేటీఆర్ ఉంచారు. ఇంధన ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, కేంద్ర ఎక్సైజ్ సుంకాలను గణనీయంగా తగ్గించి, రాష్ట్రాలకు ఇవ్వని సెస్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ క్రూడ్ ధరలకు అనుగుణంగా పారదర్శక ధరల విధానం అమలు చేయాలన్నారు. ఇంధన పన్నులు, సెస్ వినియోగం, ఆదాయ వాటా వివరాలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయాలని, ఆర్థిక కేంద్రీకరణ విధానాలను విడనాడి, నిజమైన సహకార ఫెడరలిజాన్ని పునరుద్ధరించాలని సూచించారు. దేశ ప్రజలు పెట్టు-కున్న నమ్మకాన్ని నిలబెట్టు-కోవాల్సిన సమయం కేందప్రభుత్వానికి వచ్చిందన్నారు కేటీ-ఆర్. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మాని, అసలైన పని చేయాలని కేటీఆర్ ఊచించారు.

## కోలుకుంటున్న మార్క్ శంకర్

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు. అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను కుటుంబసభ్యులు విడుదల చేశారు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం. గత రాత్రి హైదరాబాద్ నుంచి సింగపూర్‌కు పవన్ కళ్యాణ్ సహా చిరంజీవి దంపతులు వెళ్లారు. పవన్ నేరుగా ఆసుపత్రికి చేరుకొని మార్క్‌ను కలిశారు. చేతులు, కాళ్లకు కాలిన గాయాలు కావడంతో పాటు, ఊపిరితిత్తులకు పొగ చేరడంతో అత్యవసర వార్డులో చికిత్స అందిస్తున్న ట్లు తెలుస్తోంది. అక్కడ వైద్యులు, అధికారులతో పవన్ కళ్యాణ్ ఇప్పటికే మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని, ఊపిరితిత్తుల దగ్గర పొగ చేరడంతో ఆ కారణంగా తలెత్తే ఆరోగ్యపరమైన ఇబ్బందుల గురించి పరీక్షలు చేస్తున్నామని వారు పవన్ దృష్టికి తీసుకొచ్చారు. మూడు రోజుల పాటు వైద్యుల పర్యవేక్షణలోనే మార్క్‌కు పరీక్షలు చేయాల్సి ఉంటుందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. అయితే, తాజాగా మార్క్ శంకర్‌కు సంబంధించిన ఒక ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ ఫోటోలో మార్క్ కాళ్లకు గానీ, చేతులకు గానీ ఇబ్బంది పెట్టే అంత గాయాలు అయితే కనిపించడం లేదు. మోచేతి దగ్గర ఒక కట్టుతో పాటు, ముఖానికి ఆక్సిజన్ సిలిండర్‌తో మార్క్ కనిపిస్తున్నాడు. రెండు చేతులతో థమ్స్అప్ చూపిస్తూ, తాను బాగానే ఉన్నానని చెప్పే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది.

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అటకెక్కించారు

(మొదటి పేజీ తరువాయి)

చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తానని అ న్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించు కుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు- పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు- సాధించింది.మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు ఎగ్గొట్టిండు. రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్

## మంచు కుటుంబంలో ముదురుతున్న వివాదం

(మొదటి పేజీ తరువాయి)

వివాదంతో ముందుకు వచ్చారు. ఇలా తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసి,ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట భైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు. నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా అని మనోజ్ చెప్పారు. పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీ-పై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ- ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండని మనోజ్ విజ్ఞప్తి చేశారు. నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడెక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీ-గా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా అని మనోజ్ వ్యాఖ్యానించారు.కారు చోరీపై నార్సింగి పోలీసులకు సమాచారం ఇవ్వగా అది విష్ణు ఇంట్లో ఉన్నట్లు- గుర్తించారు. రికవరీకి వెళ్లినప్పుడు దాన్ని మాదాపూర్‌కు పంపించారని మనోజ్ మీడియాతో చెప్పారు. ఈక్రమంలోనే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు చోటు-చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## గృహ వినియోగదారులకు శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

ఫిబ్రవరి నెల ప్రయోజనాన్ని ఇప్పటికీ బ్యాంకులు తగ్గించకపోతే మే నెల నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బీఐ రెపో రేటు తగ్గించిన నేపథ్యంలో రుణగ్రహీతల ముందు ఇప్పుడు రెండు ఆప్షన్లు ఉండబో తున్నాయి. ఒకటి ఈఎంఐ తగ్గించుకోవడం. రెండోది కాలవ్యవధి తగ్గించుకోవడం. దీంట్లో రెండో ఆప్షన్ ఎంచుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల దీర్ఘకాలంలో ఎక్కువ మొత్తంలో వడ్డీని ఆదా చేసుకోవచ్చని పేర్కొంటున్నారు. ఆర్‌బిఐ వరుసగా రెండోసారి కూడా రెపో రేట్‌ను 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. ఇలా వడ్డీ రేట్లను తగ్గించడం ఈ ఏడాది ఇది రెండోసారి. ఫిబ్రవరి 7న కూడా 25 బేసిస్ పాయింట్ల మేర రెపో రేటును తగ్గించింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో రెపో రేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అంతేకాదు భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బీఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఈఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగదారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఈఎంఐ తగ్గనుంది. ముఖ్యంగా 2019 అక్టోబర్ 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో

## తగ్గేదేలే అంటున్న పోలీసు అధికారుల సంఘం..
### మాజీ సీఎం జగన్ ను వదిలిపెట్టమంటూ వార్నింగ్



**రామగిరి** :మాజీ సీఎం జగన్ పై రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సీరియస్ అవుతోంది. మంగళవారం రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించిన వైసీపీ అధినేత జగన్ పోలీసులను బట్టలూడదీసి నిలబెడతానంటూ వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారుతోంది. జగన్ వ్యాఖ్యలపై రామగిరి ఎస్ఐ ఘాటుగా స్పందించగా, మహిళా పోలీసులు సైతం నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు ఇదే అంశంపై స్పందించిన రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కోర్టుకు ఈడుస్తామంటూ హెచ్చరించింది.రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలంలో వైసీపీ కార్యకర్త లింగమయ్య హత్య నేపథ్యంలో హతుడి కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్లిన మాజీ సీఎం జగన్ పోలీసులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతల మెప్పుకోసం పోలీసులు వారు చెప్పినట్లు నడుచుకుంటున్నారని విమర్శించిన ఆయన తాను మళ్లీ సీఎం అవగానే పోలీసులను బట్టలూడదీసి నిలబెడతానంటూ హెచ్చరించారు. దీంతో తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ పోలీసు అధికారుల సంఘం నిరసన వ్యక్తం చేస్తోంది. మహారాష్ట్రలోని శివసేన నేత సంజయ్ రౌత్ కూడా గతంలో పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో కోర్టుకు ఈడ్చామని, ఇప్పుడు జగన్ విషయంలోనూ న్యాయపోరాటం చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని పోలీసు అధికారుల సంఘం ప్రకటించింది.మాజీ సీఎం జగన్ వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేసిన పోలీసు అధికారుల సంఘం, ఆయనపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన హెూంమంత్రి అనిత చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పడంతో పోలీసు అధికారుల సంఘం జగన్ పై కోర్టుకు వెళ్లే ఆలోచన చేస్తుందని అంటున్నారు. పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ పోలీసులపై చేసిన వ్యాఖ్యలను సభ్యసమాజం ఆలోచించాలని అన్నారు. "బట్టలూడదీసి నిలబెట్టడానికి ఇదేమైనా ఫ్యాషన్ షోనా? అంటూ ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగులుగా మహిళలూ ఉన్నారన్న విషయాన్ని మాజీ సీఎం మరచిపోయారా? అంటూ నిలదీశారు.

## లీటరుకు రూ.2తో వచ్చే ఆదాయం రూ.32వేల కోట్లు



**హైదరాబాద్:**ఏ చిన్న అవకాశం దొరకాలే కానీ మోడీ మాష్టారు అస్సలు ఊరుకోరు. లెక్కల విషయంలో ఆయన చాలా పక్కా. అన్నింటికి మించి వడ్డింపుల విషయంలో ఎంత కఠినంగా ఉంటారో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరమే లేదు. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గిన నేపథ్యంలో పెట్రోల్.. డీజిల్ భారాన్ని తగ్గిస్తారని అందరూ భావించారు. అలా చేస్తే ఆయన మోడీ మాష్టారు ఎందుకు అవుతారు.ముడిచమురు ధరలు భారీగా తగ్గిన నేపథ్యంలో.. ఆ తగ్గింపును ప్రజలకు ఇచ్చే బదులుగా.. కంపెనీలకు వేసే ఎక్సైజ్ సుంకాన్ని లీటరుకు రూ.2 చొప్పున పెంచేయటం తెలిసిందే. కాకుంటే.. ఈ పెంపు ప్రజల మీద నేరుగా ప్రభావం చూపని రీతిలో కంపెనీలకు వాత పెట్టింది మోడీ సర్కారు. ఈ వడ్డనతో కేంద్రానికి వచ్చే ఆదాయం ఎంతో తెలుసా? అక్షరాల రూ.32 వేల కోట్లుగా లెక్క కట్టారు. పెంచిన సుంకం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో కేంద్ర పెట్రోలియం.. సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి.. పెంచిన సుంకంతో కేంద్రానికి వచ్చే అదనపు ఆదాయం ఎంతన్న లెక్క వేశారు.ఇంత లాభం వస్తుందా? అన్న ఆశ్చర్యానికి గురయ్యేలోపు.. ఆయనో మాటను చెప్పుకొచ్చారు. 2024-25లో చమురు మార్కెటింగ్ కంపెనీలు రూ.41 వేల కోట్ల నష్టాన్ని చవిచూశాయని..

తాజాగా పెంచిన సుంకంతో సదరు నష్టాల్ని పూడ్చుకునేందుకు వినియోగిస్తామని చెప్పారు. ప్రస్తుతం పెంచిన సుంకంతో వచ్చే వసూళ్లు.. కన్సాలిడేటెడ్ ఫండ్ ఆఫ్ ఇండియాకు వెళ్తాయన్నారు.ఆ తర్వాత వీటిని చమురు మార్కెటింగ్ కంపెనీలకు బదిలీ చేసేలా ఆర్థిక శాఖ చమురుశాఖను సంప్ర దిస్తుందని చెప్పారు. ఇక.. రెండురోజుల క్రితం వంటగ్యాస్ సిలిండర్ మీద రూ.50 చొప్పున పెంపుతో రాయితీ మీద ఇచ్చే ఉజ్వల సిలిండర్లతో వచ్చే నష్టాల్ని చమురు కంపెనీలు పూడ్చుకుంటాయని చెప్పుకొచ్చారు. చూశారా.. మోడీ సర్కారు లెక్కల విషయంలో ఎంత పక్కాగా ఉంటుందో?

## ముజ్రా పార్టీ భగ్నం.. అమ్మాయిలతో అర్ధనగ్నంగా నృత్యాలు



**రంగారెడ్డి జిల్లా** :రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఏతబర్‌పల్లి గ్రామ శివారులోని హెూలీడే ఫామ్‌హౌస్‌లో జరుగుతున్న ముజ్రా పార్టీని పోలీసులు భగ్నం చేశారు. పుట్టినరోజు వేడుకల పేరుతో కొందరు యువకులు ముజ్రా పార్టీ ఏర్పాటు చేసినట్టు పోలీసులు గుర్తించారు. పార్టీ కోసం నిర్వాహకుడు ముంబై నుంచి యువతులను రప్పించినట్టు వెల్లడించారు. ఈ క్రమంలోనే అర్ధ నగ్నంగా నృత్యాలు చేస్తున్న అమ్మాయిలు, అబ్బాయిలను అరెస్ట్ చేశారు.అంతే కాకుండా పార్టీలో అమ్మాయిలు, అబ్బాయిలు కలిసి గంజాయి, హుక్కా పీలుస్తూ ఎంజాయ్ చేస్తున్నట్టు స్పష్టం చేశారు. ముజ్రా పార్టీ జరుగుతుందన్న పక్కా సమాచారంతో ఫామ్‌హౌస్‌పై దాడులు చేశామని ఎస్‌వోటీ పోలీసులు వివరించారు. ముజ్రా పార్టీ నిర్వహించిన నిర్వాహకుడిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అలానే ఫామ్‌హౌస్‌లో డ్రగ్స్‌తో పాటు పెద్ద మొత్తంలో మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిర్వాహకుడి నుంచి మరింత సమాచారం తెలుసుకునేందుకు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో దాడుల్లో భాగంగా.. వారి నుంచి భారీగా మద్యం, హుక్కా, గంజాయి స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో ఏడుగురు యువతులు, 14 మంది పురుషులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకులు అందరూ పాత బస్తీకి చెందిన వారీగా పోలీసులు గుర్తించారు. యువతుల్లో ముంబై నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్టు సమాచారం.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి శ్యామ్ ప్రసాద్



**జగిత్యాల** : విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల సంస్థ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ శ్యాం ప్రసాద్ లాల్ ఆదేశించారు. గురువారం జగిత్యాల జిల్లాలోని అల్లిపూర్ లో రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న వసతులను పరిశీలించారు. ప్రతినిత్యం విద్యార్థులకు అందిస్తున్న ఆహారంపై అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా మాట్లాడుతూ విద్యా ప్రమాణాలను పెంపొందించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలని, ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ఫలితాలు రావాలన్నారు. నాణ్యమైన భోజనం అందించాలని, నాసిరకం సరుకులు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ పాఠశాలల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు విద్యనునెరవేరుతుందన్నారు.

### మిర్యాలగూడలో బహుజన ముక్తి పార్టీ ఆధ్వర్యంలో
# జైల్ భరోసా ఆందోళన

**మిర్యాలగూడ 09 ఏప్రిల్**,భారత్ ముక్తి మోర్చా,నేషనల్ ఓబీసీ మోర్చా,జాతీయ గోర్ బంజారా క్రాంతి సంఘ్,బహుజన్ క్రాంతి మోర్చా,రాష్ట్రీయ పరివర్తన్ మోర్చా, రాష్ట్రీయ ముస్లిం మోర్చా ల ద్వారా ఏప్రిల్ 9న,భారతదేశ వ్యాప్తంగా తలపెట్టిన జైల్ భరోసా ఆందోళన కార్యక్రమంను నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర మరియు నల్లగొండ జిల్లా కమిటీ సభ్యులచే గణేష్ కూరగాయల మార్కెట్ వద్దగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం పూలమాలలతో సత్కరించి ఘన నివాళులు అర్పించిన అనంతరం వారు మీడియా ప్రతినిధులతో సమాజం లో జరుగుతున్న బహుజనులు, మహిళల పట్ల అన్యాయాలపై ప్రశ్నిస్తూ,అలాగే దేశవ్యాప్తంగా కుల%ఎ%గణన చేయాలని దాని ఆధారంగా వారి వాటాలను వారికి ఆర్థిక,సామాజిక, రాజకీయ అవకాశాలను కల్పించాలని,ఈవీఎంల పద్ధతి ద్వారా ఓటింగ్ విధానాన్ని రద్దుచేసి పూర్వం అవలంబించిన బ్యాలెట్





పత్రాల ద్వారా ఓటింగ్ ఎన్నికలను నిర్వహించాలని ముఖ్యమైన డిమాండ్లతో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం 1వ,పోలీస్ స్టేషన్ వరకు ఆందోళన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య,బహుజన ముక్తి పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరిశాల శ్రీనయ్య,నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోల కృష్ణ, నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు చెన్నబోయిన వెంకట నరసమ్మ,నల్లగొండ డివిజన్ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్, మిర్యాలగూడ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మోసిన్,కిరణ్,షమీ,కమ్మర సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇరాపురి రామకృష్ణ,వై.హెచ్.పి.ఎస్. సభ్యులు వజ్రగిరి వెంకన్న,పోల వెంకన్న,పోల వాస్,కడెం లక్ష్మణ్ తోపాటుగా బహుజన ముక్తి పార్టీ కార్యకర్తలు,అభిమానులు, ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ల వివిధ కుల సంఘాల నాయకుల తోపాటుగా తదితరులు పాల్గొనడం జరిగింది.

# విస్కీ తాగే అమ్మాయిలు పెరిగారంట..
## 2030లో ఇండియా అంతా మిడిల్ క్లాసే



**హైదరాబాద్:**ఇండియాలో చాలామందిది మధ్యతరగతి కుటుంబాలే. వీళ్లందరి జీవన విధానం, తినే తిండి, ఖర్చు పెట్టే అలవాట్లు దాదాపు ఒకేలా ఉంటాయి. మిడిల్ క్లాస్ అంటేనే ఏదైనా ఆలోచించి, లెక్కలేసుకుని ఖర్చు పెట్టడం. కానీ ఊహించండి.. వచ్చే కొన్నేళ్లలో ఇండియాలో సగం కంటే ఎక్కువ మంది మిడిల్ క్లాస్ వాళ్లే అయితే? అవును, ఓ రిపోర్ట్ ప్రకారం 2030 నాటికి దేశంలో సగానికి పైగా జనాభా మిడిల్ క్లాస్‌లోకి మారిపోతారట.బ్యూటిక్ కల్చరల్ సంస్థ 'ఫోకస్ ఫ్రీక్వెన్సీ' తన రిపోర్ట్‌లో ఈ విషయం చెప్పింది. 2030 నాటికి ఇండియాలో సగానికి పైగా మిడిల్ క్లాస్ కుటుంబాలే ఉంటాయట. వాళ్ల ఖర్చు పెట్టే విధానం కేవలం అవసరాల మీదే కాకుండా అనుభవాల మీద కూడా ఆధారపడి ఉంటుందట. రిపోర్ట్ ప్రకారం క్యాజువల్ డైనింగ్, ఫైన్ డైనింగ్ లాంటి వాటికి డిమాండ్ బాగా పెరుగుతుందట. మిడిల్ క్లాస్‌లో తరతరాలుగా ఉన్న పేదరికం నుంచి చాలామంది బయటపడుతున్నారు. తమ కుటుంబంలో చదువుకున్న మొదటి వ్యక్తిగా కూలి పనికి బదులు మంచి ఉద్యోగాలు చేస్తున్నారు.57 శాతం ఇంటర్నెట్ యూజర్లు పల్లెటూర్ల నుంచేఇండియాలో 57 శాతం ఇంటర్నెట్ యూజర్లు పల్లెటూర్లు, చిన్న పట్టణాల (టీయర్-2ం) నుంచే ఉన్నారని రిపోర్ట్‌లో పేర్కొన్నారు. అయినా అడ్వర్టైజ్‌మెంట్ చేసేవాళ్లు మాత్రం మెట్రో సిటీస్, ఇంగ్లీష్ మాట్లాడేవాళ్లకే ఎక్కువ ఇంపార్టెన్స్ ఇస్తున్నారు. దీనివల్ల అల్గారిథమ్‌లలో ప్రాంతీయ భాషల విషయంలో పక్షపాతం ఉంటోంది. చాలామంది యూజర్లను పట్టించుకోవడం లేదు. ఒకవేళ నిజంగా ఇండియాలోని అందరి హృదయాలను చేరుకోవాలంటే లోకల్ విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిజిటల్ మార్కెట్‌లకు ఈ రిపోర్ట్ హెచ్చరిక జారీ చేసింది.

ఖర్చు పెట్టే అలవాట్లలో మార్పుఇప్పుడు కేవలం అవసరమైన వస్తువులు మాత్రమే కొనడం లేదు. ప్రజలు ఎక్స్‌పీరియన్స్ ఉన్న సర్వీసులు, ప్రీమియం లైఫ్‌స్టైల్‌కు అలవాటు పడుతున్నారని రిపోర్ట్‌లో చెప్పారు. అందుకే క్యాజువల్ డైనింగ్‌లో 49శాతం, ఫైన్ డైనింగ్‌లో 55శాతం పెరుగుదల కనిపించింది. ఇప్పుడు ఖర్చు కేవలం అవసరాలు తీర్చడమే కాదు, నెమ్మదిగా ఒక స్టైల్ స్టేట్‌మెంట్‌గా కూడా మారుతోంది.

మహిళల పెరుగుతున్న పాత్ర ఇండియాలో చదువుకున్న వాళ్ల సంఖ్య పెరిగింది. దీనివల్ల పేదరికం కూడా తగ్గింది. 2011లో 22.5 శాతంగా ఉన్న పేదరికం 2019 నాటికి 10.2 శాతానికి పడిపోయింది. ఇండియాలో సగానికి పైగా మెడికల్ స్టూడెంట్స్, చాలామంది మహిళలే ఉన్నారని రిపోర్ట్ సూచిస్తోంది. ఇప్పుడు 14శాతం బిజినెస్‌లు మహిళల ఆధ్వర్యంలోనే నడుస్తున్నాయి. సింగిల్ మాల్ట్ విస్కీ అమ్మకాలు 64శాతం పెరిగాయి, ఇందులో మహిళల పాత్ర చాలా కీలకం. ఇప్పటి జనరేషన్ ఆల్ఫా జనరేషన్. 25 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న యువత ఖర్చు పెట్టే విషయంలో చాలా ప్రభావవంతమైన పాత్ర పోషిస్తున్నారు. 2030 నాటికి కొత్త దిశలో ఇండియాకాబట్టి 2030 నాటికి ఇండియా కేవలం టెక్నాలజీ, ఆర్థికంగానే కాదు.. సామాజిక, సాంస్కృతిక, వినియోగదారుల మార్పుల్లోనూ ఒక ఉదాహరణగా నిలుస్తుంది. పెరుగుతున్న మిడిల్ క్లాస్, మహిళా సాధికారత, డిజిటల్ డిమాండ్, కొత్త ఆలోచనలు, అనుభవాల ఆధారంగా ఖర్చు పెట్టే అలవాట్లు, చైతన్యవంతమైన యువత.. ఇవన్నీ కలిసి ఇండియాను ఒక కొత్త దిశలో ముందుకు తీసుకెళ్లడానికి పనిచేస్తున్నాయి.

# భార్యల ఆటలు ఇక చెల్లవు భర్తల కోసం చట్టంలో స్పెషల్ రూల్స్

**హైదరాబాద్:**సాధారణంగా భార్యలు తమ భర్తలు వేధిస్తున్నారంటూ చట్టాన్ని ఆశ్రయించడం, వారిపై ఫిర్యాదు చేయడం మనం చూస్తుంటాం. కోర్టు కూడా భార్యల మాటలకు ప్రాధాన్యతనిస్తూ తీర్పునిస్తుంది. మహిళలకు చట్టపరమైన హక్కులు ఉన్నాయి, వాటిని వారు ఉపయోగించుకుంటారు. వారికి న్యాయం కూడా లభిస్తుంది. కానీ నేటి కాలంలో చాలా మంది మహిళలు తమకు లభించిన చట్టపరమైన హక్కులను దుర్వినియోగం చేస్తున్నారు. భర్తలను కూడా వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో, భర్తలు 'అన్ని హక్కులు మహిళలకే ఉన్నప్పుడు, మాకు ఏ హక్కులున్నాయి?' అని ఆలోచిస్తుండవచ్చు. ఈరోజు మనం భర్తల హక్కుల గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.దాదాపు రెండేళ్ల క్రితం మహేష్ కుమార్ తివారీ అనే న్యాయవాది జాతీయ మహిళా కమిషన్ తరహాలో జాతీయ పురుషుల కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గణాంకాలను ఉటంకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ గణాంకాల ప్రకారం 2021లో దేశవ్యాప్తంగా 1,64,033 మంది ఆత్మహత్య చేసుకున్నారు. వీరిలో వివాహితులైన పురుషుల సంఖ్య 81,063 కాగా, వివాహితులైన మహిళల సంఖ్య 28,680. ఇలాంటి పరిస్థితుల్లో భర్తలు తమ హక్కులను తెలుసుకోవడం చాలా ముఖ్యం. యూకే, యూఎస్ వంటి దేశాలలో గృహ హింసకు లింగ-తటస్థ చట్టాలు ఉన్నాయి. కానీ భారతదేశంలో ఈ చట్టం కేవలం మహిళల కోసం మాత్రమే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో



భార్యలు భర్తలను వేధిస్తే వారు ఎక్కడికి వెళ్లాలో తెలుసుకుందాం.భర్తల చట్టపరమైన హక్కులు ఏమిటి?నిజానికి భార్యల మాదిరిగా భర్తలకు సాధారణ హక్కులు లేవు, కానీ తమ రక్షణ, గౌరవం కోసం వారికి కొన్ని చట్టపరమైన హక్కులు తప్పకుండా ఇవ్వబడ్డాయి. వాటి గురించి పాయింట్ల వారీగా తెలుసుకుందాం:లి భార్య భర్తపై గృహ హింసకు పాల్పడితే, అతను పోలీసుల సహాయం తీసుకోవచ్చు. భార్య భర్తను ఏదైనా తప్పు పని చేయమని బలవంతం చేస్తే లేదా ఒత్తిడి చేస్తే, అతను 100 నంబర్‌కు లేదా మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 1091కి కాల్ చేసి సహాయం పొందవచ్చు.లి భర్త తన స్వంత సంపాదనతో కొనుగోలు చేసిన ఆస్తి (స్వ-ఆర్జిత ఆస్తి)పై పూర్తి హక్కు భర్తకే ఉంటుంది. భార్య లేదా పిల్లలకు దానిపై ఎలాంటి హక్కు ఉండదు. ఒకవేళ భర్త కోరుకుంటే ఆ ఆస్తిని వారికి ఇవ్వవచ్చు లేదా ఏదైనా ట్రస్ట్‌కు దానం చేయవచ్చు. భార్య భర్తను మానసికంగా వేధిస్తే, ఉదాహరణకు స్నేహితులు-బంధువులను కలవనివ్వకపోవడం, ఇంటి నుండి బయటకు వెళ్లనివ్వకపోవడం, కుటుంబ సభ్యులను కలవనివ్వకపోవడం, పదే పదే నపుంసకుడని తిట్టడం, శారీరకంగా హింసించడం లేదా నష్టం కలిగించడం, ప్రతి పనిలో ఎక్కువగా కలగజేసుకోవడం, అందరి ముందు లేదా ఒంటరిగా తిట్టడం, భావోద్వేగ హింసకు గురిచేయడం లేదా పదే పదే ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడం వంటి వాటికి భర్త పోలీసుల, కోర్టు సహాయం తీసుకోవచ్చు. భార్యల మాదిరిగానే భర్తలకు కూడా హిందూ వివాహ చట్టం ప్రకారం భరణం పొందే హక్కు ఉంది. అయితే, కేసు విచారణ తర్వాత భరణం మొత్తాన్ని కోర్టు నిర్ణయిస్తుంది. భర్తలకు కూడా విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేసే హక్కు ఉంది. దీని కోసం వారికి భార్య అనుమతి కూడా అవసరం లేదు. వేధింపులు లేదా ప్రాణహాని ఉందని పేర్కొంటూ వారు పిటిషన్ దాఖలు చేయవచ్చు. ఏకపక్షంగా లేదా పరస్పర అంగీకారం లేకుండా కూడా విడాకులు తీసుకునే హక్కు భర్తలకు ఉందని కోర్టు స్పష్టం చేసింది. పిల్లల సంరక్షణపై భర్తకు కూడా సమాన హక్కు ఉంటుంది. అయితే, కోర్టు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఆర్థికంగా స్థిరమైన తల్లిదండ్రులకు సంరక్షణ బాధ్యతను అప్పగిస్తుంది. పిల్లలు చాలా చిన్నవారైతే వారి సంరక్షణ బాధ్యత తల్లికి ఉంటుంది. కానీ తల్లి నిర్ణయాన్ని మార్చవచ్చు.

## గాడిద పాల పనీర్ కొనాలంటే బ్యాంకులు లూటీ చేయాల్సిందేనేమో




**హైదరాబాద్:**పనీర్ అంటేనే కొందరికి భలే ఇష్టం. కానీ దాని ధర వింటే 'అబ్బాబోయ్ బంగారం షాపులో దొరుకుతుందేమో' అనుకుంటారు. కానీ ఇప్పుడు మనం చెప్పబోయే పనీర్ సంగతి వింటే మాత్రం నిజంగానే షాక్ అవుతారు. అదే గాడిద పాలతో చేసిన పనీర్! అవును, ఎవరూ పట్టించుకోని గాడిద పాలు ఇంత విలువైనవా, పోషకాలు ఉంటాయా అని ఆశ్చర్యపోతారు. సాధారణ ఆవు, గేదె పాల పనీరే ఎక్కువ అనుకునేవాళ్లకు గాడిద పాల పనీర్ ధర తెలిస్తే దిమ్మతిరిగిపోతుంది.మన దగ్గర కిలో 300-400 రూపాయలకు దొరికే పనీరే సామాన్యుడి ప్లేట్‌లో అప్పుడప్పుడూ కనిపిస్తుంది. కానీ గాడిద పాలతో చేసిన పనీర్ ధర అక్షరాలా లక్ష రూపాయలు కిలో! గాడిద పాలు అంటే డంకీ మిల్క్‌ను ప్రపంచవ్యాప్తంగా లిక్విడ్ గోల్డ్ అని పిలుస్తారు. ఎందుకంటే ఇందులో అద్భుతమైన పోషకాలు ఉంటాయి. ప్రోటీన్, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్, కాల్షియం ఇంకా ముఖ్యంగా లైసోజైమ్ ఇందులో పుష్కలంగా ఉంటుంది. ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది.గాడిద పాల స్పెషాలిటీ ఇదేఅంతేకాదు, గాడిద పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు కూడా ఉంటాయట. ఇవి రోగాలతో పోరాడటానికి శక్తినిస్తాయి. రోమ్ రాణి క్లియోపాత్రా తన మెరిసే చర్మం కోసం ఈ పాలతోనే స్నానం చేసేదని కూడా చెబుతారు. గాడిద పాలు అంత ఖరీదు కావడానికి కారణం, ఒక గాడిద రోజుకు కేవలం 200 నుండి 300 మిల్లీలీటర్ల పాలు మాత్రమే ఇస్తుంది. కాబట్టి ఒక లీటర్ పాలు కోసం చాలా గాడిదలు కావాలి. దీన్ని పనీర్‌గా మార్చడానికి ప్రాసెసింగ్ ఖర్చు కూడా చాలా ఎక్కువ. అంటే 25లీటర్ల గాడిద పాలు తీస్తే కేవలం మైండ్ బ్లాంక్.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వడ్డీలు..పన్నుల్లో హేతుబద్ధత ఉండాలి !




ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధానం కారణంగా కొంత వెసులబాటు కలుగుతోంది. అయితే ఇది మరింతగా ప్రజలరు ఆదుకునేలా ఉండాలి. వడ్డీరేట్లు ప్రజలకు, వ్యాపారులకు, ఉద్యోగులకు అనువుగా ఉండాలి. వారు భరించేవిగా ఉండాలి. పన్నులు కూడా హేతుబద్ధంగా ఉండాలి. విపరీతంగా పన్నులు, వడ్డీలు వసూలు చేస్తే ప్రజలు భరించలేరని గుర్తించాలి. స్వయం ఉపాధి పొందే వారికి,చవువుకునే వారికి ఉపయుక్తంగా ఉండాలి. డబ్బు వినిమయం, వస్తు కొనుగోళ్లకు అవినాభావ సంబంధం ఉంది. డబ్బు మార్కెట్లో చలామణి అవుతూనే వస్తూత్పత్తి అన్నది ప్రజలకు చేరాలి. ప్రజల్లో కొనుగోలు శక్తి పెరిగేలా పరపతి విధానం ఉండాలి. అది ఇల్లు కావు, ఇతర పదార్థాలు కావచ్చు. అలాగే పెట్రో ధరలు, గ్యాస్ ధరలు కూడా ప్రజల కొనుగోలు శక్తికి మించి ఉండరాదు. ఇవి వస్తువుల ధరలు కూడా నియంత్రిస్తుంటాయి. వీటి ధరల ఆధారంగానే మార్కెట్లో వస్తువుల ధరలు పెరుగుతాయి. ఇవి బ్యాలెన్స్ చేయడం అన్నది ప్రభుత్వం నడిపిస్తున్న వారికి అవసరం. అదేపనిగా ఉచిత పథకాల కారణంగా సమాజంలో పనిచేసే వారు తగ్గిపోతున్నారు. తినికూర్చునే వారు పెరుగు తున్నారు. దీంతో వస్తూత్పత్తి కూడా తగ్గుతుంది. ఇది కూడా గమననించాల్సి ఉంది.ఇకపోతే ధర పెరిగినంత మాత్రాన పెట్రోలు, డీజెల్, గ్యాస్ వినియోగాన్ని తగ్గించ లేము. కనుక వాటికోసం మనం వెచ్చించే మొత్తం పెరిగింది. ఐతే కార్మికుల, ఉద్యోగుల వేతనాలు మొత్తం మాత్రం పెరగడంలేదు. దీంతో మనం ఇతర వస్తువుల వినియోగాన్ని తగ్గించివేస్తున్నాం. ఇతర సరుకుల వినియోగం ఎప్పుడైతే తగ్గిందో, ఆ మేరకు ఆయా రంగాలలో మాంద్యం ఏర్పడుతుంది. దీనిని నివారించడానికి ప్రభుత్వం పూనుకోవాలి. కాని అలా జరగడం లేదు. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడల్లా వాటిమీద వసూలు చేసే పన్నుల మొత్తం కూడా పెరుగుతోంది. ప్రస్తుత సంక్షోభాన్ని నివారించాలంటే ప్రజల కొనుగోలుశక్తిని పెంచే మార్గాలు అన్వేషించాలి. ఉపాధికల్పన మార్గాలను అన్వేషించాలి. కనీసం పెట్రో ఉత్పత్తుల మీద పన్నులను పెంచడం తగ్గిస్తే ప్రజల కొనుగోలుశక్తి పెరుగుతుంది. అప్పుడే ఆర్థికంగా నిలదొక్కుకో గలరు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పెట్రో ధరల పెరుగుదల వలన అదనపు ఆదాయం సమకూరుతోంది. ఆవిధంగా వచ్చిన అదనపు ఆదాయాన్ని ఉపాధి కల్పన వంటి రంగాలకు ఖర్చు చేయడం బదులు, కార్పొరేట్లకు మరిన్ని రాయితీల్విడానికో, వారి బకాయిలను మాఫీ చేయడానికో వినియోగిస్తోంది. అలాగే మరిన్ని ఉచిత పథకాలకు వెచ్చిస్తున్నారు. వాస్తవానికి మన దేశంలో పెట్రోలు ధరలో 45.5 శాతం, డీజిల్ ధరలో 39.8 శాతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పన్నులకే పోతుంది. పన్ను రూపంలో వసూలు చేసేదానిలో కేంద్రం రాష్ట్రాలతో భాగం పంచుకోవాలి. అందుచేత మోడీ ప్రభుత్వం నేరుగా పన్ను రూపంలో కాకుండా స్పెషల్ డ్యూటీ, రోడ్ సెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ వంటి పేర్లతో వసూలు చేస్తోంది. తరచూ ఆర్థిక మాంద్యం ఏర్పడడం వల్ల సరుకుల వినిమయం తగ్గిపోతుంది. అదే విధంగా ద్రవ్యోల్బణం పెరుగుతూ వుంటుంది. మన రూపాయి విలువ పడిపోయినా, సరుకుల ధరలు పెరిగినా అది ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. దేశంలో ప్రస్తుతం నిరుద్యోగం 8 శాతం దాటింది. వీటికి తోడు మన దేశ వార్షిక జిడిపి వృద్ధి రేటు ముందు అంచనా వేసినట్లుగా ఉండడం లేదని తాజా అంచనాలు వెల్లడిస్తున్నాయి. ట్రంప్ విధానాలు, పాలస్తీనా,ఉక్రెయిన్ యుద్ధం ఆర్థిక వ్యవస్థమీద ప్రభావం చూపనున్నాయని అంటున్నారు. వృద్ధిరేటు తక్కువగా ఉండడం, ద్రవ్యోల్బణం అధికంగా ఉండడం, నిరుద్యోగం తీవ్రంగా ఉండడం నేటి ఆర్థి దుస్థితికి తాజా ఉదాహరణాలు. ద్రవ్యోల్బణం కారణంగా నిత్యావసర వస్తువుల ధరలు బాగా పెరిగాయి. ఐతే మార్కెట్లమీద గుత్తాధిపత్యం కలిగివున్న బడా కార్పొరేట్లు ఆ పెరిగిన ధరలను




వినియోగదారుల మీదకు నెట్టివేస్తున్నారు. ఇకపోతే పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడం వలన దాని ప్రభావం రవాణా రంగం మీద పడుతుంది. దాని కారణంగా ఇతర సరుకుల ధరలు కూడా పెరుగుతాయి. ఇవన్నీ కలిసి ద్రవ్యోల్బణం పెరుగుతుంది. దీని పర్యవసానంగా శ్రామిక ప్రజల కొనుగోలుశక్తి తగ్గిపోతుంది. దానివలన సరుకుల వినియోగం తగ్గిపోతుంది. మార్కెట్ లోని సరుకులు చెల్లుబాటు కావు. అందువలన ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ఇకపోతే మనదగ్గర పంటలు బాగానే పండుతున్నాయి. మిర్చి, పప్పు ధాన్యాలు విపరీతంగా పండుతున్నాయి. వరి లెక్కకు మించి పండిస్తున్నారు. అయితే ఈ ధరలు ప్రజలకు చేరడం లేదు. తాజాగా ఆక్వా రైతులు ట్రంప్ దెబ్బకు విలవిల్లాడుతున్నారు. చికెన్, మటన్ ధరలు విపరీతంగా పెరుగుతున్నా ఆక్వా సామాన్యులకు అందుబాటు లోకి లేదు. దానిని ప్రజల చెంతకు తీసుకుని వెళ్లాల్సి ఉంది. ప్రజలకు మనదేశంలో లభిస్తున్న ఆహార ఉత్పత్తులు సరసమైన ధరలకు చేరాలి. ప్రధానంగా రొయ్యలను ఇంటింటికీ చేరుకునేలా చేయాలి. 140 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో మాంసాహారులు కూడా ఎక్కువే. అమెరికా సుంకాలకు భయపడి కూర్చోకుండా ఆక్వాను ప్రజలకు అందించేలా ప్రణాళికలు చేయాలి. ఇకపోతే ట్రంపం సుంకాలను విమర్శిస్తున్న మనం ..మనవద్ద మోడీ సుంకాలను పట్టించుకోవడం లేదు. దేశం ఆర్థికంగా నిలదొక్కుకుని ప్రజల జీవన ప్రమాణాలు పెరగాలంటే జిఎస్టీ వడ్డింపులు భారీగా తగ్గాలి. ఉచిత పథకాలను నిర్దాక్షిణ్యంగా పక్కన పెట్టాలి. తాయిలాలను పక్కన పెట్టాలి. కిలో రూపాయికే బియ్యం పథకానికి పాతరేయాలి. వడ్డీరేట్లు మరింతగా తగ్గాలి. విద్యార్థులు తీసుకునే విద్యారుణాలపై వడ్డీ నామమాత్రంగా ఉండేలా చూడాలి. ఇలా ఆలోచన చేసినప్పు డే, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుంది. సంపాదించింది తిండికి కూడా

# ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

- ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి
- ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్



**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు-గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.వియత్నాంపై 46 శాతం, చైనాపై 34 శాతం, తైవాన్‌పై 32 శాతం, దక్షిణ కొరియాపై 25 శాతం, జపాన్‌పై 24 శాతం, యూరోపియన్ యూనియన్‌పై 20 శాతం సుంకాన్ని ప్రకటించారు. ఆయా దేశాలు అమెరికాపై చాలా ఎక్కువ సుంకాలను విధిస్తున్నాయని, వాటిపై ప్రతీకార సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ వ్యాఖ్యానించారు. యూఎస్-చైనా టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశం ఉన్నది. అమెరికా విధించిన కొత్తగా ప్రకటించిన సుంకాలపై చైనా సైతం ఎంత మేర సుంకాలు విధిస్తుందో చూడాల్సిందే. టారిఫ్ వార్ మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ టారిఫ్ వార్ కారణంగా ఇతర దేశాలపై సైతం భారీ ప్రభావం పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే

# దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

- ప్రతీకార సుంకాలను అవకాశంగా తీసుకోవాలి
- దేశీయంగా వాడకం పెంచేలా చర్యలు చేపట్టాలి

**ఏలూరు,ఏప్రిల్9:** మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు-చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷-దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు- కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పన అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. అదే సమయంలో 100 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.270 వరకూ పలికింది. దీంతో, వేసవిలో కూడా లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అయితే, అమెరికా ప్రతీకార సుంకం ప్రభావం ఆక్వా రంగంపై తీవ్రంగా పడింది. రొయ్యల ధరలు ఒక్క సారిగా పతనమయ్యాయి. 100 కౌంట్ రూ.200కు పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరపై రైతులు పెదవి విరుస్తున్నారు. కౌంట్ ఒక్కంటికీ రూ.20 నష్టం ప్రస్తుతం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారు, చిన్న రైతులను దళారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. చెరువు నుంచి పట్టిన తర్వాత నిల్వ చేసుకునే అవకాశాలు లేకపోవడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిలో మార్పులేకపోతే భవిష్యత్తులో ధర మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 50 కౌంట్ రూ.320కు మించడంలేదు. 80 కౌంట్ రూ.240 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ పంట ఉంది. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాగుకు రూ.90 వేల నుంచి రూ.1.25 లక్షలకు వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. పంట బాగా ఉంటే ఒక్కోసారి 5 టన్నుల వరకూ కూడా వచ్చే అవకాశం ఉంది. .ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 80

# అప్పుడు ఆ ఉగ్రవాదులిద్దరూ 231 సార్లు మాట్లాడుకున్నారట..!

ముంబైలో 26/11 ఉగ్రదాడుల కుట్రదారుడు తహవూర్ రాణాను అమెరికా భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడిని ప్రత్యేక విమానంలో భారత్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ కేసుకు సంబంధించి ఎన్ఐఏ రాబట్టిన కీలక విషయాలను ఓ జాతీయ మీడియా సంస్థ వెల్లడించింది. 2008 ముంబై ఉగ్రదాడికి ముందు రాణాతో పాకిస్థాన్-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్ఐఏ తెలిపినట్లు ఆ మీడియా పేర్కొంది.26/11 దాడికి ముందు ఎనిమిది సార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని, ఆ సమయంలో 231 సార్లు అతను రాణాతో సంప్రదింపులు జరిపాడని ఆ మీడియా సంస్థ తన కథనంలో తెలిపింది. దాడులకు ముందు 2006 సెప్టెంబర్ 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడాడని పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. రాణాతో ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది.



# జగన్ తీరుపై హోంమంత్రి అనితకు అనుమానం



**సత్యసాయి జిల్లా :**మాజీ సీఎం జగన్మోహనరెడ్డి తీరుపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్ర విమర్శలు చేశారు. మంగళవారం సత్యసాయి జిల్లా రాప్తాడులో పర్యటించిన మాజీ సీఎం జగన్ పోలీసులపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. జగన్ భద్రతకు భారీ సంఖ్యలో పోలీసులను మోహరించామని, కానీ, ఆయన భద్రతా లోపాలంటూ డ్రామాలు ఆడుతున్నారని ఆరోపించారు. జగన్ ప్రయాణించిన హెలికాప్టర్ విండ్ షీల్డ్ దెబ్బతింటే, ఆయన రోడ్డు మార్గాన వెళ్లిపోయిన 15 నిమిషాలకే హెలికాప్టర్ లో పైలెట్లు ఎలా వెళ్లగలిగారని అనిత సందేహం వ్యక్తం చేశారు.మాజీ సీఎం హోదాలో జగన్మోహనరెడ్డికి ఇవ్వాల్సిన భద్రత కన్నా ఎక్కువే ఇస్తున్నామని హోంమంత్రి అనిత వివరణ ఇచ్చారు. తనకు భద్రత కల్పించడం లేదని మాజీ సీఎం జగన్ తోపాటు, ఆ పార్టీ నేతలు ఆరోపించడంపై హోంమంత్రి విరుచుకుపడ్డారు. ప్రజలు 11 సీట్లతో తీర్పిచ్చినా సిగ్గు రాలేదా? అంటూ ఫైర్ అయ్యారు. గతంలో ఐపీసీ కన్నా వైసీపీ కోడ్ అమలు చేశారని విమర్శించారు. రాప్తాడు నియోజకవర్గంలో పర్యటించిన జగన్మోహనరెడ్డికి 1100 మంది పోలీసులతో రక్షణ ఇచ్చామన్నారు. హెలిపాడ్ వద్దే 250 మంది పోలీసులు బందోబస్తు కాశారని వివరించారు. వీఐపీని తీసుకెళ్లడానికి వీలుకాని హెలికాప్టర్ 15 నిమిషాల్లో ఎలా ఎగిరి వెళ్లిందని ప్రశ్నించారు. ప్లాన్ ప్రకారం ఇదంతా చేశారని అనిపిస్తోందని, వీటిన్నింటిపైన విచారణ జరిపిస్తామని హెచ్చరించారు.చీటికీ మాటికీ లా అండ్ ఆర్డర్ లేదు అంటున్నారని, గతంలో చంద్రబాబు బయటకి రాకుండా అడ్డుకున్నారని, ఎయిర్ పోర్టుల్లో గుండాలను పెట్టి అడ్డుకున్నారని గుర్తుచేశారు. పార్టీ కార్యాలయాల మీద దాడులు చేయించారని, ఇలాంటివన్నీ చేసింది జగన్మోహనరెడ్డి అన్న విషయం మరచిపోకూడదని హోంమంత్రి అనిత వ్యాఖ్యానించారు. పులివెందుల ఎమ్మెల్యేగా జగన్ కు వన్ ప్లస్ వన్ సెక్యూరిటీ ఇవ్వాలని కానీ, మాజీ ముఖ్యమంత్రిగా జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీ సమకూర్చుతున్నామని హోంమంత్రి అనిత చెప్పుకొచ్చారు. పోలీసుల బట్టలు ఊడదీస్తామంటూ మాట్లాడే పద్ధతి సరైనదేనా? అని అనిత ప్రశ్నించారు. వైసీపీ హయాంలో 2526 హత్యలు జరిగాయని, అక్కడికి వెళ్తామన్నా కూడా తాము భద్రత కల్పిస్తామని చెప్పారు.ఎవరైనా పోలీసు డిపార్ట్మెంట్ మీద శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా మాట్లాడినా, పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రతా వైఫల్యం ఆరోపణలపై హోం మంత్రిగా తాను చర్చకు సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత స్వయంగా మీటింగ్ పెట్టి.పార్టీ నిర్ణయాన్ని, ప్రభుత్వం నిర్ణయాన్ని గౌరవించాలని.. ఎవరు బయటకు రావద్దని పిలుపునిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత గుర్తుచేశారు.

# మందుబాబులకు ఇక పండుగే ఆ బ్రాండ్లు ఎంట్రీ

**హైదరాబాద్ :**మద్యం ప్రియులకు పండుగ లాంటి వార్త. రెగ్యులర్ బ్రాండ్లతో పాటుగా కొత్త బ్రాండ్ల మద్యం అందుబాటులోకి రానుంది. తెలుగు రాష్ట్రాల్లో 2024-25 కాలానికి మద్యం అమ్మకాలు రికార్డు స్థాయిలో జరిగాయి. ఈ ఏడాది అదే స్థాయిలో అమ్మకాలు పెంచుకునేందుకు ఎక్సైజ్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా కొత్త బ్రాండ్లను మార్కెట్ లోకి తీసుకొస్తున్నారు. ఇందు కోసం మద్యం కంపెనీల నుంచి దరఖాస్తుల స్వీకరణ కు అనూహ్య స్పందన వచ్చింది. ఫలితంగా కొత్తగా 604 మద్యం బ్రాండ్లను తీసుకొచ్చేందుకు రంగం సిద్దం అవుతోంది. అందులో 273 విదేశీ మద్యం బ్రాండ్లు ఉన్నాయి.కొత్త మద్యం బ్రాండ్లుకొత్త మద్యం బ్రాండ్లు ఎంట్రీకి రంగం సిద్దమైంది. కొత్త బ్రాండ్ల మద్యం సరఫరా కోసం కంపెనీలు పెద్ద ఎత్తున పోటీ పడుతున్నాయి. తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్ల కోసం తెలంగాణ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తయారీ, సరఫరాదారులను ఆహ్వానించింది. ఈ మేరకు ఫిబ్రవరి 24న నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తులకు మార్చి 15 తుదిగడువు వి?ధించినా ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించింది. నోటిఫికేషన్ కు అనూహ్య స్పందన కనిపించింది. రాష్ట్రంలో 604 రకాలైన కొత్త మద్యం బ్రాండ్ల అమ్మకాల అనుమతి కోసం 92 మద్యం తయారీ, సరఫరా కంపెనీలు దరఖాస్తు చేసుకున్నాయి. వీటిలో విదేశీ బ్రాండ్లు 273 వరకు ఉండగా స్వదేశీ బ్రాండ్లు 331 ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో వివిధ రకాలైన మద్యం సరఫరా చేస్తున్న 45 పాత కంపెనీలు 218 కొత్త రకాల మద్యం బ్రాండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నాయి. రాష్ట్రంలో తొలిసారిగా కొత్త



మద్యం బ్రాండ్ల అమ్మకాల కోసం 47 కొత్త కంపెనీలు 386 రకాల కొత్త మద్యం బ్రాండ్లు తెచ్చేందుకు దరఖాస్తు చేసుకున్నాయి. రాష్ట్రంలో మద్యం అమ్మకాలతో 2023-24లో రూ. 34,800 కోట్లు, 2024-25లో రూ.34,600 కోట్ల ఆదాయం వచ్చింది. ఎక్సైజ్ శాఖ అధికారుల లెక్కల మేరకు గత ఆర్థిక సంవత్సరంలో కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తులు, లైసెన్సు ఫీజు కలిపి దాదాపు రూ.264 కోట్లు వచ్చాయి. గతంలో 548 లక్షల కాటన్లు, ఈ సారి 531లక్షల కాటన్ల బీర్ల అమ్మకాలు జరిగాయి. ఇక 362 లక్షల కేసులు మద్యం గత ఆర్థిక సంవత్సరంలో విక్రయించగా ఈసారి 369 లక్షల కేసుల మద్యం విక్రయించారు. గతం కంటే 2 శాతం మద్యం విక్రయాల పెరిగాయి. ఆదాయం నిరుటి కంటే 7శాతం పెరిగింది. రాష్ట్రంలో 2025-26లో రూ.27,623.36 కోట్లు రాబట్టాలని ఎక్సైజ్శాఖ లక్ష్యంగా నిర్ణయించింది.

ఆర్థికంగా లక్ష్య సాధన కోసం ఎక్సైజ్ శాఖ ఇప్పటికే బీర్ల ధర పెంచడంతో పాటు కొత్తగా 25 బార్ల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అలాగే కొత్త బ్రాండ్లకు అవకాశం కల్పించారు. ఇప్పటికే సరఫరా చేస్తున్న 32 దేశీయ కంపెనీలు 149 రకాలైన మద్యం సరఫరాకు దరఖాస్తు చేసుకోగా.. 13 విదేశీ కంపెనీలు 69 రకాల ఫారిన్లిక్కర్ బ్రాండ్ల సరఫరాకు దరఖాస్తు చేసుకున్నాయి. కొత్తగా 204 రకాల ఫారిన్ లిక్కర్ బ్రాండ్లకు దరఖాస్తులు రాగా.. 182 రకాల కొత్త మద్యం ఇండియన్ మేడ్ లిక్కర్ బ్రాండ్లు ఉన్నాయి. ఇక.. ఇప్పుడు ఎక్సైజ్ శాఖ వచ్చిన దరఖాస్తుల పరిశీలన.. అర్హతలను చూసిన తరువాత వీటికి ఆమోదం తెలిపే అవకాశం కనిపిస్తోంది. ఇదే సమయంలో ధరల విషయంలోనూ ఆచి తూచి నిర్ణయం తీసుకుంటున్నారు.

# అసెంబ్లీలో కొట్టుకున్న ఎమ్మెల్యేలు.. ఏం మెసేజ్ ఇస్తున్నట్టు



**జమ్మూకశ్మీర్ :**జమ్మూకశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీలో బుధవారం అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. వక్ఫ్ బిల్లుపై చర్చ చేపట్టాలన్న డిమాండ్తో గత మూడు రోజులుగా వాయిదాల పర్వం కొనసాగుతున్న సభలో, కొందరు ఎమ్మెల్యేలు ఏకంగా కొట్టుకున్నారు. ఈ ఘటనతో స్పీకర్ సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు.అసెంబ్లీ ప్రాంగణంలో ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే మెహరాజ్ మాలిక్, పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ (పీడీపీ) ఎమ్మెల్యే వహీద్ పారా మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ వాగ్వాదం కాస్తా ముదిరి ఇరు వర్గాల ఎమ్మెల్యేలు ఒకరిపై మరొకరు దూషణలకు దిగారు. ఈ ఘటన సభలో తీవ్ర గందరగోళానికి దారితీసింది.అయితే ఈరోజు ఒక్కనాడే కాకుండా గత రెండు రోజులుగా కూడా స్పీకర్ అబ్దుల్ రహీమ్ సభను వాయిదా వేస్తూ వస్తున్నారు. అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ (ఎన్సీ) సభ్యులు సభ ప్రారంభం కాగానే వెల్లోకి దూసుకెళ్లి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన వక్ఫ్ బిల్లుపై చర్చ చేపట్టాలని నినాదాలు చేస్తున్నారు. దీనికి ప్రతిగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి చెందిన ప్రతిపక్ష నేత సునీల్ శర్మ కూడా స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ఎన్సీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరికొందరు ఎమ్మెల్యేలు కూడా తమ నిరసన వ్యక్తం చేయడంతో సభలో తీవ్రమైన ప్రతిష్టంభన నెలకొంది. ఈ పరిస్థితుల నేపథ్యంలోనే స్పీకర్ హౌజ్ను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కొట్టుకోవడం అనేది అత్యంత బాధాకరమైన విషయం. ప్రజల సమస్యలపై చర్చించి పరిష్కారాలు కనుగొనాల్సిన శాసనసభలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం ప్రజాస్వామ్యానికే అవమానకరం. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎన్నుకున్న ప్రజాప్రతినిధులే ఇలా ప్రవర్తిస్తే, ప్రజలకు ఎలాంటి సందేశం వెళ్తుంది?ఈ ఘటన అనేక ప్రశ్నలను లేవనెత్తుతోంది. వక్ఫ్ బిల్లుపై చర్చ జరపాలని ఎన్సీ పట్టుబట్టడానికి కారణాలేంటి? బీజేపీ ఎందుకు వ్యతిరేకిస్తోంది? ఆమ్ ఆద్మీ పార్టీ, పీడీపీ ఎమ్మెల్యేల మధ్య ఘర్షణ ఎందుకు జరిగింది? ఈ రాజకీయ పార్టీల మధ్య సమన్వయం లోపించిందా? లేక వ్యక్తిగత విభేదాలే ఈ స్థాయికి చేరాయా? అని ఎమ్మెల్యేలంతా నిలదీసిన పరిస్థితి నెలకొంది.అసెంబ్లీలో చోటు చేసుకున్న ఈ ఘటన రాజకీయ నాయకులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారనే సంకేతాలను ఇస్తోంది. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన వారే ఇలాంటి చర్యలకు పాల్పడటం అత్యంత దురదృష్టకరం. ఇకనైనా ఎమ్మెల్యేలు సంయమనం పాటించి, సభలో నిర్మాణాత్మకమైన చర్చలు జరిపి ప్రజల సమస్యలపై దృష్టి సారించాలని ఆశిద్దాం. లేదంటే, ఇలాంటి ఘటనలు రాజకీయ వ్యవస్థపై ప్రజలకున్న నమ్మకాన్ని మరింత దిగజార్చే ప్రమాదం ఉంది.

# తిరుమల, శ్రీకాళహస్తి భక్తుల కోసం కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయం



**తిరుపతి:**కేంద్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. మూడో సారి అధికారం లోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ఏపీకి సంబంధించి పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా జరిగిన మంత్రివర్గ భేటీలో సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న తిరుపతి - కాట్పాడి లైన్ డబ్లింగ్ కు ఆమోదం తెలిపారు. ఈ నిర్ణయం ద్వారా తిరుపతి, శ్రీ కాళహస్తికి వచ్చే ప్రయాణీకులతో పాటుగా విద్య, వైద్య సంస్థలు ఎక్కువగా ఉండటంతో ఈ ప్రాంతానికి లబ్ధి కలగనుంది.కేంద్రం మంత్రివర్గ భేటీలో తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు ఆమోదం లభించింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్లుగా ఉన్నా యని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. అదే విధం గా ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని అశ్వినీ వైష్ణవ్ వివరించారు.గా ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరు తుందని అశ్వినీ వైష్ణవ్ చెప్పుకొచ్చారు. ఈ ప్రాజెక్టులో 17 మేజర్, 327 మైనర్ వంతెనలు వస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ పాస్ బ్రిడ్జులు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందని వివరించారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్డయాక్సైడ్ తగ్గుతుందని తెలిపారు.

అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు. ఇప్పటికే సర్వే రిపోర్టులు పూర్తి కావటం..ఇక, ఇప్పుడు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర పడటంతో త్వరలోనే డబ్లింగ్ కు సంబంధించిన ప్రక్రియ మొదలు పెట్టే అవకాశం కనిపిస్తోంది.

# పిఠాపురం వర్మ కొత్త డిమాండ్... బాబుని ఇరకాటంలో పెట్టేలా



**పిఠాపురం :**తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎపుడు ఏమి చేయాలో తెలుసు. ఆయన పార్టీ పరంగా కానీ ప్రభుత్వ పరంగా కానీ నిర్ణయాలను ఎంతో ఆలోచించి తీసుకుంటారు. బాబుకు సలహాలు ఇచ్చే పని ఎవరు చేసినా అది తప్పే అవుతుంది. పైగా టీడీపీ వంటి క్రమశిక్షణ కలిగిన పార్టీలో అలాంటివి కుదరవు. ఇదిలా ఉంటే పిఠాపురం వర్మ అటు తిరిగి ఇటు తిరిగి ఒక కొత్త డిమాండ్ ని అందుకున్నారు.లోకేష్ కి టీడీపీ సారధిగా నియమించాలని ఆయన కోరుతున్నారు. అంటే బాబు టీడీపీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకుని తనయుడికి బాధ్యతలు అప్పగించడం అన్న మాట. నిజానికి చూస్తే తెలుగుదేశం పార్టీలో జాతీయ కార్యదర్శిగా ఉన్నా లోకేష్ నే మొత్తం పర్యవేక్షణ చేస్తున్నారు అన్నది ప్రచారంలో ఉంది. అంతే కాదు లోకేష్ పలుకుబడి పార్టీలో చాలానే పెరిగింది అని అంటున్నారు.ఈ నేపథ్యంలో లోకేష్ కి ఆ పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎపుడు ఇవ్వాలన్నది చంద్రబాబుకు తెలియనిది కాదు అని అంటున్నారు. అయితే పిఠాపురం వర్మ సడెన్ గా లోకేష్ ని పార్టీ సారధిగా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన యువగళం పాదయాత్ర చేయడం వల్లనే ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిందని చెప్పారు.టీడీపీకి నారా లోకేష్ నాయకత్వం అవసరం అని కూడా వర్మ గట్టిగా చెబుతున్నారు లోకేష్ నాయకత్వంలో టీడీపీ మరిన్ని విజయాలు సాధిస్తుందని కూడా ఆయన నమ్మకంగా చెబుతున్నారు. టీడీపీకి భవిష్యత్తు నాయకులు ఉండాలని వర్మ కోరారు. 2047 అన్నది ఏపీ ప్రగతికి మాత్రమే కాకుండా తెలుగుదేశం పార్టీకి కూడా ఉండాలని ఆయన కోరుతున్నారులోకేష్ భావి తరాలకు నాయకుడని ఆయన వల్ల యువత టీడీపీ వైపు పెద్ద ఎత్తున టర్న్ అయింది అని అన్నారు. అంతే కాదు అన్ని వర్గాల ప్రజలూ టీడీపీ వైపు చూసేలా లోకేష్ నాయకత్వం ఉందని చెప్పారు. మొత్తానికి వర్మ డిమాండ్ ఏంటి అంటే అర్జెంటుగా లోకేష్ కి పార్టీ పగ్గాలు ఇవ్వాలని.ఇక పిఠాపురంలో చూస్తే వర్మ వర్సెస్ జనసేనగా రాజకీయం సాగుతోంది. ఆయనకు ఎమ్మెల్సీ పదవి కూడా దక్కలేదు. ఇటీవల ఎమ్మెల్సీ జనసేన నేత నాగబాబు పర్యటన కూడా రచ్చగా సాగింది. ఈ సమయంలో ఉన్నట్లుండి వర్మ లోకేష్ నినాదాన్ని అందుకోవడం వెనక ఏమై ఉంటుంది అంతా చర్చిస్తున్నారు.గతంలో ఇదే వర్మ లోకేష్ ని కాబోయే సీఎం గా పేర్కొంటూ డిమాండ్ చేశారు. దాని మీద కూడా తర్వాత చాలా మంది నాయకులు మాట్లాడడంతో అది రచ్చగా మారింది. చివరికి టీడీపీ అధినాయకత్వం కలుగచేసుకుని ఈ సమయంలో ఈ తరహా డిమాండ్లు వద్దని వారించింది దాంతో దానికి బ్రేక్ పడిపోయింది.అయితే ఇపుడు మరో రూట్ లో వర్మ వచ్చారని అంటున్నారు. టీడీపీ ప్రెసిడెంట్ లోకేష్ అని ఆయన కోరుతున్నారు. మిగిలిన వారు కూడా ఈ నినాదం అందుకుంటే కనుక బాబుకు ఇరకాటమే అని అంటున్నారు. అయితే ఇలాంటి డిమాండ్లతో వర్మ ఏమి సాధిస్తున్నారు అన్న చర్చ కూడా ఉంది.లోకేష్ అయితే తనకు మరింత పార్టీలో ప్రభుత్వంలో వెసులుబాటు దొరుకుతుందని ఆయన భావిస్తున్నారా అన్న చర్చ కూడా ఉంది. లోకేష్ టీం లో చేరడం ద్వారానే పిఠాపురంలో తన హవా నిలబెట్టుకోవడంతో పాటు జనసేనను తట్టుకుని నిలబడగలను అని ఆయన భావిస్తున్నారా అన్న చర్చ కూడా ఉంది. చూడాలి మరి ఏమి జరుగుతుందో. మొత్తానికి వర్మ ప్రశాంతగా ఉన్న టీడీపీలో ఒక రాయి వేసి కెలికారు. దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో చూడాల్సి ఉంది.

# వైసీపీ క్యాడర్ నాశనం చేయటమే వారి లక్ష్యం

**అమరావతి :కడప:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య ప్రచ్ఛన్న యుద్ధం కొనసాగుతుంది. మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా సోదరుడు అహ్మద్ బాషాను పోలీసులు అక్రమంగా అరెస్టు చేశారని వైసీపీ నేతలు ఏపీ ప్రభుత్వ తీరు పైన తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. తాజాగా మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా ను పరామర్శించిన అవినాష్ రెడ్డి కూటమి ప్రభుత్వం రాక్షసానందం పొందుతుందని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వంపై ఎంపీ అవినాష్ రెడ్డి ఆగ్రహంవైసిపి క్యాడర్ ను నాశనం చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఏపీ అధికారులు పనిచేస్తున్నారని వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ కేసులు పెట్టి వైసిపి నేతలను అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు. కానీ అన్ని గుర్తు పెట్టుకుం టామని మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు.మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాను కడపలో పరామర్శించిన ఆయన ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం పైన విరుచుకుపడ్డారు.



అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురిచేస్తున్న ఎవరిని ఎట్టి పరిస్థితులలోను వదిలిపెట్టేది లేదని ఆయన హెచ్చరికలు జారీ చేశారు.టీడీపీ నేతలు కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారుతీవ్రవాది తరహాలో అహ్మద్ బాషాను ముంబైకి వెళ్లి తీసుకువచ్చారని ఆయన మండిపడ్డారు. అహ్మద్ బాషాను అరెస్ట్ చేసిన తర్వాత టిడిపి నేతలు సంబరాలు చేసుకోవడం దారుణమని పేర్కొన్నారు. తప్పుడు కేసులు పెట్టి అహ్మద్ ను అరెస్ట్ చేశారని మండిపడ్డారు. టిడిపి నేతలు కడపలో కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఎంపీ అవినాష్ రెడ్డి.కాగా, కడపలో మాజీ డిప్యూటీ సీఎం సోదరుడు అహ్మద్ బాషా పై అవుట్ లుక్ నోటీసులు ఉన్న నేపథ్యంలో ఇటీవల ముంబై ఎయిర్పోర్ట్ లో ఇమిగ్రేషన్ అధికారులు ఆయనను అరెస్ట్ చేశారు. కువైట్ కి వెళుతున్న క్రమంలో అతనిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. వినాయక నగర్ లోని ఒక స్థలం విషయంలో దాడి చేశారని కడప పోలీస్ స్టేషన్లో అతని పైన కేసు నమోదు కావడంతో కడప తరలించారు.

# హైదరాబాద్ లోని ఏక్కడెక్కడ రిటెయిల్ స్పేస్ కు గిరాకీనో చెప్పిన రిపోర్టు



**హైదరాబాద్ :**ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగర మార్కెట్ అస్సలు బాగోలేదని.. రియల్ ఎస్టేట్ పడిపోయిందని.. దీంతో మిగిలిన వ్యాపారాలు సైతం డల్ గా ఉన్నట్లుగా అదే పనిగా వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. అలాంటి వాటికి చెక్ చెప్పేలా తాజాగా ఒక రిపోర్టు వెల్లడైంది. స్థిరాస్తి సేవల సంస్థ కుష్ మన్ అండ్ వేక్ ఫీల్డ్ వెల్లడించిన రిపోర్టు ప్రకారం దేశ వ్యాప్తంగా రిటెయిల్ లీజింగ్ లావాదేవీల్లో వృద్ధి కనిపిస్తోందని పేర్కొంది. ఈ ఏడాది తొలి త్రైమాసికంలో దేశంలోని ఎనిమిది ప్రధాన నగరాల్లో అద్దె లావాదేవీల వివరాల్ని వెల్లడించింది.అందులో హైదరాబాద్ కు సంబంధించి పేర్కొన్న వివరాలు ఆసక్తికరంగా మారాయి. దేశంలోని మొత్తం లీజింగ్ లావాదేవీల్లో హైదరాబాద్ వాటా 34 శాతంగా పేర్కొంది. చదరపు అడుగుల్లో చెప్పాల్సి వస్తే 8 లక్షల చదరపు అడుగులుగా పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా 8 ప్రధాన నగరాల్లో అద్దె లావాదేవీలు 55 శాతం పెరిగి 24.08 లక్షల చదరపు అడుగులకు చేరినట్లుగా రిపోర్టు వెల్లడించింది. మిగిలిన నగరాల్ని పక్కన పెట్టి హైదరాబాద్ విషయానికి వస్తే అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే 106 శాతం వృద్ధిని నమోదు చేసినట్లుగా పేర్కొనటం గమనార్హం.ఈ వృద్ధిలో ప్రధాన మార్గాల్లో 90 శాతం స్థలాలు అద్దెకు వెళ్లగా.. కొత్తపేట, నల్లగండ్ల, కొంపల్లి ప్రాంతాలు ఉన్నట్లుగా పేర్కొంది. మొత్తం లావాదేవీల్లో 24 శాతం వాటాతో జూబ్లీహిల్స్ అగ్రస్థానంలో ఉన్నట్లుగా తెలిపింది. ఫ్యాషన్.. ఆరోగ్య సంరక్షణ..ఆహారం పానీయాల విభాగాల్లో అత్యధిక డిమాండ్ ఉన్నట్లుగా పేర్కొంది.లీజింగ్ లావాదేవీల్లో 98 శాతం దేశీయ బ్రాండ్ లకు సంబంధించే ఉన్నాయని.. గిరాకీ పెరిగినప్పటికి షాపింగ్ మాల్స్ లో ఖాళీల రేటు మాత్రం 1.8 శాతంతో స్థిరంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రేడ్ ఏ మాల్ సరఫరా పెద్దగా లేదని.. సాధారణ మాల్స్ లో ఖాళీలు ఎక్కువగా ఉన్నట్లు పేర్కొన్నారు. గచ్చిబౌలి.. నానక్ రామ్ గూడ.. టౌలిచౌకిలలో ఫ్లైఓవర్లు.. రోడ్ల విస్తరణ లాంటి ఇతర మౌలిక సదుపాయాల కారణంగా రిటెయిల్ ఎక్కువ అవుతోందని పేర్కొంది.

## అదృష్టం కలిసొచ్చినా.. పెళ్లి కార్డ్ కొంపముంచింది.. అసలు ఏంటా స్టోరీ



**గోరంట్ల** :ఇక్కడ ఇంకో పెద్ద విషయం ఏంటంటే ఇద్దరు అమ్మాయిలు సొంత అక్కాచెల్లెళ్లు కావడం. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక అబ్బా యికి.. ఒక అమ్మాయితో పెళ్లి సంబంధం కుదరడమే గగనం అయి పోతున్న తరుణంలో ఇద్దర్ని చేసుకోవడం హాట్ టాపిక్ అయ్యింది.శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం గుమ్మయ్య గారి పల్లికి చెందిన గంగరాజుకు కర్ణాటక రాష్ట్రం చిక్కబల్లాపూర్ కు చెందిన ఇద్దరు యువతులతో నిశ్చితార్థం జరిగింది. ఈనెల 10వ తేదీన గోరంట్లలో పెళ్లికి ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. వారి వివాహానికి సంబంధించిన పెళ్లి కార్డు సైతం సోషల్ మీడియాలో గత కొన్ని రోజులుగా వైరల్ గా మారింది. ఇద్దరమ్మాయిలతో పెళ్లి, లక్కీ ఛాన్స్ కొట్టేశాడు అంటూ కామెంట్స్ కూడా చేశారు.పెళ్లి ఏర్పాట్లు చేయడం అన్నీ చక చక జరుగుతున్న తరుణంలో జరిగిపోతున్నాయి.. ఈ క్రమంలోనే వైరల్ గా మారిన పెళ్లి కార్డు పోలీసుల దృష్టికి రావడంతో వివరాలు సేకరించారు. దాంతో వధువులు ఇద్దరు అక్కాచెల్లెళ్లు అని.. అంతే కాకుండా వారు మైనర్లు అని పోలీసులు గుర్తించారు. దాంతో యువకుడిని, అతడి కుటుంబ సభ్యులను పిలిపించి పోలీసులు, ఐసీడీఎస్ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.మైనర్లను వివాహం చేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. దాంతో పెళ్లి కూడా క్యాన్సిల్ అవ్వడంతో ఈ ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

## జగన్ పై రామగిరి ఎస్ఐ సుధాకర్ విమర్శల వెనుక కారణమిదే

**సత్యసాయి జిల్లా** :సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని పాపిరెడ్డి పల్లి లో దారుణ హత్యకు గురైన పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని జగన్ పరామర్శించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయన చంద్రబాబు పవన్ కళ్యాణ్ తో పాటు, కూటమి ప్రభుత్వ పాలన పైన, పోలీసుల వైఖరి పైన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చంద్రబాబు మెప్పు కోసం పోలీసులు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారన్నారు.పోలీసులపై జగన్ తీవ్ర వ్యాఖ్యలకు రామగిరి ఎస్సై ఆగ్రహంపోలీసులు తమ టోపీల పై ఉన్న సింహాలకు సెల్యూట్ కొట్టకుండా చంద్రబాబు చెప్పినట్లు చేస్తున్నారని, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అలాంటి పోలీసుల బట్టలూడదీసి ప్రజల ముందు దోషిగా నిలబెడతాం అంటూ వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇక ఈ క్రమంలో జగన్ వ్యాఖ్యలకు రామగిరి ఎస్సై సుధాకర్ ఘాటుగా స్పందించారు.సెల్ఫీ వీడియో విడుదల చేసిన ఆయన పోలీసుల బట్టలూడదీసి కొడతాను అంటూ జగన్ హెచ్చరించడానికి తప్పుపట్టారు.ఖాకీ బట్టలు జగన్ ఇస్తే వేసుకునేవి కాదని కష్టపడి చదివి వేల మంది పోటీపడ్డ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి వేసుకునేవి అని ఆయన పేర్కొన్నారు. ఎవరో వచ్చి ఊడదీస్తా అంటే ఊడదీయటానికి అరటి



తొక్క కాదని, తాము నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడతామని, అడ్డదారులు తొక్కబోమని, జగన్ జాగ్రత్తగా మాట్లాడాలని హెచ్చరిం చారు.జగన్ పై ఎస్ఐ చేసిన వ్యాఖ్యలకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కౌంటర్ఇక తాజాగా ఎస్ఐ జగన్ పై చేసిన వ్యాఖ్యలకు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి ఎస్సై చేసిన వ్యాఖ్యల పైన ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు మెప్పు కోసమే రామగిరి ఎస్సై సుధాకర్ యాదవ్ ఈ తరహా వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత స్వార్థం కోసమే ఆయన పని చేస్తున్నారన్నారు.జగన్ ను విమర్శించే స్థాయి నీది కాదుఎస్ఐ సుధాకర్ యాదవ్ ఖాకీ షర్టును టిడిపికి తాకట్టు పెట్టాడని వ్యాఖ్యలు చేశారు. జగన్ ను విమర్శించే స్థాయి ఎస్సై సుధాకర్ యాదవ్ కు లేదని, ఆయన జగన్ పైన చేసిన వ్యాఖ్యలు సరికాదని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి వ్యాఖ్యానించారు. అసలు ఎస్ఐ సుధాకర్ సరిగా పని చేసి ఉంటే లింగమయ్య హత్య జరిగేదా చెప్పమని ఆయన ప్రశ్నించారు. సుధాకర్ వ్యవహార శైలి మొదటి నుంచి వివాదాస్పదంగానే ఉందని పేర్కొన్నారు.పరిటాల సునీత కోసం పని చేస్తున్నాడుసుధాకర్ యాదవ్ ప్రోద్బలంతోనే టిడిపి నేతలు బరితెగిస్తున్నారు అని మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. రామగిరి లో వైఎస్ఆర్సిపి కార్యకర్త కురుబ లింగమయ్య హత్యకు ఎస్ఐ సుధాకర్ కారణమని ఆరోపించారు. అతను పరిటాల సునీతకు అనుగుణంగా పనిచేస్తున్నారని విమర్శించారు. గతంలో దళితులను కూడా ఆయన కించపరిచారని పేర్కొన్నారు. రాజకీయాల్లోకి రావడం కోసం ఎస్సై ఈ తరహా ప్రయత్నాలు చేస్తున్నాడని అనుమానం వ్యక్తం చేశారు.

## ఆన్‌లైన్ ప్రియుడి కోసం అమెరికా నుంచి ఏపీకి వచ్చిన యువతి.. చివరకు ఏం జరిగిందంటే

**అమెరికా:**ప్రస్తుత కాలంలో ప్రేమ పెళ్ళిళ్ళు ఎక్కువే జరుగుతున్నాయి. ప్రేమ కోసం దేశాలు దాటి మరీ వెళ్ళి పెళ్లి చేసుకుంటున్న ఘటనలను గమనించవచ్చు. పబ్జీ గేమ్‌లో మొదలైన పరిచయంతో.. మన దేశ యువకుడిని ప్రేమించి పాకిస్థాన్ నుంచి వచ్చేసిన సీమా హైదర్ కేసు వ్యవహారం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ఇప్పుడు దేశమే కాదు ఏకంగా ఖండాలు దాటుకొని మరి ప్రేమించిన యువకుడి కోసం ఇండియాకి వచ్చేసింది ఓ యువతి.ఆన్‌లైన్ లవ్ స్టోరీ..చందన్.. ఏపీలోని ఒక పల్లెటూరుకు చెందిన యువకుడు. ప్రస్తుతం ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తున్నాడు. అయితే ఇన్‌స్టాగ్రామ్‌లో చందన్ ప్రొఫైల్ చూసి అమెరికాకు చెందిన జాక్లిన్ ఫోరెరో అనే యువతి ప్రేమలో పడింది. ముందుగా ఆమె అతనికి హాయ్ అని మెసేజ్ చేసింది. అలా మొదలైన సంభాషణ.. 8 నెలల ఆన్‌లైన్ డేటింగ్ తర్వాత.. ఒక కొత్త అధ్యాయానికి



తెర లేపింది. చివరికి ఇద్దరు ఒకరిని విడిచి మరొకరు ఉండలేనంత గాడమైన ప్రేమను అనుభూతి చెందారు.దాంతో చందన్‌తో పెళ్లికి తన తల్లి అంగీకారం తీసుకుంది. జీవిత భాగస్వామి కోసం తన తల్లితో కలిసి భారత్‌కు వచ్చేసింది ఫోరెరో. వీరిద్దరి లవ్ జర్నీని ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. త్వరలోనే ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం చందన్ వీసా కోసం ప్రయత్నిస్తున్నామని.. త్వరలోనే అమెరికాలో ఇద్దరం కొత్త జీవితాన్ని ప్రారంభిస్తామని ఫోరెరో చెబుతుంది.వీరిద్దరి లవ్ విషయం తెలిసిన వారంతా సోషల్ మీడియా వేదికగా అభినందిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

# 26/11 ముంబయి దాడుల బాధితులకు ఊరట..

## ఆ క్రిమినల్ ను భారత్ కు అప్పగించిన అమెరికా



**ముంబయి** :2008లో దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన 26/11 ముంబయి ఉగ్రదాడుల కేసులో కీలక సూత్రధారి అయిన తహవూర్ రాణాను అమెరికా ఎట్టకేలకు భారత్‌కు అప్పగించింది. రాణా అమెరికాలో అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన అవకా శాలను వినియోగించుకున్నప్పటికీ, అవి ఫలించకపో వడంతో ఈ చర్య తీసుకున్నారు. భారతీయ అధికారుల ప్రత్యేక బృందం రాణాను తీసుకుని ప్రత్యేక విమానంలో ఇండియాకు బయ లుదేరింది. ఈ విమానం ఈ రాత్రికి లేదా రేపు తెల్లవారుజామున భారత గడ్డపై దిగే అవకాశం ఉంది. ఈ పరిణామం 26/11 బాధితులకు.., యావత్ దేశానికి ఒక పెద్ద ఊరటని చ్చింది.తహవూర్ రాణా తనను భారత్‌కు అప్పగించవద్దంటూ చివరి ప్రయత్నంగా అమెరికా సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. భారత్‌లో తనను చిత్రహింసలకు గురిచేస్తారని నిరాధారమైన ఆరోపణలు చేస్తూ, తన అప్పగింతను అత్యవసరంగా నిలిపివే యాలని కోరాడు. అయితే, అమెరికా కోర్టు రాణా పిటిషన్‌ను పూర్తిగా తిరస్కరించింది. దీంతో అతడిని భారత్‌కు అప్పగిం చేందుకు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. వెంటనే భారత అధికారులు అమెరికాకు చేరుకుని అవసరమైన పత్రాలను సమర్పించి, చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేశారు. అనంతరం అమెరికా అధికారులు రాణాను భారత అధికారులకు అప్పగించారు.ఈ పరిణామంపై భారత ప్రభుత్వం హర్షం వ్యక్తం చేసింది. దశాబ్దాలుగా సాగుతున్న న్యాయ పోరాటానికి ఇది ఒక ముఖ్యమైన విజయం అని పేర్కొంది. 26/11 దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఇది కొంతైనా సాంత్వన చేకూరుస్తుందని ఆశాభావం వ్యక్తం చేసింది.– అమెరికా సహకారం: గతంలో ట్రంప్ ప్రకటనతహవూర్ రాణా అప్పగింత విషయంలో అమెరికా ప్రభుత్వం గత కొంతకాలంగా సానుకూలంగా స్పందిస్తోంది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్ కూడా రాణా అప్పగింతపై స్పష్టమైన ప్రకటన చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా మాట్లాడుతూ.. ముంబయి దాడుల్లో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్‌కు అప్పగిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ హామీ నెరవేరడం గమనార్హం.– తహవూర్ రాణా: 26/11 దాడుల్లో కీలక పాత్రపాకిస్థాన్‌కు చెందిన కెనడా జాతీయుడైన తహవూర్ రాణా 26/11 ముంబయి దాడుల ప్రధాన సూత్రధారుల్లో ఒకడు. లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థతో అతడికి సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలింది. ముంబయిలో దాడులు చేయడానికి ముందు రెక్కీ నిర్వహించిన డేవిడ్ కోల్‌మన్ హెడ్లీకి రాణా సహకరించాడని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం రాణా లాస్ ఏంజిల్స్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని తమకు అప్పగించాలని భారత్ చాలా కాలంగా ప్రయత్నిస్తోంది. – ఇండియా నిరంతర ప్రయత్నాలుతహవూర్ రాణాను భారత్‌కు అప్పగించాలని భారత ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రంగా ప్రయత్నిస్తోంది. రాణా తన అప్పగింతను సవాలు చేస్తూ పలు అమెరికా కోర్టులను ఆశ్రయించాడు. అయితే ప్రతిసారి అతడి ప్రయత్నాలు విఫలమయ్యాయి. చివరిగా అమెరికా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ కూడా తిరస్కరణకు గురికావడంతో భారత్‌కు అతడిని అప్పగించే ప్రక్రియకు ఎట్టకేలకు శుభం కార్డు పడింది.– 26/11 ముంబయి దాడులు: దేశం మరవలేని విషాదం2008 నవంబర్ 26న ముంబయిలో జరిగిన ఉగ్రదాడులు దేశ చరిత్రలో ఒక చీకటి రోజు. లష్కరే తోయిబాకు చెందిన పది మంది ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ముంబయిలోకి ప్రవేశించి మూడు రోజుల పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో దాడులు చేశారు. ఈ దాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోగా, 300 మందికి పైగా గాయపడ్డారు. ఛత్రపతి శివాజీ టెర్మినస్ రైల్వే స్టేషన్, తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్, ఒబెరాయ్ ట్రైడెంట్ హోటల్, లియోపోల్డ్ కేఫ్, కామా హాస్పిటల్, నారిమన్ హౌస్ వంటి ప్రాంతాల్లో ఉగ్రవాదులు విధ్వంసం సృష్టించారు. ఈ దాడులు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేశాయి.తహవూర్ రాణా అప్పగింతతో 26/11 దాడుల కేసులో న్యాయం జరిగే దిశగా ఒక ముఖ్యమైన అడుగు పడింది. రాణా భారతదేశానికి చేరుకున్న తర్వాత, అతడిపై ఇక్కడ చట్ట ప్రకారం విచారణ జరుగుతుంది. ఈ పరిణామం భవిష్యత్తులో ఉగ్రవాదులకు ఒక బలమైన సందేశాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. నేరానికి పాల్పడిన వారు ఎక్కడున్నా తప్పించుకోలేరని ఇది నిరూపిస్తుంది. దశాబ్దాల నిరీక్షణ తర్వాత తహవూర్ రాణా భారత్‌కు రావడం 26/11 బాధితుల కుటుంబాలకు కలిగిస్తుందని ఆశిద్దాం.

# షాకింగ్.. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యా తరఫున ఆ దేశ సైన్యం..

**రష్యా** :మూడు సంవత్సరాల రెండు నెలలు.. ఉక్రెయిన్ పై రష్యా యుద్ధం మొదలుపెట్టి.. ఈ టైమ్ లో ప్రపంచంలో ఎన్నో మార్పులు జరిగాయి. కానీ, ఈ యుద్ధం మాత్రం ఆగడం లేదు. కేవలం వారం రోజుల్లో ఉక్రెయిన్ ను ఓడిస్తామని రంగంలోకి దిగిన రష్యా ఇప్పటికీ కిందామీద అవుతోంది.కొన్నివేల మంది సైనికులను ఉక్రెయిన్ యుద్ధంలో పోగొట్టుకుంది రష్యా. లక్షల కోట్ల రూపాయిలను వ్యయం చేసింది. అయినా యుద్ధం ఇంకా ముగియరాలేదు. ఈలోగా డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడు కావడంతో పరిస్థితులు పూర్తిగా రష్యాకు అనుకూలంగా మారాయి.భారత్, ఉ.కొరియా...కాగా ఉక్రెయిన్ పై యుద్ధంలో తాము భారీగా సైనికులను నష్టపోవడం రష్యాకు తీవ్ర ఇబ్బందిగా మారింది. దీంతో ఇతర దేశాల నుంచి సైనికులను తీసుకుని యుద్ధ రంగంలోకి దింపుతోంది.భారత్ నుంచి ఉద్యోగాల పేరిట కొందరిని తీసుకెళ్లి యుద్ధంలో దింపడం.. వారు అక్కడ పనిచేయలేక తీవ్ర సంఘర్షణతో వీడియోలు పంపిన సంగతి తెలిసిందే. ఇదే సమయంలో రష్యా తరఫున ఉత్తర కొరియా సైనికులు కూడా పోరాడారు. తాజాగా మరో కీలక విషయం బయటకు వచ్చింది.ఉక్రెయిన్ పై రష్యా తరఫున



యుద్ధంలో చైనా సైనికులు కూడా పాల్గొంటున్నట్లు తేలింది. ఈ మేరకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఆరోపణలు చేశారు. తమ సైనికులు ఇద్దరు చైనా జాతీయలను అదుపులోకి తీసుకున్నారని తెలిపారు.డాన్ బాస్ లోని డొనెట్స్క్ ప్రాంతంలో రష్యా సైనికులతో తమ బలగాలు యుద్ధం చేస్తుండగా.. చైనీయులు పట్టుబడ్డట్లు పేర్కొన్నారు. చైనీయు తమవాళ్లు వీడియో తీశారని వెల్లడించారు. వారి పర్సనల్ డేటా, బ్యాంకు కార్డుతో సహా ఇతర పత్రాలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.పోరాడింది ఆరుగురు.. దొరికింది ఇద్దరు..డొనెట్స్క్ ప్రాంతంలో ఆరుగురు చైనీయులతో పోరాడామని, ఇద్దరు పట్టుబడ్డారని జెలెన్ స్కీ తెలిపారు. అంతేకాదు.. రష్యా సైన్యంలో చైనా వారు ఎందరు ఉన్నారో తమకు తెలుసని చెప్పారు. ఇదంతా చూస్తుంటే యుద్ధం మరింత కాలం కొనసాగించే ఉద్దేశం పుతిన్ లో ఉందని తెలుస్తోందన్నారు. శాంతిని కోరుకునే దేశాలన్నీ దీనిపై స్పందించాలని కోరారు.సొంతంగా వెళ్లారాభారతీయులు ఉద్యోగాల ఆశతో వెళ్లి రష్యా సైన్యంలో చిక్కుకున్నట్లే.. చైనావారూ యుద్ధ రంగంలో చిక్కుకున్నారని భావిస్తున్నట్లు ఉక్రెయిన్ భావిస్తోంది. దీనిపై చైనా స్పందించాని ఉక్రెయిన్ ప్రభుత్వం కోరుతోంది. తమ దేశీయులు ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొంటున్న విషయమై చైనా స్పందించలేదు. కానీ, అమెరికా మాత్రం నోరు విప్పింది. తాము కలవరపాటుకు గురయ్యామని, రష్యాకు చైనా మద్దతు ఉన్న సంగతి తేలిపోయిందని పేర్కొంది.గతంలో ఇరాన్ యుద్ధంలో రష్యాకు సాయం చేసింది. బెలారస్ కూడా సైన్యాన్ని పంపింది. భారత్, ఉత్తర కొరియా, చైనా ప్రజలూ ఆ యుద్ధంలో పాల్గొన్నారని తేలింది.


# సిట్ విచారణకు కసిరెడ్డి.. ఏం అడుగుతారు ఏం చెబుతాడు



**అమరావతి** :వైసీపీ నేత, మాజీ సీఎం జగన్ బంధువు రాజ్ కసిరెడ్డిని లిక్కర్ స్కాంలో సిట్ విచారించనుంది. సుప్రీంకోర్టు తీర్పుతో ఆయన బుధవారం ఎట్టి పరిస్థితుల్లోనూ సిట్ ఎదుట హాజరుకా వాల్సివుంది. దీంతో విచారణలో సిట్ ఏ ప్రశ్నలు అడగనుంది? రాజ్ కసిరెడ్డి ఏ సమాధానాలు చెబుతారనేది ఉత్కంఠ రేపుతోంది. గత ప్రభుత్వంలో లిక్కర్ పాలసీ ద్వారా సుమారు మూడు వేల కోట్ల రూపాయల కుంభకోణం జరిగిందని ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు అధికారుల ఇళ్లలో సోదాలు నిర్వహించిన సిట్ అధికారులు తొలిసారి ఓ వైసీపీ నేతను విచారించనున్నారు. దీంతో వైసీపీ శ్రేణుల్లో టెన్షన్ కనిపిస్తోందని అంటున్నారు.ఏపీ లిక్కర్ స్కాంలో బుధవారం కీలక పరిణామం జరగనుంది. ఈ కేసులో ప్రధానంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీ ఐటీ శాఖ మాజీ సలహాదారు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి అలియాస్ రాజ్ కసిరెడ్డిని సిట్ పోలీసులు విచారించనున్నారు. అయితే లిక్కర్ స్కాంలో కర్త, కర్మ, క్రియ అన్నీ రాజ్ కసిరెడ్డేనంటూ వైసీపీ మాజీ నేత వి.విజయసాయిరెడ్డి ఆరోపించినా, సిట్ అధికారులు మాత్రం ఆయనను సాక్షిగా విచారించేందుకు పిలిచారు. దీంతో రాజ్ కసిరెడ్డి విచారణలో ఏ ప్రశ్నలు వేస్తారు? అందుకు ఆయన ఎలాంటి సమాధానాలు చెబుతారనే ఆసక్తి పెరుగుతోంది.రాజ్ కసిరెడ్డిని విచారణకు రమ్మంటూ పోలీసులు మూడు నోటీసులు జారీ చేశారు. తొలి రెండు నోటీసులను లెక్కచేయని ఆయన తొలుత హైకోర్టును ఆ తర్వాత సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే రెండు చోట్లా ఆయనకు ఎదురుదెబ్బే తగలడంతో బుధవారం విచారణకు రావాల్సిన పరిస్థితి ఎదురైందని అంటున్నారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీ అధినేత జగన్ తో కలిసి పనిచేసిన రాజ్ కసిరెడ్డి, ఎన్నికల అనంతరం ఏపీ ఐటీ సలహాదారుగా నియమితులయ్యారు. అయితే ఆయన ఆ విధులు కన్నా, ప్రభుత్వ మద్యం కొనుగోలు, అమ్మకాలనే ఎక్కువ పర్యవే క్షించేవారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.మద్యం ఉత్పత్తి దా రుల నుంచి కమీషన్లు తీసుకోవడం, వాటిని వైసీపీ పెద్దలకు అం దజేయడంలో రాజ్ కసిరెడ్డి పాత్ర ఉందని పోలీసులకు విశ్వ సనీ య సమాచారం ఉందని చెబుతున్నారు. దీనికి మద్దతుగా వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కూడా రాజ్ కసిరెడ్డి మా తమే లిక్కర్ స్కాం కర్త, కర్మ, క్రియ అంటూ వ్యాఖ్యానించడం సం చల నం రేపింది. దీంతో ఈ రోజు విచారణ హైటెన్షన్ పుట్టిస్తోంది.

# మరో సంచలనం :పనామా కాలువను స్వాధీనానికి రెడీ అవుతున్న అమెరికా

**అమెరికా:**పనామా కాలువపై అమెరికా తన పట్టును తిరిగి సాధించేందుకు సిద్ధమవుతోందా? అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ చేసిన తాజా వ్యాఖ్యలు ఈ దిశగా సూచనలు ఇస్తున్నాయి. పనామా కాలువను కచ్చితంగా స్వాధీనం చేసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా, ఈ కీలకమైన జలమార్గంపై చైనా యొక్క పెరుగుతున్న ప్రభావాన్ని నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.మధ్య అమెరికా పర్యటనలో ఉన్న హెగ్సెత్, పనామా అధ్యక్షుడు జోస్ రౌల్ ములినోతో రహస్యంగా సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంచలన ప్రకటన చేశారు. “పనామా–అమెరికా కలిసి పనామా కాలువపై చైనా ప్రభావాన్ని తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. చైనా ఈ కాలువను నిర్మించలేదు, నిర్వహించదు. పనామా నాయకత్వంలోనే ఈ కాలువను సురక్షితంగా ఉంచుతాం. అన్ని దేశాలకు అందుబాటులో ఉండేలా చూస్తాం,” అని హెగ్సెత్ అన్నారు.ఈ సందర్భంగా పనామా భద్రతా దళాలకు అమెరికా తన సైనిక సహకారాన్ని మరింతగా పెంచుతుందని హెగ్సెత్ తెలిపారు. చైనా నుండి పొంచి ఉన్న ముప్పును తమ ప్రభుత్వం పూర్తిగా అర్థం చేసుకుందని ఆయన అన్నారు. కాలువ యొక్క భద్రతా సమస్యలను పరిష్కరించడంలో పనామా తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రశంసించారు.ఇటీవల అమెరికా హాంగ్‌కాంగ్‌కు చెందిన ఒక సంస్థతో ఒక ముఖ్యమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో అమెరికా కూడా భాగస్వామిగా ఉంటుంది. దీని ద్వారా



పనామా కాలువకు ఇరువైపులా ఉన్న ఓడరేవుల్లో ఒకదానిపై అమెరికాకు నియంత్రణ లభిస్తుంది. అయితే, ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా వ్యతిరేకించింది.చారిత్రకంగా చూస్తే, పనామా కాలువను 1914లో అమెరికా నిర్మించింది. ఆ తరువాత, ఇరు దేశాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం 1999 డిసెంబర్‌లో దీనిని పనామాకు అప్పగించింది. అయితే, అమెరికా వాణిజ్య – నావికాదళ నౌకల నుండి పనామా అధిక మొత్తంలో రుసుము వసూలు చేస్తోందని అప్పటి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ రుసుములను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే కాలువను తిరిగి స్వాధీనం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలు ఇరు దేశాల మధ్య కొంత వివాదానికి దారితీశాయి. ట్రంప్ ప్రమాణ స్వీకారం చేసే సమయంలో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించారు.అయితే, పనామా అధ్యక్షుడు ములినో ట్రంప్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.

# కేసీఆర్ ది సాగు భాష.. రేవంత్ రెడ్డిది చావు భాష





**- కేసీఆర్ తెలంగాణను నిలబెట్టిండు, రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు - ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది - రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..- ఈనెల 27న బీఆర్ఎస్ పార్టీ వరంగల్ సభను విజయవంతం చేయండి - మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

**పటాన్ చెరు :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ది సాగు భాష అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది చావు భాష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. బుధవారం భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్ రెడ్డి మొక్కులో భాగంగా ఆదర్శ్ రెడ్డికి బీఆర్ఎస్ పార్టీ తరపున పటాన్ చెరు నియోజకవర్గం కో ఆర్డినేటర్ గా నియమించిన సందర్భంగా బీరంగూడ స్వగృహం నుండి రుద్రారం గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయం వరకు బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులతో కలిసి పాదయాత్ర చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు, సింధు ఆదర్శ్ రెడ్డిలతో కలిసి సిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదల స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ... ఈరోజు రాష్ట్రమంతా కేసీఆర్ వైపు చూస్తున్నదని అన్నారు. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయిందని చెప్పారు. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయిందని అన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా అని ప్రశ్నించారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారని తెలిపారు. జీవో 58, 59 కింద ఇదే పటాన్ చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశామని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చినాక 58, 59 జీవో బందు పెట్టిండు, పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదని అన్నారు. రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది 31 వేల కోట్లు, ఇచ్చింది 15, 16 వేల కోట్లు కూడా లేదన్నారు. వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండని అన్నారు. 50% రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలేదన్నారు. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారని తెలిపారు. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేమన్నారు. కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడని అన్నారు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు, నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కులగొడుతున్నారని, ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారని చెప్పారు. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా, చంపుతా, తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది అన్నారు. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయిందని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటాడు అంట, ఇదేమి రాజ్యం, తోక కుక్క నాడిస్తున్నదా, కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదన్నారు. హైడ్రా హైడ్రా అని ఆర్నెల్లు ఉరికిండు, ఎల్లంకలపడ్డాడు అన్నారు. పటాన్ చెరు ఇండస్ట్రియల్ ఏరియాలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే ఇచ్చేదాన్ని, కేసీఆర్ వచ్చాక పవర్ హాలిడేలు ఎత్తేసి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చామన్నారు. దేశానికి నెంబర్ వన్ గా తెలంగాణ తీర్చిదిద్దింది కేసీఆర్ అన్నారు. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. పార్టీ కొరకు కష్టపడిన నాయకులకు తగిన గుర్తింపు, గౌరవం లభించే విధంగా ఆ బాధ్యత నేను తీసుకుంటాను, కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుందని తెలిపారు. ఏప్రిల్ 27 వరంగల్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, పటాన్ చెరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు కదిలి రావాలని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కొరకు నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు అందరూ కలిసి పని చేయాలని మాజీ మంత్రి సూచించారు. ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో పటాన్ చెరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గా నియమించినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి ప్రతిపక్ష నాయకులు మధుసూదన చారి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెన్నవరం రాజేశ్వర్ రెడ్డి, మల్లేపల్లి సోమిరెడ్డి, కొలన్ బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, శ్రీధర్ చారి, పృథ్వీరాజ్, జగన్నాథ్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# హావేలి ఘనపూర్ మండలములో చిరుత పులి సంచారం





**మెదక్ ఏప్రిల్ 9**
హావేలి ఘనపూర్ మండలంలోని బ్యాతుల్ తిమ్మాయిపల్లి గ్రామ మధ్యలో గుట్ట క్రింద వున్న బుధవారం వేకువజామున పశువులకొట్టములో వున్న లేగదూడపై దాడి చేసింది. పశువుల కొట్టం రాజయ్యదిని ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ సయ్యద్ అసుర్క్ మీడియాకు తెలిపారు. రెండు గ్రామాలలో చిరుత సంచరిస్తున్నట్లు గమనించమని చెప్పారు పశువుల గొర్ల మేకల కాపరులు అప్రమత్తంగా ఉం డాలని సూచించారు. గ్రామస్తులు గుంపులు గుంపులుగా ఉండాలని చెప్పారు వ్యవసాయ పనులకు గుంపులుగా వెళ్లాలని చెప్పారు. ఫారెస్ట్ లోసీసీ కెమెరాలని ఘావుందనితెలియజేశారు.

## జిల్లా కేంద్ర ములో అన్ని సదుపాయాలతో ప్రవేట్ హాస్పిటల్స్ ఏర్పాటు కావడం శుభ సూచకమని ప్రజల ఆరోగ్యంపై ప్రవేట్ హాస్పిటల్స్ మెరుగైన చికిత్స ఇవ్వాలని మెదక్ ఎమ్మెల్యేమైనంపల్లి రోహిత్ అన్నారు.

**మెదక్ ఏప్రిల్ 9** బుధవారం రోజున మెదక్ పట్టణ ములోని నూతన శ్రీ బాలాజీ హాస్పిటల్ రిబ్బన్ కాట్ చేసి ప్రారంభించరు. డాక్టర్ కిరణ్ ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అనంతరం నూతన ల్యాబ్ ను కూడా ఎమ్మెల్యే రోహిత్ రావు అడిషనల్ కలెక్టర్ నగేష్ ప్రారంభించరు. ఈ కార్యక్రమంలో కాంగ్రెసు పార్టీ నాయకులు కిసాన్ సెల్ అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మెడి మధుసూదన్ రావు దుర్గ ప్రసాద్ గోవిండ్ నాయక్ మాజీ జడ్పీటీసీ సభ్యులు మల్లప్ప దుర్గా గౌడ్ పలువురు రాజకీయ నేతలు హాస్పిటల్ యాజమాన్యం తో సిబ్బంది పాల్గొన్నారు.




## బూరుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ

**మెదక్ జిల్లా :** హవేలీ ఘనపూర్ మండలం ఏప్రిల్ 9 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి బూరుగుపల్లి గ్రామంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు లక్కర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజానీకానికి రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమానికి ప్రజలు మద్దతు తెలుపు తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే అభివృద్ధి అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు మంజుల సిద్ధగిరి గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మరికల్ వెంకటి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్యాల శ్రీనివాస్, సిద్ధగిరి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ రాములు, వెంకట రాములు, కప్పల భాస్కర్, కృష్ణ, అరవింద్, టిల్లు, కిష్టయ్య, రాజరత్నం, భూపతి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 27వ తేదీన వరంగల్

**ఎల్కతుర్తి వద్ద జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు**

**మెదక్ ఏప్రిల్ 9 :** మెదక్ జిల్లా కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో యం. పద్మ దేవేందర్ రెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల. మల్లికార్జున్ గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి.కృష్ణారెడ్డి పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, నాయకులతో కలిసి గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2001 సంవత్సరంలో గులాబీ పార్టీ జెండా పట్టి 14 సంవత్సరాలు పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి దేశంలోనే తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. ఏప్రిల్ 27వ తేదీన



ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి వరంగల్ భారీ బహిరంగ సభకు పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు బయలుదేరాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్లో జరిగే భారీ బహిరంగ సభకు పార్టీ తరపున వాహనాలు ఏర్పాటు చేస్తామన్న కార్యకర్తలు వద్దన్నారని వారే స్వయంగా తామే వాహనాలు ఏర్పాటు చేసుకొని వరంగల్‌బి ఎల్కతుర్తి లో జరిగే బహిరంగ సభకు హాజరు అవుతామని కార్యకర్తలు చెప్తా ఉన్నారని తెలిపారు. వరంగల్ ఎలుకతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభ విజయవంతం చేయడానికి పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ తాజా మాజీ ఉపాధ్యక్షురాలు ఎం లావణ్య రెడ్డి , మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజ గౌడ్,పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ జయరాజ్, పట్టణ కొ కన్వీనర్ జుబేర్ అహ్మద్,మెదక్ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, నాయకులు కిష్టయ్య, మేకల సాయిలు, నిజ్జని. లింగం,చెన్న గౌడ్, శ్రీహరి,రామచంద్ర రెడ్డి, సతీష్ రావు, సాప. సాయిలు,యాదగిరి, సుబ్బారావు,శ్రీనివాస్,రాజు,రంజిత్ చంద్ పాషా, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# దేశీయంగా సంస్కరణలకు ఇదే సమయం

**ట్రంప్–చైనా సుంకాల నేపత్యంలోజాగ్రత్తగా ఉండాలి**
**పెట్టుబడులు ఆకర్శంచేలా వ్యవహరించాలి**
**మాజీ ఆర్‌బిఐ గవర్నర్ రఘురామ రాజన్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** ప్రస్తుతం అమెరికా–చైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని ప్రముఖ ఆర్థికవేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడినప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధి పొందుతుందన్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలని అన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా .. టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి.. వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సిన అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. ఈ పరిస్థితులను అవకాశాలుగా భావించి భారత్ నిర్ణయం తీసుకోవాలన్నారు. పెట్టుబడులను ఆకర్షించేలా దేశీయంగా సంస్కరణలను చేపట్టాలని చెప్పారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు– ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు. బీజింగ్‌తో న్యూదిల్లీ వాణిజ్య లోటు– ఉన్నా.. బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి.. ఫెడ్ వడ్డీరేట్లు– తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో.. సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే.. అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టు–బడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతోపాటు–.. పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.భారత్‌కు సేవారంగ ఎగుమతులకు మాత్రం టారిఫ్‌ల సెగ తాకలేదని చెప్పాలని రాజన్ వివరించారు. ఇటీ–వల కాలంలో దేశంలో సేవారంగ ఎగుమతులు తయారీ రంగాన్ని దాటేశాయన్నారు. ఇక అమెరికా టారిఫ్‌లు భారత్‌లో ద్రవ్యోల్బణ నియంత్రణకు కూడా ఉపయోగపడే అవకాశాలున్నాయని చెప్పారు. భారత ఎగుమతులు తూర్పు ఆసియా వంటి మార్కెట్ల వైపు చూస్తాయని.. అదే సమయంలో దేశీయ మార్కెట్లు– కూడా వాటిని ఆకర్షిస్తాయని చెప్పారు. ఇక చైనా ఉత్పత్తులకు అమెరికాలో ప్రవేశం కష్టం కావడంతో.. భారత్ వైపు మళ్లే అవకాశం ఉన్నట్లు– వెల్లడించారు. ఇక టారిఫ్‌లు ఇలానే కొనసాగితే మాత్రం ప్రపంచంలో ఆర్థిక మాంద్యం ఏర్పడే ప్రమాదం ఉందని రాజన్ అంచనా వేశారు.

# బెట్టింగ్ మరియు ఆన్లైన్ గేమింగ్ లకు అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు.

**బెట్టింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**
**జిల్లా ఎస్పీడి. ఉదయ్ కుమార్ రెడ్డి**

**మెదక్ ఏప్రిల్ 9** జిల్లాలో ఎవరైన క్రికెట్, మరే ఇతర బెట్టింగ్‌లకు పాల్పడిన ప్రోత్సహించిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో యువత అధికంగా క్రికెట్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి వారి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకోవడమే కాకుండా అప్పుల పాల్కె ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రపంచ వ్యాప్తంగా సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి సాధించడంతో ప్రతి ఒక్కరికి ఇంటర్‌నెట్ అందుబాటులోకి రావడంతో పాటు, సోషల్ మీడియా సైతం యువతకు మరింత చేరువ అయింది. తద్వారా మోసగాళ్ళ మోసపూరితమైన ప్రకటనలు, సందేశాలకు యువత ఆకర్షితుల్కె సులభంగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంగా



ఆన్‌ల్కెన్ బెట్టింగ్ యాప్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ పాటు, ఇతరత్రా బెట్టింగ్‌ల వైపు యువత తొంగిచూడమే కాకుండా ఇంటి సభ్యులకు తెలియకుండా వీటిల్లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా పూర్తిగా నష్టపోవడంతో పాటు కొన్ని సందర్భాల్లో యువత బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఈ బెట్టింగ్ భూతాన్ని కట్టడి చేయాల్సిన బాధ్యత మనందరిపై వుందని. ముఖ్యంగా ప్రస్తుతం దేశంలో ఐపియల్ సిజన్ ప్రారంభం అయింది. ఇది దృష్టిలో వుంచుకోని తల్లిదండ్రులు సైతం తమ పిల్లలపై నిఘా పెట్టాలని, ముఖ్యంగా వారు క్రికెట్ మ్యాచ్‌లు ప్రసారం అయ్యే సమయాల్లో వారి ప్రవర్తతో పాటు, వారు సెల్‌ఫోన్లలో మాట్లాడే సంభాషణపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఉండాలని సూచించారు.జిల్లా పరిధిలో బెట్టింగ్‌లను కట్టడి చేసేందుకు గాను పెద్దఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని, ఇందుకోసం ప్రస్తుతం పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోవడంతో పాటు, టాస్క్‌ఫోర్స్‌తో పాటు ఇతర ప్రత్యేక బృందాలను వినియోగించుకొవడం జరుగుతోందని తెలిపారు.జిల్లాలో ఎవరైన బెట్టింగ్‌లను పాల్పడిన, పోత్సహించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని ఎవరైన బెట్టింగ్‌లకు పాల్పడినట్లుగా సమాచారం అందితే తక్షణమే స్థానిక పోలీసులకుగాని లేదా డయల్ 100కు జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 సమాచారం అందించాలని సూచించారు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# ట్రంప్ నిర్ణయాలతో మార్కెట్లపై ప్రభావం

**ట్రంప్ సుంకాలపై చైనా ఎదురుదాడి - ప్రతీకార సుంకాలతో బదులు తీర్చుకున్న డ్రాగన్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్9:** అగ్రరాజ్యం అమెరికా, డ్రాగన్ దేశం చైనా మధ్య టారిఫ్ వార్ మరింత ముదిరింది. ఈ వ్యవహారం ఆసియా మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో మార్కెట్లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ట్రంప్ సుంకాల నిర్ణయంతో లక్షల కోట్లు మదుపురుల పెట్టబడి ఆవిరవుతోంది. దేశంలో వ్యతిరేకత వస్తున్నా..అనేక దేశాలు హెచ్చరిస్తున్నా ట్రంప్ మూర్ఖంగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలో ట్రంప్ బెరింపులను చైనా కూడా పట్టించుకోవడం లేదు. అమెరికా ఇటీవల ప్రతీకార సుంకాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సుంకాలపై చైనా గట్టిగానే బదులిచ్చింది. డ్రాగన్ దేశం సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించింది. అయితే, సుంకాలను వెనక్కి తీసుకోవాలని.. లేకపోతే మరింత సుంకాలను ప్రకటించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. చైనా వెనక్కి తగ్గకపోవడంతో ట్రంప్ అన్నంత పని చేశారు. చైనా వస్తువులపై భారీగా సుంకాలను ప్రకటించారు. తాజా సుంకాలతో 104శాతానికి సుంకాలు చేరాయి. కొత్తగా ప్రకటించిన సుంకాలు వెంటనే అమలులోకి వస్తాయని వైట్‌హౌస్ వెల్లడించింది. ఏప్రిల్ 2న అమెరికా చైనాపై 34శాతం సుంకాలను విధించింది. దీనికి స్పందనగా డ్రాగన్ దేశం సైతం అగ్రరాజ్యంపై 34శాతం సుంకాలు విధించింది. చైనా కొత్తగా ప్రకటించిన 34శాతం సుంకాలను ఉపసంహరించుకోకపోతే 50శాతం అదనంగా సుంకాలను ప్రకటిస్తామని ట్రంప్ హెచ్చరించారు. ఏప్రిల్ 9 నుంచి అమలులోకి వస్తాయని.. దాంతో పాటు చైనాతో అన్ని చర్చలు సైతం రద్దు చేస్తామని స్పష్టంచేశారు. దీనికి అమెరికా ప్రతీకార సుంకాలు ఏకపక్షమని.. రెచ్చగొట్టడమేనంటూ చైనా స్పందించింది. తాము సైతం ప్రతీకార సుంకాలను ప్రకటించామని.. భవిష్యత్‌లోనూ మరిన్ని సుంకాలు పెంచుతామని ఘాటు–గా బదులిచ్చింది. సార్వభౌమాధికారం, భద్రతా, అభివృద్ధి తదితర ప్రయోజనాలు కాపాడు కునేందుకు ప్రతీకార చర్యలు తీసుకుంటామని చైనా వాణిజ్యమంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా.. ఏప్రిల్ 2న ట్రంప్ భారత్‌పై 26శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# రూ.4 లక్షల ఎల్ఓసి అంద జేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు :** ఆపత్కాల సమయంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోంద ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపా ల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన హంసమ్మ గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధపడుతు న్నారు. మెరుగైన వైద్యం కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపా ల్ రెడ్డి ద్వారా సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు మంజూరైన 4 లక్షల రూపాయల విలువైన ఎల్ఓసినీ ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జీఎంఆర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ జెడ్పిటిసి బాల్ రెడ్డి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## సముద్ర తరంగాల అస్థిరతలపై అధ్యయనం

**- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పరిశోధనాంశాలను వెల్లడించిన బ్రిటన్ నిపుణుడు డాక్టర్ అనిర్బన్ గుహ**



**పటాన్ చెరు :** సముద్ర తరంగాల అస్థిరతలపై చేసిన పరిశోధన, అధ్యయనాం శాలను బ్రిటల్ డండీ విశ్వవిద్యాలయంలో పర్యావరణ ద్రవ మెకానిక్స్ లో సీనియర్ అధ్యా పకుడు డాక్టర్ అనిర్బన్ గుహ వెల్లడించారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని గణిత శాస్త్ర విభా గం ఆధ్వర్యంలో 'సముద్ర తరంగాల అస్థిర తల'పై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. సముద్ర పొరలలో పదునైన సాంద్రత పొరలు, వాటి సుదూర అనువర్తనాల లోతైన అన్వేషణను సదస్యులతో పంచుకున్నారు. ప్రప ంచ సముద్ర నమూనాలను మెరుగుపరచడ ంలో, వాతావరణ అంచనాలను మెరుగుపరచ డంలో, జలాంతర్గామి నావిగేషన్, ఆఫ్ షోర్ నిర్మాణాల కోసం వేవ్ లోడింగ్ విశ్లేషణలో వాటి ఔచిత్యాన్ని ఆయన నొక్కి చెప్పారు. డాక్టర్ గుహ క్లాసికల్ లీనియర్ స్టెబిలిటీ సిద్ధాంతాన్ని విమర్శ నాత్మకంగా పరిశీలించారు. సాంప్రదాయ సాధ నాలు కొన్ని సందర్భాలలో ఎందుకు లోపభూ యిష్టంగా ఉండవచ్చో ఆయన వివరించారు. ప్రవాహం ప్రారంభంలో కొన్ని పరిస్థితులలో స్థిరంగా కనిపించినప్పటికీ, అది ఘాతాంక పెరుగుదల ద్వారా అస్థిరతలోకి మారగలదని డాక్టర్ గుహ పేర్కొన్నారు. అయితే దీనిని ఇప్పు డు మెరుగైన ఖచ్చితత్వంతో అంచనా వేయవచ్చ న్నారు. తరంగ-ఆధారిత అస్థిరతలు ఎక్కువగా అభివృద్ధి చెందే అవకాశం ఉన్న క్లిష్టమైన పొడ వు ప్రమాణాలను గుర్తించడంలో ఆయన పరిశో ధన కొత్త అంతర్దృష్టులను అందిస్తోంది. తొలుత, ప్రొఫెసర్ బీ.ఎం.నాయుడు అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, ఇతర అధ్యాపకులతో కలిసి డాక్టర్ గుహను దుశ్శాలువ, సత్కరించారు. కాగా, ఈ అతిథ్య ఉపన్యాస కార్యక్రమాన్ని డాక్టర్ లిమా బిశ్వాస్, డాక్టర్ వి.కామేశ్వర శ్రీధర్ సమన్వయం చేశారు. ఈ ఉపన్యాసం అధ్యాపకులను ద్రవ డైనమిక్స్, పర్యావరణ శాస్త్రం లోఅత్యాధునికపరిశోధనలకుపురిగొలిపింది.

# దేశీయంగా ఆక్వా మార్కెట్ పెంచాలి

## ప్రతీకార సుంకాలను అవకాశంగా తీసుకోవాలి
## దేశీయంగా వాడకం పెంచేలా చర్యలు చేపట్టాలి

**ఏలూరు,ఏప్రిల్9:** మన దేశ ఆక్వా ఎగుమతులపై అమెరికా 26 శాతం సుంకం విధించడంతో రొయ్యల సాగు రైతులు బేజారవుతున్న వేళ,చంద్రబాబు ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.రొయ్యలను దేశంలోని మార్కెట్లకు ఎగుమతి చేసి, నష్టాలను పూడ్చుకునేలా ఆక్వా రైతులకు తోడ్పాటు ఇవ్వాలి. దీంతో మాంసం ప్రియులకు రొయ్యలు అందుబాటులోకి వచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఈ సంక్షోభాన్ని వ్యాపార అవసరంగా మార్చుకోగలిగితే మంచిది. ట్రంప్ టారిఫ్‌లతో మన ఆక్వా రంగం కుదేలవుతున్న వేళ దేశీయంగా మార్కెట్‌ను పెంచితే మంచిది. దేశంలో 60శాతం మంది మాంసం ప్రియులకు రొయ్యలు దక్కడం లేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం భరోసా ధర కల్పించి రైతులకు ఊరట కల్పించేలా చర్యలు తీసుకోవాలి.సవాలక్ష సమస్యతో సతమతమవుతున్న ఆక్వా రైతులకు అమెరికా విధించిన 26 శాతం సుంకం కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇప్పటికే ఆక్వా రైతులు సమావేశాలు ఏర్పాటు- చేసుకుని ఒక నిర్ణయానికి వచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకటి, రెండు రోజుల్లో స్పందించి తమ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోకపోతే మూకుమ్మడిగా క్రాప్‌హాలిడే ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరిస్తున్నారు. అయితేఇం÷-దుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించాలి. వంద కౌంట్‌ను రూ.220కు కొనుగోలు చేయాలని ఎగుమతి వ్యాపారులకు చంద్రబాబు సూచించారు. అయితే, ఈ ధర తమకు గిట్టుబాటు- కాదని రైతులు అంటున్నారు. మిర్చి రైతుల పరిస్థితి మాదిరిగానే తమ పరిస్థితీ మారనుందని, భవిష్యత్తులో ఈ ధర పెరగకపోగా తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులు, విద్యుత్ కోతలను అధిగమించి రైతులు ఈ ఏడాది రొయ్యలను సాగు చేశారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో రొయ్యలకు మంచి ధర లభించింది. 30 కౌంట్‌కు రూ.610 చొప్పన అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ ఏర్పడింది. అదే సమయంలో 100 కౌంట్ ధర రూ.260 నుంచి రూ.270 వరకూ పలికింది. దీంతో, వేసవిలో కూడా లాభాల పంట పండిస్తుందనే ఆశతో మార్చిలో రైతులు ఉత్సాహంగా సాగు ప్రారంభించారు. అయితే, అమెరికా ప్రతీకార సుంకం ప్రభావం ఆక్వా రంగంపై తీవ్రంగా పడింది. రొయ్యల ధరలు ఒక్కసారిగా పతనమయ్యాయి. 100 కౌంట్ రూ.200కు పడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ధరపై రైతులు పెదవి విరుస్తున్నారు. కౌంట్ ఒక్కంటికీ రూ.20 నష్టం ప్రస్తుతం వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పెద్ద రైతుల వద్ద రూ.10 వ్యత్యాసంలో ఆ ధరకు కొనుగోలు చేస్తున్నారు, చిన్న రైతులను దళారులు నిలువు దోపిడీ చేస్తున్నారు. ప్రభుత్వ మద్దతు ధరకు రూ.20 నుంచి రూ.30 వరకూ కోత విధిస్తున్నారు. చెరువు నుంచి పట్టిన తర్వాత నిల్వ చేసుకునే అవకాశాలు లేకపోవడంతో తెగనమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా వైఖరిలో మార్పులేకపోతే భవిష్యత్తులో ధర మరింత తగ్గిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం 50 కౌంట్ రూ.320కు మించడంలేదు. 80 కౌంట్ రూ.240 మాత్రమే ఉంది. అత్యధిక మంది రైతుల వద్ద 100 కౌంట్ పంట ఉంది. ఎకరా విస్తీర్ణంలో రొయ్యల సాగుకు రూ.90 వేల నుంచి రూ.1.25 లక్షలకు వరకూ పెట్టుబడి అవుతోంది. ఎకరాకు 3 నుంచి 4 టన్నుల దిగుబడి వస్తుంది. పంట బాగా ఉంటే ఒక్కోసారి 5 టన్నుల వరకూ కూడా వచ్చే అవకాశం ఉంది. .ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన ధరకు ఎకరాకు రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకూ నష్టం వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 1.10 లక్షలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 80 వేల ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది.

# ఏకాత్మత మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుంది.

**దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి.**

**జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పల్లి శ్రీనివాస్ గౌడ్.**



**కరీంనగర్** ఏకాత్మత మానవత వాదం, అంత్యోదయ స్ఫూర్తితో బిజెపి కొనసాగుతుందని, దేశంలో ఏ పార్టీకి లేని విధానం, సిద్ధాంతం బిజెపికే ఉన్నాయని, ఆ పార్టీ అనుసరించిన విధానాలు మార్గాలతోనే ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన నెంబర్ వన్ పార్టీగా భారతీయ జనతా పార్టీ అవతరించిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున గంగాధర బిజెపి క్రియాశీలక సభ్యుల సమావేశం మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ హితం కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ మాత్రమేనన్నారు. ఏకాత్మత మానవతావాదం , అంత్యోదయ భావనతో ప్రేరణ పొందిన బిజెపి, ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లోని సంకీర్ణ ప్రభుత్వాలతో కలిసి అంత్యోదయ మార్గంలో నిరంతరం ముందు కొనసాగుతుందన్నారు. చిట్ట చివరి పేదల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా అంత్యోదయ విధానం తో ఏకత్మత మానవతావాదం ఆచరణగా , జాతీయ వాదమే సిద్ధాంతంగా కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి యే అన్నారు. 44 ఏళ్ల కటోర సినిమా పోరాటం త్యాగాలతో పార్టీ స్థాయికి ఎదిగిందని, ఈ స్థాయికి పార్టీని తీసుకురావడానికి ఎంతోమంది మహానుభావులు విశేష కృషి చేశారని, వారు పార్టీకి చేసిన సేవలు మరువలేనివన్నారు. సబ్ కా సాత్ , సబ్ కా వికాస్ ధ్యేయంగా పనిచేస్తున్న మోడీ ప్రభుత్వ పాలనపై దేశవ్యాప్తంగా ఉన్న ప్రజలందరికీ ఎంతో విశ్వాసం ఉందని, అందుకే వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వాలు , ఆరు రాష్ట్రాల్లో భాగస్వామ్య పక్షాలతో కలిపి (ఎన్ డి ఏ) ప్రభుత్వాలు కొనసాగుతున్నాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు... ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు కోల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీపతి చంద్రశేఖర్, ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సదల భాస్కర్, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు సుద్దాల రవీందర్ రెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ ఆకుల మనోహర్, మండల ప్రధాన కార్యదర్శి రెండ్ల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బొమ్మ కంట రాజిరెడ్డి, ఒడ్నాల రాజు, ఎస్సీ మోర్ష మండల అధ్యక్షులు తాళ్ల రాజశేఖర్, మండల అధికార ప్రతినిధి సరువు శ్రీనివాస్, దాసరి ఆంజనేయులు, రేగుల భార్గవ్, పెద్దపెల్లి కొమురయ్య, భయం మండల అధ్యక్షులు దెయ్యాల ప్రణయ్, ఉపాధ్యక్షులు అనిల్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, నరసింహారెడ్డి, కోళ్ల శ్రీనివాస్, విజయేందర్ రెడ్డి, కట్ల శ్రీను, మహేష్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.....

# నిఫా, దుర్గా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్





**కరీంనగర్** సంవేదన టు అంతర్జాతీయ రక్తదాన మహోత్సవంలో భాగంగా నిఫా , దుర్గ యూత్ అసోసియేషన్ రేకుర్తి కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున కరీంనగర్ ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ ను చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా నీఫా అధ్యక్షులు గోల్లెతిరుపతి , ఫౌండర్ ప్రెసిడెంట్ దుర్గా యూత్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన ఈ మెగా బ్లడ్ డొనేషన్ ప్రోగ్రామ్ కి రాష్ట్ర నిఫా అధ్యక్షులు కన్నవేణి యాదవ్ రాజు ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న 40 మంది యువకులను ప్రశంసించి, వారికి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వల్ల ఆపదలు ఉన్నటువంటి వ్యక్తులను ఆదుకోవడానికి ఎంతో దోహదపడతాయన్నారు. యువత తమ వంతు సామాజిక బాధ్యతగా ఈ రక్తదాన శిబిరంలో స్వయంగా పాల్గొనడం హర్షించదగ్గ విషయమన్నారు. నీఫా కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొల్లె తిరుపతి మాట్లాడుతూ నిస్వార్థంతో ఎప్పుడైతే యువత ముందుకు వచ్చి ఈ సమాజాన్ని ఆదుకోవాలని ఆలోచన చేస్తుందో అప్పుడు సమాజం ఎంతోబాగుపడుతుందన్నారు. సమాజానికి చేయతనివ్వడానికి యువత ఎప్పుడు ముందుండాలన్నారు. యువత సమాజానికి చేసే సేవ ఎప్పుడు వృధా కాదని , మంచి పనులు ఎప్పుడూ కూడా యువత చేయడానికి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఫ్రీడమ్ ఫైటర్స్ రాజ్ గురు, భగత్ సింగ్ ,సుఖదేవుల యొక్క ఆనాటి స్వాతంత్ర సంగ్రామ స్ఫూర్తిని త్యాగాలను యువత గుర్తుంచుకోవాలన్నారు.. నీఫా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కరీంనగర్ ఒకటవ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ ఈ సందర్భంగా యువతకు ప్రేరణ కల్పించే అంశాలపైవిలువైనసందేశాన్ని తెలియజేశారు. ఇట్టి మెగా బ్లడ్ డొనేషన్ పాల్గొన్నక్యాంపులో పాల్గొన్న యువతకు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ కన్వీనర్ వెంకటేశ్వరరావు ప్రభుత్వం తరపున అందించే సర్టిఫికెట్ ను ప్రధానం చేశారు. ఇట్టి ప్రోగ్రాంలో నిఫా, దుర్గ యూత్ అసోసియేషన్ అసోసియేషన్ ప్రతినిధులు గోల్లే రాజశేఖర్, గొల్లె అరుణ్, దుర్గా యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గడల వెంకటేష్, ప్రధాన కార్యదర్శి దుర్గం శేఖర్,గోల్లె ప్రవీణ్ ,దుర్గం శ్యామ్ బండారి వంశీ ,ఎం కుమార్ఐలయ్య,యూత్సభ్యులు,ఎన్వైసీ వాలంటీర్లు పాల్గొన్నారు

# పోరండ్ల రాజేశం కవిత్వంలో సామాజికత, మానవీయతలు!



పోరండ్ల రాసిన రెండు పుస్తకాల ఆవిష్కరణలు!



**కరీంనగర్, ఏప్రిల్ 9:** యువకవి, తెలుగు అధ్యాపకులు పోరండ్ల రాజేశం కవిత్వంలో సామాజిక , మానవీయతలు విలువలు నిండుగా ఉన్నాయని, అలతి అలతి పదాలతో అనల్ప భావాలతో సామాజిక స్పృహతో చక్కటి కవితలు రాశారని ప్రముఖ విద్యావేత్త, ఎస్. ఆర్. డిజి. విద్యాలయం ప్రిన్సిపల్ కె. రాజిరెడ్డి, ప్రముఖ జాతీయ చిత్రకారులు అబ్దుల్ మన్నాన్ లు అన్నారు. యువకవి పోరండ్ల రాజేశం రాసిన భావతరంగాలు కవిత్వాన్ని అబ్దుల్ ,మన్నాన్ ఆవిష్కరించగా, ఆంగ్లంలో రాసిన పెరల్ ఆఫ విస్ డం కవిత్వాన్ని రాజిరెడ్డి గారు బుధవారం మధ్యాహ్నం జరిగిన సాహిత్య సభలో ఆవిష్కరించారు. నగరంలోని శరత్ సాహితీ కళాస్రవంతి, విద్యాలయం సౌజన్యంతో ఈ రెండు పుస్తకాల అవిష్కరణోత్సవాలు జ్యోతినగర్ లోని ఎస్. ఆర్. డిజీ విద్యాలయం సమావేశ మందిరంలో జరిగాయి. ప్రముఖ సాహితీ వేత్త, కీర్తి పురస్కార గ్రహీత, శరత్ సాహితీ కళాస్రవంతి అధ్యక్షుడు డా. సబ్బని లక్ష్మీనారాయణ ఈ రెండు పుస్తకాలకు ముందు మాటలు రాస్తూ, జీవన విలువలు, మానవతా విలువలు, పల్లె అందాలు, నగర జీవన విశేషాలు, తన చుట్టూ ఉన్న పరిసరాలు, పండుగలు, కష్ట సుఖాలపై యువకవి పోరండ్ల రాజేశం అల్లిన కవితల్లో అబివ్యక్తి, చక్కటి భాషాపాటవం సంతరించుకొన్నాయని ప్రశంసించారు. శరత్ సాహితీ కళాస్రవంతి ప్రధాన కార్యదర్శి సంకేపల్లి నాగేంద్రశర్మ సభకు అధ్యక్షత వహిస్తూ, యువకవి పోరండ్ల తన జీవితంలోని ఎత్తుపల్లాలను, అనుభవాలను కవిత్వరూపంలో పరావర్తనం గావించిన తీరు అద్భుతంగా ఉందని ప్రశంసించారు. కవిత్వమే జీవిత గమనానికి దారి చూపే ఒక రహదారిగానిలుస్తుందని అన్నారు. ప్రముఖ సాహితీ వేత్త గజేందర్ రెడ్డి భావతరంగాలు కవితాసంకలనాన్ని సమీక్షిస్తు, మానవీయ విలువలతో కూడిన కవిత్వాన్ని పాటకుడి హృదయాలకు హత్తుకొనె రీతిలో, గేయరీతిలో నవ్యత్వంతో రాశారని ప్రశంసించారు. నగర ఎస్సారార్ ప్రభుత్వ డిగ్రీకళాశాల రిటైర్డ్ ఉపన్యాసకులు, ఆంగ్ల సాహితీ వేత్త జి. పరశురామారావు ఆంగ్ల కవిత్వ పుస్తకాన్ని సమీక్షించారు. వ్యాఖ్యాతగా ప్రముఖ సాహితీ వేత్త మాడిశెట్టి గోపాల్ లు హాజరై, పోరండ్ల కవిత్వంలో బాల సాహిత్య ప్రభావం మిక్కిలిగా ఉందని, సరళమైన భాషలో చక్కటి కవితలు రాశారని వీరు ప్రశంసించారు. అతిథులుగా ప్రముఖ కవులు దేవీ యాదగిరి, భాషాభాయి, న్యాయవాది రఘువీర్ తదితరులు హాజరై ప్రసంగాలు చేశారు. సభకు అధ్యక్షత వహించిన సీనియర్ కవి నాగేంద్రశర్మను రచయిత పోరండ్ల రాజేశం దంపతులు సన్మాన పత్రం సమర్పించి, ఘనంగా సన్మానించారు. శరత్ సాహితీ కళా స్రవంతి సంస్థ పక్షాన కవి దంపతులు పోరండ్ల రాజేశం-స్వప్నలను నాగేంద్రశర్మ, అతిథులు ఘనంగా సన్మానించారు. - డా.సబ్బని లక్ష్మీనారాయణ, అధ్యక్షులు, సంకేపల్లి నాగేంద్రశర్మ, ప్రధాన కార్యదర్శి.

# రైతు సంక్షేమం లక్ష్యంగా కెసిఆర్ పాలన

**కాళేశ్వరం వృధా ప్రాజెక్ట్ అంటూ దుష్ప్రచారం - కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో నష్టపోతున్న రైతులు**

**మాజీమంత్రి వేముల ప్రశాంత రెడ్డి విమర్శలుద**

**నిజామాబాద్,ఏప్రిల్9:** రైతు సంక్షేమం కోసం కేసీఆర్ అధికారంలో ఉండగా ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసారని నిజామాబాద్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు అమలు చేసిన ఘతన కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. అయితే ఇవేవీ పట్టించుకోకుండా కాంగ్రెస్ ముందుకు సాగడంతో దౌర్భాగ్యం నెలకొందని అన్నారు. బుధవారం నాడిక్కడ మాట్లాడుతూ..రైతులను ఆదుకునేందుకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు రావడం లేదని అన్నారు. ధాన్యం పండించిన రైతులను ఆదుకోని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో చేపట్టిన రైతు సంక్షేమకార్యక్రమాల వల్ల ధాన్యం దిగుబడులు పెరిగాయన్నారు. కానీ ఇప్పుడు పంటలు ఎండుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కాళేశ్వరంను వృథా ప్రాజెక్టుగా చూపి పబ్బం గడుపుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందన్నారు. గొల్ల కుర్మల అభివృద్ధికి సీఎం కేసీఆర్ గొర్రెలు పంపిణీ చేశారన్నారు. చేపల పెంపకంతో మత్స్యకారులను ఆదుకున్నామని అన్నారు. ఇలా కులవృత్తులను ఆదుకున్న ఘనత బిఆర్ఎస్‌దని అన్నారు.అన్ని వర్గల సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగు నీరు సరఫరా చేసేందుకు సీఎం కేసీఆర్ ప్రణాళికలు చేసి అమలు చేశారని వివరించారు. గోదావరి నీటిని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ లో నింపి అక్కడి నుంచి వివిధ ప్రాంతాల రైతులకు సాగునీరు అందించారని అన్నారు. ఇలా చేయడం వల్లనే ధాన్యం దిగుబులు పెరిగాయన్నారు.

బిఆర్ఎస్ ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాక తప్పదని అన్నారు. ఇప్పటికే తమ ఆందోళనతలో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం వేల కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. ఈ క్రమంలో ప్రాజెక్టులను నిర్మించడంతో ధాన్యం దిగుబడులు పెరిగాయని అన్నారు. రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతీ వరి గింజను తక్షణం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నామని అన్నారు.

# మహాత్మ జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సందర్శించారు.





**సిద్దిపేట జిల్లా దుబ్బాక :** బుధవారం దుబ్బాక మండలం లోని హబ్సిపూర్ గ్రామ పరిధిలో గల మహాత్మ జ్యోతి బా పూలే తెలంగాణ బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి సందర్శించారు.ఈ గురుకులంలో 391 మంది విద్యార్థులు ఉంటున్నారని, డార్మెంటరీ గదులు, మరుగుదొడ్ల రిపేర్లు, కిటికీలు తలుపులు రిపేర్లు మరియు డైనింగ్ హాల్ కావాలని ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి కలెక్టర్కు తెలిపారు.వంట గదిలో వండిన అన్నం కూరలను పరిశీలించి రుచి చూసి కూరల్లో ఉప్పు సరి సమానంగా వేయాలని, తాజా కూరగాయలు వాడాలని, వంటగది పరిసర ప్రాంతాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని, కొత్త డైట్ మెనూ తప్పనిసరిగా పాటించాలని వంట సిబ్బందికి తెలిపారు. స్టోర్ గదిని పరిశీలించి పసుపు, కారం, నూనె ఇతరత్రా వస్తువులు నాణ్యత పరమైన మాత్రమే వాడాలని కాలం చెల్లిన సరుకులు వాడకూడదని ఎల్లప్పుడూ స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలని తెలిపారు. మరుగుదొడ్లను పరిశీలించి ఎల్లప్పుడూ రన్నింగ్ వాటర్ వచ్చే విధంగా మరియు బ్లీచింగ్ చేయాలని తెలిపారు. 8వ తరగదిలలోకి వెళ్లి పిల్లలతో అప్యాయంగా పలకరించారు. అన్ని సదుపాయాలు బాగున్నాయా అని విద్యార్థులను అడగ్గా బాగానే ఉన్నాయని తెలిపారూ. స్టడీ అవర్స్ లో గణిత సమస్యలను ఎక్కువగా ప్రాక్టీస్ చెయ్యాలని సూచించారు. మీకు కావాల్సిన ప్రస్తుతం దర్మటరి 2 గదులు, మరుగుదొడ్ల డోర్స్, తరగతి గదులకు కిటికీలు తలుపులు, మైదానంలో కూర్చొని తినే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ డబ్ల్యూ ఐ డి సి ఏఈ వచ్చి మీకు కావాల్సిన అన్ని పనుల్లో వారికి తెలిపి ఎస్టిమేట్ సిద్ధం చేస్తాడని ప్రాధాన్యత ప్రకారం అన్ని సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పనులు పూర్తి అయ్యకా మళ్లీ వస్తానని తరగతిలో చదువులో వెనకబడిన విద్యార్థుల దృష్టి సారించాలన్నారు. పాఠశాల మంచి స్వేచ్ఛ వాతవరణం బాగుందని పట్టుదలతో చదివి జీవితం బంగారు బాటలు వేసుకోవాలి విద్యార్థులకు తెలిపారు.కలెక్టర్ వెంట ఎంఈఓ ప్రభుదాస్, తహసీల్దార్ సంజీవ్, ఎంపీడీవో భాస్కర శర్మ, గురుకుల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జైనమత వ్యవస్థాపకులు భగవాన్ మహావీర్

(10 ఏప్రిల్ "మహావీర్ జయంతి" శుభ సందర్భంగా) క్రీ: పూ: 599లో పాట్నా సమీప కుండల గ్రామంలో (నాటి వైశాలి, నేటి బీహార్ రాష్ట్రంలో) చైత్ర మాసం 13వ క్షీణిస్తున్న చంద్రుడి రోజున రాణి త్రిశూల, రాజు సిద్ధార్థ దంపతులకు వర్ధమాన్ లేదా మహావీర్ జన్మించాడు. భగవాన్ మహావీర్ చివరి తీర్థంకరుడు లేదా రుషి లేదా రక్షకుడుగా నిలిచారు. యుక్త వయస్సుకు చేరుకోగానే రాజ్య పగ్గాలు చేత పట్టి మూడు దశాబ్దాల పాటు పరిపాలన చేశాడు. తర్వాత విలాసవంతమును జీవన విధానానికి స్వస్తి పలికి సత్యాన్ని వెతుక్కుంటూ తన సింహాసనాన్ని, కుటుంబాన్ని విడిచి ఆధ్యాత్మిక ప్రయాణం ప్రారంభించి, 12 ఏండ్ల పాటు సన్యాసిగా ప్రవాసంలో గడిపి జ్ఞానోదయం పొంది జైనమత స్థాపకుడిగా పరివర్తన చెందడానికి నాంది పలికారు. ఆధ్యాత్మిక గురువుగా ధర్మ మార్గానికి 24వ వాడుకగానే కాకుండా చివరి తీర్థంకరుడిగా పేరు తెచ్చుకున్నారు. ఏప్రిల్ 10, 2025న 2623వ భగవాన్ మహావీర్ జయంతిని జైన సమాజం పెద్ద ఎత్తున ఉత్సాహాభరితంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది. భగవాన్ మహావీర్ 2623వ జయంతి వేడుకలు: అన్ని జీవుల పట్ల శాంతియుతంగా అహింస, కరుణ కలిగి ఉండాలని ప్రచారం చేశారు. చిట్టి సూక్ష్మజీవుల నుంచి అతి పెద్ద జంతువుల వరకు అన్ని జీవులను సమానంగా ప్రేమించడం అలవర్చుకోవాలని బోధించారు. ఈ సూత్రాలే చివరకు జైనమత పుట్టుకకు పునాదులుగా నిలిచాయి. అనేక ఏండ్ల పాటు కఠిన తపస్సు, ధ్యానం చేసిన పిదప అత్యున్నత స్థాయి ఆధ్యాత్మిక జ్ఞానోదయం కలిగిన భగవానుడిగా పిలువబడుతూ ఆధ్యాత్మిక గురువుగా రూపాంతరం చెందాడు. జైన దేవాలయాల సందర్శన, ప్రార్థనలు, సంకీర్తనాలు, భజనలు, మహావీర్ ఉత్సవ విగ్రహంతో రథ యాత్ర ఊరేగింపులు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, దాన ధర్మాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరుగుతుంది. ఇంద్రియాలను నియంత్రించడంలో అసాధారణ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ "మహావీరుడు" అనే పేరు తెచ్చుకున్నారు. జైన మత స్థాపన తర్వాత తన 72వ ఏట క్రీ. పూ. 527లో మోక్షం పొందిన మహావీరుడు తన వర్గ ప్రజలకు భగవానుడిగా నిలుస్తూ పూజలు అందుకుంటున్నాడు. మహావీర్ జయంతి సందర్భంగా జైనుల దైవికా గమ్య స్థలం మధుబన్, గుజరాత్‌లోకి ముంగి తుంగి, మహారాష్ట్ర గజపంథ, గోమతేశ్వర ప్రదేశాలను సందర్శించడం జరుగుతున్నది. అహింస, సత్యం, అపరిగ్రహం, నిజాయితీ, పవిత్రత, స్వీయ-క్రమశిక్షణ లాంటి సూత్రాలకు కట్టుబడి దొంగతనాన్ని నిషేధించాలని బోధనలు చేశారు. భగవాన్ మహావీర్ బోధనలను కులమతాలకు అతీతంగా అర్థం చేసుకొని, వారు చూపిన విలువలను ఆచరిస్తూ, సన్మార్గంలో నడిచే ప్రయత్నాలు చేద్దాం, మానవీయ విలువలకు పట్టం కడదాం. డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# తోబుట్టువులు - దేవుడిచ్చిన ఆత్మీయ రక్త సంబంధీకులు

(10 ఏప్రిల్ "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" సందర్భంగా) డిజిటల్ యుగంలో మానవ సంబంధాలు పునర్నిర్వహించబడుతున్నాయి. న్యూక్లియర్ ఫ్యామిలీ కల్చర్ పెరుగుతున్నది. నాడు "ఇద్దరు లేదా ముగ్గురు బిడ్డలను కనండి" అన్న కుటుంబ నియంత్రణ నినాదం నేడు "ఒక్కరు లేదా అసలే వద్దు" అనే దుస్థితికి చేరడం చూస్తున్నాం. వివాహ బంధం, మంగళ సూత్రం భారమని తలిచి డేటింగ్, సహజీవన సంసారులు, సిచువేషన్‌షిప్ సంబంధాలు పెరిగాయి. సింగిల్ పేరెంట్ సంస్కృతి ఫ్యాషన్ అయిపోతున్నది. ఒక్క సంతానమే తల్లితండ్రులకు భారం అయిపోతున్నది. కుటుంబం అంటే అమ్మ నాన్నతో పాటు ఒక అబ్బాయి లేదా అమ్మాయి మాత్రమే అయిపోతున్నారు. ఈ ఏఐ యుగపు కుటుంబాల్లో ఇద్దరు లేదా అంత కన్న ఎక్కువ సంతానం ఉండడం అరుదైపోతున్నది. నేడు తోబుట్టువులు ఉన్న కుటుంబాలు తక్కువగానే కనిపిస్తున్నాయి. తోబుట్టువులు ఉన్న కుటుంబాలు పిల్లల ఆటపాటలతో ఉల్లాసంగా ఉండడం, తోబుట్టువుల మధ్య రక్త సంబంధం పెనవేసుకుపోవడం, ఒకరినొకరు ప్రాణాలకు మిన్నగా త్యాగగుణంతో జీవించడం చూస్తున్నాం. అదే విధంగా ఒక వయస్సు దాటిన పిదప తోబుట్టువుల మధ్య రక్త సంబంధాలు రక్తపాతం వరకు కూడా వెళ్లడం చూస్తున్నాం. అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవ ప్రాధాన్యం: తోబుట్టువుల మధ్య పవిత్ర రక్త సంబంధం ఉండడం, ఒకరికొకరు ప్రేమగా చూసుకోవడం, సోదరికి సోదరుడు జీవిత కాల రక్షకుడిగా ఉండడం లాంటి విషయాలను అవగాహన పర్చడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌లన "అంతర్జాతీయ లేదా ప్రపంచ లేదా జాతీయ తోబుట్టువుల దినం (నేషనల్ లేదా వరల్డ్ సిబ్లింగ్స్ డే)"ను పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రతి ఒక్కరి జీవితంలో అమ్మ నాన్న తర్వాత అతి ప్రేమ కలిగిన ఆత్మీయ బంధువులుగా తోబుట్టువులు నిలుస్తున్నారు. హిందూ సమాజం సోదరసోదరీమణుల మధ్య రక్త సంబంధ విలువను తెలుపులకు "రక్షాబంధన్" లేదా "రాఖీ పండుగ"ను తోబుట్టువుల దినం మరో రూపంలో పవిత్రంగా నిర్వహించుకుంటున్నాం. చిన్నతనంలో సోదరి సున్నితమైన ప్రేమను రుచి చూడని సోదరుడు, నేనున్నాననే అనంత ధైర్య రక్షణ గొడుగు పట్టే సోదరుడి తెగువ చూడని సోదరి ఉండదు అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవ చరిత్ర: 1995లో తన సోదరుడు, సోదరిని చిన్న వయస్సులోనే కోల్పోయిన అమెరికన్ "క్లాడియా ఇవర్ట్" తన సోదరి లిసెట్టె పుట్టిన రోజున 10 ఏప్రిల్‌న "తోబుట్టువుల దినం ఫౌండేషన్" ఏర్పరిచి తోబుట్టువుల దినం జరుపుకోవడం ప్రారంభించాడు. అనంతరం అమెరికాలో ఒబామా చొరవతో "జాతీయ తోబుట్టువుల దినం", తర్వాత 1998 నుంచి ఐరాస నేతృత్వంలో "అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం" పాటించుట కొనసాగుతున్నది. వయస్సు పెరగడంతో పాటు ప్రాధాన్యాలు, చదువుల మార్గాలు, వివాహాలు జరగడం, ఉద్యోగ ఉపాధుల పేరుతో విడివిడిగా వేరు వేరు ప్రాంతాల్లో జీవించడం కొనసాగుతూనే అనువంశిక ఆస్తి తగాదాలతో గొడవలు పడడం లాంటి అవాంఛనీయ విభేదాలు కూడా పొడచూపడం తరుచుగా గమనిస్తున్నాం. తోబుట్టువుల అపురూప రక్త సంబంధం: శరీరంలో కాళ్లు సోదరులను, చేతులు సోదరీమణులను పోలి ఉంటాయి. అమితమైన ప్రేమలు కలిగిన తోబుట్టువులు ఉన్న ఇల్లు బలమైన మానవ రక్త సంబంధాలు కొలువైన కోవెలగా నిలుస్తున్నది. మన మనస్తత్వం అణువణువున తెలిసిన వ్యక్తులుగా తోబుట్టువులు నిలుస్తారు. భార్యాభర్తల బంధాలను పోలిన బంధాలుగా తోబుట్టువుల సంబంధాలు నిలుస్తున్నాయి. మనం ఏ వయస్సులో ఉన్నా చిన్నతనపు రోజులను గుర్తు చేసే వారు తోబుట్టువులు మాత్రమే. సోదరి లేని సోదరుడి జీవితం ప్రేమలు కొరవడిన యాంత్రిక జీవితంగా నిలుస్తుంది. సోదరికి జీవితకాల హీరో సోదరుడు మాత్రమే. జీవితాంతం మన గురించి మంచిని ఆలోచించే వ్యక్తులుగా తోబుట్టువులు మాత్రమే నిలుస్తారు. సోదరుడికి చిన్న నొప్పి తగిలినా సోదరి కళ్లు కుళాయి వలె కన్నీళ్ల వరదలు పారిస్తుంది. తోబుట్టువులు అత్యుత్తమ స్నేహితులుగా లేదా శత్రువులుగా ఉండడం చూస్తున్నాం. అంతర్జాతీయ తోబుట్టువుల దినం వేడుకలు: అంతర్జాతీయ తోబుట్టువుల దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల్లో ప్రతి కుటుంబంలో సోదరసోదరీమణులు కలిసి సంతోషంగా గడపడం, వారి మధ్య పవిత్ర బంధాన్ని వ్యక్తం చేసుకోవడం, స్వల్ప విబేధాలను పరిష్కరించుకోవడం, రక్త సంబంధాల విలువను అవగాహన పర్చడం, తోబుట్టువులు అందరు కలిసి తమ వయస్సును మరిచి బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సరదాగా గడపడం, కుటుంబ సభ్యులు పిక్నిక్ రూపంలో బయటకు వెళ్లి గడపడం, ఆటపట్టించిన సందర్భాలను నెమరు వేసుకోవడం, తమ పవిత్ర బంధాన్ని జీవితాంతం కొనసాగించడానికి ప్రతిన బూనడం, తోబుట్టువులు కలిసి తల్లితండ్రులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ సన్మానించుకోవడం, తోబుట్టువులు తమ విభేదాలను మరిచి తిరిగి ఏకం అయ్యే రోజుగా మార్చుకోవడం లాంటి పవిత్ర కార్యక్రమాలు నిర్వహించవచ్చు. జన్యువులను పంచుకొని పుట్టిన తోబుట్టువులు జీవితకాల ప్రేమలను పంచుకోవడానికి ప్రయత్నాలు చేయాలి. పొడ చూపిన స్వల్ప విభేదాలను పరిష్కరించుకుంటూ రక్త సంబంధ బలాన్ని ప్రదర్శించాలి. తోబుట్టువుల దినం ఆనందాల విందులు పంచి పెట్టే వేడుకలుగా మారాలి.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# భారత్‌లో హోమియోపతి వైద్యానికి అధిక ఆదరణ

(10 ఏప్రిల్ "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" సందర్భంగా) ప్రజారోగ్య పరిరక్షణలో హోమియోపతి వైద్య విధానాలను వ్యాప్తి చేయడానికి, హోమియో వైద్య అభివృద్ధికి, సవాళ్లను అధిగమించడానికి, సాధారణం ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతి ఏట 10 ఏప్రిల్‌న "ప్రపంచ హోమియోపతి దినోత్సవం" నిర్వహించకపోవడం ఆనవాయితీగా మారింది. హోమియో వైద్య వ్యవస్థాపకుడు, పితామహుడు అయిన డా క్రిస్టియన్ శామ్యూల్ హానిమాన్ జన్మదినం 10 ఏప్రిల్ 1755 సందర్భంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవం నిర్వహించడం కొనసాగుతున్నది. ప్రకృతి ప్రసాదించే మొక్కలు, ఖనిజాలు, జంతువుల నుంచి సేకరించిన ఔషధాలతో వ్యాధులకు హోమియో చికిత్సలు చేస్తారు. హోమియోపతి వైద్య విధానానికి ప్రధాన సూత్రంగా "లైక్ లౌస్ లైక్" అనే భావాన్ని తీసుకుంటారు. హోమియోపతి అనగా హోమియో (ఒకే రకమైన), పతోస్ (వ్యాధి) అనే గ్రీక్ భాష అర్థాలు ఉన్నాయి. భారతంలో హోమియోపతికి ప్రజాదరణ: హోమియోపతి వైద్య విధానం భారతంలో 1973లో ప్రభుత్వ గుర్తింపుతో బహుళ ప్రచారం పొందడం, 2014 తర్వాత అల్లోపతి వైద్యంతో పాటు "ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ యోగా, నాచురోపతి, హోమియోపతి)" అంత్రికడత్వ శాఖను జరిగింది. శరీర వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తూ వ్యాధి మూలాలను కనుగొని ఔషధ చికిత్సను చేయడం, ఎలాంటి ఔషధ దుష్ప్రభావాలు లేకుండా ఉండడం హోమియో ప్రత్యేకతగా తీసుకోవాలి. మన దేశంలో అనేక అనేక హోమియో వైద్య కళాశాలలు, హోమియో ఆసుపత్రులు ప్రారంభించడం జరుగుతున్నది. హోమియోపతి వైద్యం ద్వారా చర్మ, జీర్ణకోశ, ఎలర్జీ, మైగ్రెయిన్, మానసిక ఒత్తిడి, కీళ్ల నొప్పులు, నీరసం, రుతుస్రావం ముందు అనారోగ్యం, దీర్ఘకాలిక అలసట, అస్తమా, వినికిడి రోగాలు, బిపీ, జలుబు లాంటి వ్యాధులకు సమర్ధవంతంగా చికిత్సలు చేస్తారు. దేశవ్యాప్తంగా 100 మిలియన్ల ప్రజలు హోమియో చికిత్సలు పొందుతుండగా, 2 లక్షల హోమియో డాక్టర్లు సేవలు అందిస్తూ, ప్రతి ఏట 12,000 మంది వైద్యులు హోమియో రంగంలోకి అడుగిడుతున్నారు. ప్రపంచ హోమియో దినం రోజుల హోమియో వైద్య శిబిరాలు, సెమినార్లు, సింపోజియాలు, కార్యశాలలు, హోమియో వైద్యులను సన్మానంచడం లాంటి కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ప్రపంచ హోమియోపతి దినోత్సవం-2025 ఇతివృత్తంగా "హోమియో విద్య, బోధన, పరిశోధన" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. సహజమైన, సరళమైన, సురక్షితమైన, ప్రభావితమైన హోమియోపతితో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా రోగం మూలలను కనుగొని స్వస్థత చేకూర్చుతున్న ప్రపంచ హోమియోపతి వైద్యులకు, హోమియో వైద్యం పొందుతున్న రోగులకు ప్రపంచ హోమియోపతి దినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేద్దాం.

**డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# హనుమాన్ పూజా కార్యక్రమంలో పాల్గొన్న కేటీఆర్





**రాజన్న సిరిసిల్ల** సిరిసిల్ల పట్టణంలో హనుమాన్ మాలదారులకు ( స్వాముల )స్థానిక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం (తెలంగాణ భవన్)లో నిర్వహించిన హనుమాన్ పూజ కార్యక్రమంలో పాల్గొనీ హనుమాన్ మాలదారులతో (స్వాములతో ) పాటుగా భిక్షా చేయడం జరిగింది.

# బసవేశ్వర స్వామి జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## వీర శైవ సమాజం నేత శివప్ప




**సిద్దిపేట జిల్లా , :** ఈ నెల 30న వీర శైవ సమాజం ఆరాధ్య దైవం బసవేశ్వర స్వామి జయంతి నిర్వహిస్తున్నట్లు నిర్వహుకులు శివప్ప తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వీరశైవ సమాజం నాయకులు మాట్లాడారు. బసవేశ్వర స్వామి జయంతి సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేసి ఆయన జయంతి నీ అధికారికంగా జరపాలని కోరారు. బసవేశ్వర స్వామి జయంతి నీ కుల మత సంబంధం లేకుండా అందరూ పాల్గొని విజయవంతం చేయాలనీ కోరారు. గత ప్రభుత్వంలో ఆయన జయంతి నీ గత ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో ఆకుల బద్రప్ప, ప్రశాంత్, కర్నె నాగరాజు, బావు పల్లి యాదగిరి, గందే శివకుమార్, బావుపల్లి వీరేశం, గరుగుపల్లి పల్లి రాజమౌళి, శంకరశెట్టిశివలింగం,బద్రినాగరాజుపాల్గొన్నారు

# ఆరోగ్యశాఖ మంత్రి దామన్న ఆదేశాల మేరకు సీఎం ఆర్ఎఫ్ చెక్ ల పంపిణి



**పంపిణి చేసిన డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్,కౌన్సలర్ రియాజ్**

**సిద్దిపేట :** మంత్రి దామోదర్ రాజన ర్సింహ ఆదేశాలు మేరకు నారాయణరావు పేట మండలా గోపులాపూర్ గ్రామానికి చెందిన భుస్సవేనీ మౌనిక అనారోగ్యం బాగాలేక ఆపరేషన్ చేయించుకుంటే మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్ మంజూరు చేయించగా ,మంత్రి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులూ ,కౌన్సలర్ రియాజ్ లు కలిసి సిఎంఆర్ చెక్కును అందజేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల కాంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వేయం అన్నారు.పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులూ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కురటి రాజయ్య ,నాయకులూ చేల్లోజు కనకాచారి పాల్గొన్నారు..

# గోల్డెన్ జూబ్లీ వైపుకు ఐక్యతగా కొనసాగుదాం



**- ఈ నెల 13న కర్దనూర్ జెపి కన్వెన్షన్ లో ఘనంగా 40వ వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చెయ్యండి - శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40వ వార్షికోత్సవ సభలో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు పిలుపు**

**పటాన్ చెరు :** గత చారిత్రిక విజయాల పునాదిగా గోల్డెన్ జూబ్లీ వైపుకు ఐక్యతగా ముందుకు కొనసాగుదామని శాండ్విక్ ఎం ప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కా రాములు కార్మికులకు పిలుపునిచ్చారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో 1985 ఏప్రిల్ 9వ తేదీన సీఐటీయూ అనుబంధంగా స్థాపించిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40వ వార్షి కోత్సవాన్ని బుధవారం పరిశ్రమలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఫౌండర్ సభ్యులు, యూనియన్ అధ్యక్షులు చుక్కా రాములు హాజరై యూనియన్ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 09.04. 1985లో సీఐటీయూ అనుబంధంగా స్థాపించిన శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ (పూర్వపు విడియా ఎంప్లాయిస్ యూనియన్)ను 40 సంవత్సరాల పాటు ఐక్యంగా నిలబెట్టుకుంటూ అనేక అద్భుత విజయాలు సాధించి 14 వేతన ఒప్పందాలు ద్వారా కార్మిక సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిందని, అనేక ఒడిదుడుకులు ఎదురైనా చైతన్యవంతులైన కార్మిక వర్గం యూనియన్ ఐక్యతను 40 సంవత్సరాలపాటు కాపాడుకుం టూ నేడు 40వ వార్షికోత్సవం నిర్వహించుకోవ డం ఎంతో అభినందనీయమన్నారు. ఒక సామాజిక స్పృహ ఉన్న కార్మిక సంఘంగా ఎస్ఈయు చరిత్ర సృష్టించిందని అన్నారు. ఈ నెల 13వ తేదీ ఆదివారం కర్దనూర్ జెపి కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించే 40వ వార్షికోత్సవ ముగింపు సభను జయప్రదం చెయ్యాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు. సీనియర్ కార్మికులు ఒక్కొక్కరు రిటైర్మెంట్ అవుతూ కొత్తతరం కార్మికులు వస్తున్న నేడు మారిన పరిస్థితులలో గత విజయాల పునాదిగా మరింత ఐక్యతతో 50వ వార్షికోత్సవం (గోల్డెన్ జూబ్లీ) వైపుకు మన ప్రయాణం సాగాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అధికారులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి.. ఎమ్మెల్యే రేగం మత్యలింగం




**అరకులోయ:** అన్ని శాఖల అధికారులు ప్రజా సమస్య లపై ప్రత్యేక దృష్టి సారించాలని అరకులోయ శాసనసభ్యులు రేగం మత్యలింగం సూచించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావే శంలో పాల్గొన్న శాసనసభ్యులు మత్య లింగం మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటిస్తూ గిరిజన గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పూర్తిస్థాయిలో పౌష్టికా హారం అందించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధు లు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉండడంతో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు. అరకులోయ పట్టణంలో గిరిజనే తర లు అక్రమంగా నిర్మించిన దుకాణాలపై ఇంకా ఎందుకు చర్యలు తీసుకోలేదని మండల రెవెన్యూ అధికారులను ఆయన ప్రశ్నించారు. అదేవిధంగా వివిధ శాఖలకు చెందిన అధికారులతో ఆ శాఖల పనులు వివరాలు గురించి అడిగి తెలుసుకుని వాళ్ళు సలహాలు సూచనలు అందజేశారు. ఈ సర్వసభ్య సమావేశం లో తహసిల్దార్ ఎన్ వి ఎస్ ప్రసాద్, ఎంపీడీవో లవరాజు, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఎంపీటీసీ కొర్ర సుమాంజలి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రమేష్, మండల ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య తలేత్తకుండా చర్యలు చేపట్టాలి..

**అనంతగిరి ఎంపిపి శెట్టి నీలవేణి..**



**అనంతగిరి:** అల్లూరి సీతారామ రాజు జిల్లా అనంత గిరి మండలంలో వేసవి దృష్టిలో గ్రామాలలో త్రాగు నీటి సమస్య తలేత్తకుండా చర్యలు తీసు కోవాలని ఎంపిపి శెట్టి నీలవేణి ఆదేశించారు. బుధవారం అనంతగిరి మండలం లోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎ.వి.వి. కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మండలంలో 24 పంచాయతీ పరిధి గ్రామలల్లో త్రాగు నీటీ సమస్య పై పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో తెలుసుకొని త్రాగు నీటి సమస్య పరిస్కారాని చర్యలు తీసుకోవాలని సూచించారు.

# సమాజ అభివృద్ధికి పాత్రికేయుల పాత్ర కీలకం

**రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గొల్లపల్లి బాలరాజు**



**రాజవొమ్మంగి:** సమాజ అభివృద్ధికి పాత్రికేయుల పాత్ర కీలకమని రాజవొమ్మంగి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్.సన్యాసినాయుడు అన్నారు బుధవారం ఎం.కె రెసిడెన్సి మినీ ఫంక్షన్ హాల్ నందు పాత్రికేయుల సమావేశం జరిగింది ఈ సమావేశానికి సి ఐ ఎన్ సన్యాసినాయుడు, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎం ఇ ఓ సురయ్య రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్, రాజవొమ్మంగి సర్పంచ్ గొల్లపూడి రమణి మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి, టిడిపి నాయకులు ముప్పన మోహన్ , గుప్త వారితోపాటు 17 మంది పాత్రికేయులు పాల్గొన్నారు. నూతన కార్యవర్గ ఎన్నిక: ఈ సమావే శంలో రాజవొమ్మంగి ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా గొల్లపల్లి బాలరాజు(సూర్య) ఉపాధ్యక్షులుగా కలింకోట భాను ప్రకాష్ (జ్యోతి) కార్యదర్శిగా కూర్మాసుల శివప్రసాద్(సుమన్ టీవీ) సహాయ కార్యదర్శిగా కరాసు వినయ్ (పెన్ పవర్) ట్రెజరర్ గా యెజ్జు గౌరీ శంకర్ (అక్షర విజేత) సహాయ ట్రెజరీగా జాషువా లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సిఐ సన్యాసినాయుడు ఎంపీడీవో యాదగిరీశ్వరరావు టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ రాజవొమ్మంగి ప్రెసిడెంట్ గొల్లపూడి రమణి మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి తదితరులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ సన్యాసినాయుడు ఎంపీడీవో యాదగిరీశ్వరరావులు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పాత్రికేయులు పని చేస్తారని ప్రజా సమస్యలు పరిష్కారంలో వారు ఎప్పుడూ ముందుంటారని ప్రజల సమస్యలు వెలుగులోకి తీసుకురావడంలో పాత్రికేయుల పాత్ర కీలకమని వారు అన్నారు

# ప్రజా వేదిక లో పాల్గొన్న చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్..



**జంగారెడ్డి గూడెం:-** గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం చేయడం కోసం మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయం తో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చింతల పూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం జంగారెడ్డిగూడెం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలను ఆయా శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ మండల స్థాయి అధికారులు, టీడీపీ జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# అనారోగ్య నిలయాలు తీర గ్రామాలు- లివర్ వ్యాధి వ్యాప్తికి నాసిరకం మద్యం కారణమా..?






**కాట్రేనికోన:** కాట్రేనికోన: సముద్ర తీర గ్రామాలు అనారోగ్య నిలయాలుగా మారాయి అంటే అతిశయోక్తి కాదేమో..! కాని ఇది అక్షరాల నిజమనిపిస్తోంది. ఇటీవల తీరంలోని పల్లం గ్రామంలో హెపటైటిస్ మృత్య ఘంటికలు మోగుతున్నాయి. స్థానికంగా సామాజిక, ఆర్థిక కారణాలతో పాటు మూఢనమ్మకాలు, నిరక్షరాస్యత మత్స్య కారులను దీర్ఘకాల వ్యాధులు పట్టిపీడిస్తున్నాయి. వీరు బాహ్య ప్రపంచానికి దూరంగా కనీస సౌకర్యాలు కరువై దయనీయ జీవితాలు గడుపుతున్నారు. ఇక్కడ మౌలిక సదుపాయాలు అంతంత మాత్రమే. సరైన వైద్యం, తాగు నీరు అందక రోగాల బారిన పడుతున్నారు. మండలంలో 50 వేలకు పైగా జనాభా ఉన్న మత్యకారులుకు ఏ పెద్దజబ్బు వచ్చినా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని హుటా హుటిన అమలాపురం, రాజమండ్రి, కాకినాడ పట్టణాల లోని ఖరీదైన ప్రైవేట్ హాస్పిటల్స్ కు వెళ్లాల్సిందే. ఆర్థిక స్థోమత లేనివారు ఇంటి వద్దనే మృత్యువాత పడుతుంటారు .కనీసం మండల కేంద్రమైన కాట్రేనికోన పీహెచ్ సీ నేటికీ పడకల ఆసుపత్రిగా కూడా అభివృద్ధి నోచుకోలేదు. పాలకులు ఎవరూ ఆసుపత్రి వైపు కన్నెత్తి చూడరు. అభివృద్ధి చేయాలన్న ఆలోచన వారికీ ఉండదు. ఇక్కడ మొక్కుబడిగా ప్రాథమిక వైద్యం తప్ప వేరే చికిత్సలు వైద్యం ఉండవు. తాజాగా పల్లం గ్రామంలో నిర్వహిస్తున్న వైద్యశాఖ సర్వేలో పెద్ద సంఖ్యలో లివర్ వ్యాధిగ్రస్తులు బయటపడుతుండడంతో ఆందోళన వ్యక్తమవు తోంది. ఒక్క పల్లం గ్రామంలోనే కాదు మండలంలోని తీర గ్రామాలైన బలుసు తిప్ప,, నీళ్ల రేవు, పండి, పోర, మొల్లేటిమొగ, కొత్తపాలెం, గచ్చకాయలపొర తదితర తీర గ్రామాల్లో ఇదే తరహాలో సర్వే చేస్తే వందలాది లివర్ వ్యాధిగ్రస్తులు వెలుగులోకి వస్తారనే భయం లేకపోలేదు . ముఖ్యంగా తీర గ్రామాల్లో దీర్ఘకాలిక వ్యాధులు, అంటు వ్యాధులు నివారణకు ప్రణాళికలు ఉండవు. ఏదో వారానికో, నెలకో వైద్య సిబ్బంది వచ్చి నాలుగు బిళ్ళలు ఇచ్చి వెళ్ళిపోతూ ఉంటారు. తరచూ వ్యాధి నిర్ధారణకు పరిక్షలు చేయరు. తరచూ వివిధ అనారోగ్య కారణాలు వల్ల మత్స్యకారులు మృత్యువాత పడుతున్నా ఎవరికీ పట్టదు. ఏదో జబ్బు వచ్చింది వయసు అయిపోయింది చనిపోయాడు అనుకుని సరిపెట్టుకోవడం తప్ప చేయగలిగింది ఏమీ లేదు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్న చందంగా హడావిడిగా డాక్టర్లు ఆరోగ్య సిబ్బంది వచ్చి సర్వేలు చేసి చేతులు దులుపుకోవడమే కానీ వ్యాధులు నివారణకు శాశ్వత పరిష్కారం శూన్యంగా ఉంది. అయితే ప్రజా ప్రతినిధులు, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసే అసలు మూలాలను పట్టించుకోవడం లేదనేది జగమెరిగిన సత్యం. ముఖ్యంగా హెపటైటిస్ సి కాలేయ వ్యాధులు వ్యాప్తికి అతిగా మద్యం తాగడమే ప్రధాన కారణంగా డాక్టర్లు చెబుతారు. వీటితోపాటు తీర గ్రామాల్లో పారిశుధ్యలోపం,, జీవన శైలి, ఆహార అలవాట్లు, వాతావరణ కాలుష్యం వంటి సమస్యలు తోడవుతు న్నాయి. అయితే ప్రధానంగా ప్రభుత్వ అనుమతి లేకుండా తీర గ్రామాల్లో అక్రమ మద్యం షాపులు బహిరంగంగా నిర్వహిస్తున్న ఎవరూ పట్టించుకోరు. వీటి నిర్వహణకు లక్షల్లో వేలం పాటలు పెడుతున్న ఎక్సైజ్, పోలీసు అధికారులు చోద్యం చూస్తున్నారు అనే చెప్పాలి. కేంద్ర పాలిత ప్రాంతం యానం నుండి కాట్రేనికోన తీర గ్రామాలకు అక్రమ రవాణా చేసి నాసి రకం మద్యంను అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ములు కాజేస్తున్న ఎవరికీ పట్టదు. యానాం ఎన్ డి పి ఎల్ మద్యంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేస్తున్న 99 రూపాయల చీప్ మద్యం బాటిల్ను రు. 150 నుండి రు 200 వరకు విక్రయిస్తున్నారు యానంలో అయితే క్వార్టర్ చీప్ బాటిల్ 60 నుండి 70 రూపాయలకు మాత్రమే అతి తక్కువ ధరకు హోల్ సేల్ గా కొనుగోలు చేసి సముద్ర తీర గ్రామాలకు అక్రమ రవాణా చేస్తున్నట్లు తెలిసింది ఈ నాసిరకం మందులో అధిక శాతం స్పిరిట్, ఆల్కహాల్ ఉండడం తో నిరక్షరాసులైన మత్స్యకారులు తప్పతాగి లివర్ వ్యాధులు పాలవుతున్నారు సముద్రం, ఉప్పు టేర్లు, గోదావరి పాయలలో రాత్రింబవళ్లు కష్టపడి వేటాడి తిరిగి వచ్చిన మత్స్యకారులు మద్యం తాగడం సహజంగా వస్తోంది. నీటిలో వేటాడిన తమకు మందు తాగితే ఒళ్ళు నొప్పులు పోయి శ్వేద తీరుతామని, మర్నాడు వేటకు ఏ సమస్య లేకుండా సిద్ధమవుతామని మత్స్యకా రులు చెబుతారు. ఇదే బలహీనతను ఆసరాగా తీసుకొని అక్రమ మద్యం వ్యాపారులు అడ్డు అదుపు లేకుండా తమ వ్యాపారంను నిరాటకంగా కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా తీర గ్రామాల్లో మద్యం షాపులు పెట్టడం చట్ట విరుద్ధం అని తెలిసినా సంబంధిత శాఖ అధికారులు మొక్కుబడి చర్యలు తప్ప శాశ్వతం గా అరికట్టిన దాఖలాలు లేవు. మండలంలోని బయటికి గ్రామాల్లో ప్రభుత్వ మద్యం షాపులు ఉండగా, తీర గ్రామాల్లో వేలం పాటలు ద్వారా వెలిసిన అక్రమ మద్యం షాపు ల్లో నాసిరకం, విషపూరిత మద్యం ను బహిరంగంగా విక్రయి స్తున్నాలి ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇదంతా చూస్తే తీర గ్రామాలలో పోటీ ప్రభుత్వం నిర్వహిస్తున్నారేమో అనిపిస్తుంది. అయినా అధికారులు కిమ్మనరు. ప్రభుత్వాలు మారినా తీర గ్రామాల్లో తీరు మారడం లేదు. నేటి ఆధునిక సాంకేతిక యుగం లోనూ ఇప్పటికి ఇక్కడ అనాగరిక పెత్తందారీ వ్యవస్థ కొనసాగ టం విడ్డూరంగా ఉంది. అన్యాయం, అక్రమాలును ఎదిరించే స్థానికులపై దాడులు తప్పవు. ఇందుకు పాలకుల రాజకీయ ప్రయోజనాలే కారణంగా తెలుస్తోంది . ఒకరకంగా చెప్పాలంటే నియోజవర్గ ప్రజాప్రతినిధుల అండ తోనే తీరంలో అనాదిగా మద్యం షాపులు వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వీరాజిల్లుతున్నాయని ఆరోపిస్తున్నారు. పాలకుల ఆదేశాలనే ఎక్సైజ్, పోలీస్ అధికారులు శిరసా వయిస్తారు. వీరిని ముడుపులు కట్టి పడవేస్తున్నాయని లేకుంటే చిత్తశుద్ధితో పనిచేసి అక్రమ మద్యం అమ్మకాలు నిలుపుదల చేయవచ్చు కదా? అని మత్స్యకా రులు ప్రశ్నిస్తున్నారు. తీరంలో అనారోగ్యానికి కారణభూతమైన మద్యం భూతాన్ని తరిమి కొట్టాలని వారు కోరుతున్నారు. అక్రమ మద్యం షాపులు నిర్వహణకు వేలం పాటల ద్వారా తీర గ్రామాలకు ఏటా లక్షలాది రూపాయలు ఆదాయం వస్తున్న స్థానికంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టారంటే ఆశ్చర్యం కలుగుతోంది. కనీసం స్థానికం గా ఆసుపత్రి భవనం కూడా నిర్మించుకోరు. పండుగలు, ఉత్సవా లు, అమ్మవారి జాతరలుకు, కొట్లాటలు, గొడవలు జరిగినప్పుడు పోలీస్ స్టేషన్, కోర్టులు ఖర్చులంటూ లక్షలాది రూపాయలు లెక్కలు చూపించి వృధాగా ఖర్చు చేసేస్తుంటారుకొంత సొమ్ము పెద్దల పరమవుతుంది. అక్రమ మద్యం షాపులు నిర్వహణతో లక్షలాది రూపాయలు ఆర్జిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్న వ్యాపారులను పట్టుకొని శిక్షించాలని కోరుతున్నా రు. తీర గ్రామాల్లో మత్స్యకారుల అనారోగ్యానికి అసలు మూలా లైన నాసిరకం మద్యం అమ్మ కాలను శాశ్వతంగా నిరోధించాలని సర్వత్ర కోరుతున్నారు. లివర్ వ్యాధుల పరీక్షలు అంటూ రాపిడ్ కిట్లు, మందులకు లక్షలు వెచ్చించే అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కూడా వారు కోరుతున్నారు.

# రాజవొమ్మంగిలో బిసి ఓసి కార్పొరేషన్ రుణాల మంజూరుకై ఇంటర్వ్యూలు



**రాజవొమ్మంగి:** అల్లూరి జిల్లా రాజవొమ్మంగి స్థానిక కార్యాలయంలో బుధవారం బీసీ మరియు ఓసి కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయనున్న అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు ఎంపీడీవో యాదగిరీశ్వర రావు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి, జడ్డంగి బ్యాంక్ మేనేజర్ల పర్యవేక్షణలో ఈ కార్య క్రమం జరిగింది దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి త్వరలోనే రుణాలు మంజూరు చేస్తామని స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగటానికి ఈ రుణాలు ఎంతగానో ఉపయోగపడతాయని వారన్నారు

# నాటు సారాయి స్థావరంపై ఎక్సైజ్ దాడులు



**రాజ వొమ్మంగి :** రంపచోడవరం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు రంపచోడ వరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ మరియు వారి సిబ్బంది బుధవారం రాజవొమ్మంగి మండలం కిర్రాబు గ్రామ పరిధిలోని మడేరు వాగు సమీపంలో నాటు సారాయి తయారీ స్థావరంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు ఈ దాడులలో నాటు సారాయి కాస్తున్న వ్యక్తితో పాటు అతనికి బెల్లం సరఫరా చేస్తున్న వ్యాపారిని కూడా ఎక్సైజ్ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు ఈ సంఘటన స్థలంలో సుమారు 1400 లీటర్ల బెల్లపు ఊట ను ధ్వంసం చేసి వారి వద్ద నుండి ఒక ద్విచక్ర వాహనమును స్వాధీన పరుచుకుని సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగిందని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు ఎవరైనా నాటు సారాయి తయారుచేసిన అమ్మిన సంబందిత నేరములకు పాల్పడిన ఎడల చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారిపై కేసు నమోదు చేసి బైండవర్ చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమం లో ఎక్సైజ్‌సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ నాయుడు సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

# దొండ చిన్న అప్పారావు చిత్రపటానికి నివాళి



**కొయ్యూరు:** అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం డౌనూరు గ్రామంలో ఈ రోజు దోండ చిన్న అప్పారావు చిత్ర పటానికి కొయ్యూరు మండల వైసిపి వైస్ ఎంపీపీ బి అప్పారావు నివాళులు అర్పించారు. డౌనూరు సింగ్మెంట్ ఎంపిటిసి బిడిజన అప్పారావు వారి యొక్క ఆత్మశాంతి కలగాలనీ ఆత్మకి శాంతి లభించి.. నీ కుటుంబానికి ధైర్యం లభించాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాని కోరారు. డౌనూరు సింగ్మెంట్ ఎంపిటిసి బిడిజన అప్పారావు, కొయ్యూరు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లూరి యువజన సేవ సంఘం అధ్యక్షులు టి మల్లేష్ (వార్డెన్) డౌనూరు స్కూల్ హెచ్ ఎం ప్రభుదాస్ కొయ్యూరు మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ జిల్లా నాయకులు, ఎస్.కె.ఖాన్, అలాగే జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ సభ్యులు, మాజీ సర్పంచ్ నీలాపు సూరిబాబు, గాంధీ రాంమూర్తి, గంగరాజు, పండయ్య చిరంజీవి, దేముడు తదితరులు పాల్గొన్నారు.

# గేదెల్లంక గ్రామంలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా



**ముమ్మిడివరం:** ఉత్తర కాశీ గా పేరుగాంచిన త్రివేణి సంగమ ప్రాంతానికి తూట్లు పొడుస్తున్న ప్రభుద్ధలు, యంత్రాల సాయంతో యదేక్షగా ఇసుక దోపిడీ చేస్తున్నారు. పరమ పవిత్రమైన స్థలంగా పేరు గాంచిన ఈ ప్రాంతాన్ని ఓ ప్రక్క రానున్న పుష్కరాలు దృష్ట్యా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్ద డానికి ప్రయత్నా లు జరుగుతున్న తరుణంలో తీరానికి తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు యదేక్షగా ఇసుకను తరలించి అమ్మకాలు చేస్తున్నారు.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో జరిగిన ఇసుక దోపిడీకి ఏర్పడిన గోతుల్లో స్నానానికి దిగిన పలువురు మృత్యు వాత పడటం కూడా జరిగింది.. అయినా అధికారుల్లో చలనం లేక పోవడంతో ఈ ఇసుక దోపిడీ కొనసాగుతూనే ఉంది

# రాజ మార్గమే రాజి మార్గము అంటున్న చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జ్ సి హెచ్.మధుబాబు



**చింతలపూడి:-** చింతలపూడి, టీ నర్సాపురం, లింగపాలెం, కామవరపుకోట మండలాలు లో క్రిమినల్, సివిల్, మైంటెనెన్సు, రెవిన్యూ లో కేసులు దాదాపుగా 4000 పైన వున్నాయిదవీటిలో సివిల్ కేసులు అన్నీ కూడా రాజిపడే కేసులే కాబట్టి కక్షి దారులు, బ్యాంకు వారు, పోలీసు వారు, రెవిన్యూ డిపార్ట్మెంట్ వారు 10.05.25 రోజు జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోవాలని కోరుచున్నా చింతలపూడి కోర్ట్ లో మే నెల 10 వ తారీకున రెండవ జాతీయ లోక్ అధాలాత్ కార్యక్రమం జరుగుతుంది కేసులు వున్నవారికి ముందుగానే నోటీసులు ఇవ్వడం జరుగుతుంది ఇచ్చిన తరువాత ఆన్లైన్, మరియు ఆఫ్ లైన్ మోడ్స్ లో కేసులు పరిష్కారం చేయబడతాయి రెండవ జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం లో కేసులు రాజి చేసుకుని ప్రజలు అందరు సంతోషం గా ఉండాలని కోరుకుంటున్న ఈ కార్యక్రమానికి పోలీసు వారు, రెవిన్యూ వారు, సహకరించాలని కోరుతున్నాను



# సొంత గడ్డపై పంజాబ్ కింగ్స్ విజయం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో పంజాబ్ విజయం సాధించింది. సొంతగడ్డపై పంజాబ్ కింగ్స్ సత్తా చాటింది. 220 పరుగుల టార్గెట్‌తో బ్యాటింగ్ ఆరంభించిన చెన్నై 20 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 201 పరుగులకే పరిమితమైంది. డేవాన్ కాన్వే(69 రిటైర్డ్ అవుట్), శివమ్ దూబే 42, రచిన్ రవీంద్ర 36, ధోనీ 27 పరుగులు బాదాడు. పంజాబ్ బౌలర్లలో ఫెర్గూసన్ 2, మ్యాక్స్‌వెల్, ఠాకూర్ చెరో ఒక వికెట్ తీశారు. అంతకుముందు, టాస్? గెలిచి పంజాబ్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల కోల్పోయి 219 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (103బీ 42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్సులు) శతకంతో విధ్వంసం సృష్టించాడు. మెరుపు షాట్లతో చెలరేగి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్ శశాంక్ సింగ్ (52లిబీ 36 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సులు) హాఫ్ సెంచరీ బాదాడు. ఎనిమిదో స్థానంలో వచ్చిన మార్కో యాన్సెన్ (34లిబీ 19 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సులు) మెరుపు షాట్లతో చెన్నై బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ డకౌట్ కాగా.. తర్వాత వచ్చిన శ్రేయస్ అయ్యర్ (9), స్టొయినిస్ (4), నేహల్ వధేరా (9), మ్యాక్స్‌వెల్ (1) ఇలా వచ్చి అలా వెళ్లిపోయారు. సీఎస్కే బౌలర్లలో ఖలీల్ అహ్మద్ 2, అశ్విన్ 2, నూర్ అహ్మద్, ముకేశ్ చౌదరి చెరో వికెట్ తీశారు.

# ప్రియాంశ్ ఆర్య విధ్వంసం

ఐపీఎల్ 2025లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్?తో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేసిన పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంశ్ ఆర్య ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించాడు. నాలుగో మ్యాచ్‌లోనూ సెంచరీ బాదేసి అందరినీ ఆకట్టుకున్నాడు. మతీశా పథిరాన, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా వంటి బౌలింగ్‌లో సిక్స్‌ల వర్షం కురిపించాడు.కేవలం 39 బంతుల్లోనే తన తొలి ఐపీఎల్ సెంచరీని ప్రియాంశ్ అందుకున్నాడు. ఓవరాల్‌గా 42 బంతులు ఎదుర్కొన్న దిల్లీ క్రికెటర్, 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. అద్భుతమైన సెంచరీతో చెలరేగిన ఆర్య పలు అరుదైన రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన నాలుగో ఆటగాడిగా ఎస్ఆర్‌హెచ్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ రికార్డును ఆర్య సమం చేశాడు. హెడ్ కూడా ఐపీఎల్ 2024లో ఆర్సీబీపై కేవలం 39 బంతుల్లోనే సెంచరీ చేశాడు. ఈ అరుదైన ఫీట్ సాధించిన జాబితాలో క్రిస్ గేల్(30 బంతులు) అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో యూసఫ్ పఠాన్(37), మిల్లర్(38) ఉన్నారు. ఐపీఎల్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా రికార్డులకెక్కాడు.



ఇప్పటివరకు ఈ రికార్డు షాన్ మార్ష్(58) పేరిట ఉండేది. తాజా మ్యాచ్‌తో మార్ష్ రికార్డును ఆర్య బ్రేక్ చేశాడు. మరోవైపు, ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా ఆర్య రికార్డులకెక్కాడు. ఇప్పటివరకు ఈ రికార్డు శ్రీలంక క్రికెట్ దిగ్గజం సనత్ జై సూర్య పేరిట ఉండేది. జై సూర్య ముంబయి ఇండియన్స్ తరఫున సీఎస్కేపై 40 బంతుల్లో సెంచరీ చేశాడు. తాజా మ్యాచ్‌తో జైసూర్యను ఆర్య అధిగమించాడు 2001 జనవరిలో దిల్లీలో జన్మించాడు ప్రియాన్ష్ ఆర్య. అతడి తల్లిదండ్రులు పవన్ ఆర్య, రాధా బాల ఇద్దరూ దిల్లీలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులగా పనిచేస్తున్నారు. నగరంలోని అశోక్ విహార్‌లో పెరిగిన ప్రియాన్ష్‌కు చిన్నతనం నుంచే క్రికెట్‌పై ఆసక్తి ఉంది. ప్రియాన్ష్‌కు అతడి తల్లిదండ్ర్నులు సైతం మద్దతు ఇచ్చారు. దీంతో క్రికెట్‌తో పాటు అతడు చదువులోనూ రాణించాడు.

# మ్యాక్స్ వెల్‌కు జరిమానా..



పంజాబ్ కింగ్స్ స్టార్ ఆల్ రౌండర్ గ్లెన్ మ్యాక్స్ వెల్ పై బీసీసీఐ కొరడా ఝుళిపించింది. మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్ తో మ్యాచ్ సందర్భంగా క్రీడా పరికరాలను అవమానించి నందుకు గాను అతని మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించింది. ఐపీఎల్ ఆటగాళ్ల ప్రవర్తన నియామావళిలోని ఆర్టికల్ 2.2ను ఉల్లంఘించడం ద్వారా లెవల్ 1 నేరానికి పాల్పడినట్లుగా బీసీసీఐ తేల్చింది. దీంతో అతనికి శిక్ష విధించినట్లుగా తెలుస్తోంది. . ఇక మ్యాచ్ రిఫరీ విధించిన శిక్షను మ్యాక్స్ వెల్ ఒప్పుకోవడంతో దీనిప ఫర్దర్ గా ఎలాంటి హియరింగ్ ఉండబోదని తేల్చింది. ఇక ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్ లో టాస్ నెగ్గి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 219 పరుగులు చేసింది. యువ ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య ఐపీఎల్ సెకండ్ ఫాస్టెస్ట్ సెంచరీ (42 బంతుల్లో 103, 7 ఫోర్లు, 9 సిక్సర్లు) చేసిన ఇండియన్ గా నిలిచాడు. బౌలర్లలో ఖలీల్ అహ్మద్ (2/45) ఉన్నంతలో కాస్త ఫర్వాలేదనిపించాడు. అనంతరం ఛేదనలో మొత్తం ఓవర్లన్నీ ఆడిన సీఎస్కే 5 వికెట్లకు 201 పరుగులు చేసింది. ఓపెనర్ దేవన్ కాన్వే స్లో ఫిఫ్టీ (49 బంతుల్లో 69 రిటైర్డ్ ఔట్, 6 ఫోర్లు, 2 సిక్సర్లు)తో కాస్త విసుగెత్తించాడు. లోకీ ఫెర్గూసన్ రెండు వికెట్లతో సత్తా చాటాడు. ఈ విజయంతో పంజాబ్ నాలుగో ప్లేస్ కు ఎగబాకింది. ఐపీఎల్ ప్రవర్తన నియమావళి ప్రకారం ఆర్టికల్ 2.2లో క్రికెటర్ పరికరాలు, బట్టలు, గ్రౌండ్ ఎక్విప్మెంట్ ఇతర వస్తువులను అగౌరవ పరచడం నేరం. అందుకు తగినశిక్ష ఉంటుంది. అలాగే ఇదే అర్టికల్ కింద వికెట్లను తన్నడం, లేదా నిర్లక్ష్య పూరితంగా ప్రవర్తించడం, అలాగే అడ్వర్టైజింగ్ బోర్డులు, బౌండరీ ఫెన్సులు, డ్రెస్సింగ్ రూం డోర్లు, అద్దాలు, కిటికీలు, ఇతర వస్తువులపై ప్రతాపం చూపించడం నిషిద్ధం. మ్యాక్స్ వెల్ తాజాగా ఇలాంటి పనికి పాల్పడినందుకుగాను ఐపీఎల్ యాజమాన్యం శిక్ష విధించినట్లు తెలుస్తోంది. ఇక ఈ సీజన్ లో పంజాబ్ తరపున ఆడతున్న మ్యాక్స్ వెల్ అంతంతమాత్రంగానే రాణిస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్ లు ఆడిన మ్యాక్సీ.. కేవలం 31 పరుగులు మాత్రమే చేశాడు. ఫస్ట్ గుజరాత్ టైటాన్స్ పై డకౌట్ అయిన మ్యాక్సీ.. లక్నో సూపర్ జెయింట్స్ పై బ్యాటింగ్ చేయలేదు. ఆ తర్వాత రాజస్థాన్ రాయల్స్ పై 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. ఇక తాజాగా చెన్నైతో జరిగిన మ్యాచ్ లో కేవలం ఒక్క పరుగుకే ఆలౌటై, నిరాశపర్చాడు. అయితే స్పిన్నర్ గా మాత్రం ఫర్వలేదనిపిస్తున్నాడు. గుజరాత్ , లక్నో, చెన్నై ఒక్కో వికెట్ చొప్పున మూడు వికెట్లు తీశాడు. రాజస్థాన్ పై మాత్రం వికెట్లేమీ రాలేదు. ఓవరాల్ విధ్వంసక ప్లేయర్ గా పేరున్న తన నుంచి భారీ ఇన్నింగ్స్ ను పంజాబ్ యాజమాన్యం ఆశిస్తోంది.

# రిటైర్మెంట్‌పై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలి

**● ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ**



ఆటగాళ్ల వయసు, రిటైర్మెంట్ పై ఇంగ్లాండ్ మాజీ ప్లేయర్ మొయిన్ అలీ కీలక వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఒక మీడియాతో మాట్లాడుతూ.. పెద్ద ఫాలోయింగ్, ఫ్యాన్ బేస్ ఉందని, పరుగులు చేయకున్నా జట్టులో కొనసాగడం కరెక్టు కాదని వ్యాఖ్యానించాడు. ఇటీవల కొంతమంది ప్లేయర్లు వయసు మీరినా రిటైర్మెంట్ ప్రకటించడానికి ఇష్టపడటం లేదు. ముఖ్యంగా టెస్టుల్లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా వరుసగా విఫలం అవుతున్నప్పటికీ, రిటైర్మెంట్ ప్రకటించడం లేదు. జట్టుకు భారంగా మారుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే ఐపీఎల్లో 43 ఏళ్ల వయసులో కూడా రిటైర్మెంట్ ప్రకటించకుండా ఆడుతున్న మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. తొమ్మిదో నెంబర్లో బ్యాటింగ్ కు దిగి ఇటీవల తీవ్రంగా విమర్శల పాలయ్యాడు. అలాగే గెలవడం కోసం కాకుండా, చివర్లో కొన్ని బౌండరీలు బాదీ, జట్టులో చోటు కోసం ప్రయత్నిస్తున్నాడనే చర్చ జరుగుతోంది. అలాగే రోహిత్ శర్మ వరుసగా విఫలం అవుతుండటపై కూడా విమర్శలు వస్తున్నాయి. ముంబై ఇండియన్స్ కు సరైన ఆరంభాలు రాకపోవడానికి కారణం రోహితేనని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే ఐపీఎల్ లాంటి టోర్నీల్లో రిటైర్మెంట్ ప్రకటన ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టమని, ఫ్రాంచైజీకి ఇబ్బంది లేనంతకాలం వాళ్లు కొనసాగవచ్చునని పేర్కొన్నాడు. ఫ్రాంచైజీ క్రికెట్ అనేది ప్రైవేట్ ఆటని, అందులో ఆటగాళ్ల వ్యక్తిగత ఇష్టయిష్టాలే కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నాడు. అయితే అంతర్జాతీయ క్రికెట్ విషయానికి వస్తే మాత్రం ఈ తేడా వేరుగా ఉంటుందని తెలిపాడు. దేశం ముఖ్యమని, తాను అందుకే జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించి, ఐపీఎల్ లాంటి లీగ్ ల్లో ఆడుతున్నాని పేర్కొన్నాడు. జాతీయ జట్టులో కొనసాగడంపై ఆటగాళ్లే నిర్ణయం తీసుకోవాలని మొయిన్ అలీ సూచించాడు. ఆటకు తగినట్లుగా తమ శరీరం సహకరించనప్పుడు వైదొలగడం మేలని వ్యాఖ్యానించాడు. ఎందుకంటే వ్యక్తిగత విషయాల కంటే దేశమే ప్రధానమని, తమ కంటె మెరుగ్గా ఆడుతున్న ఆటగాళ్ల కోసం వైదొలగాలని సూచించాడు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటున్నప్పుడు, ఫ్యాన్ బేస్ లాంటి విషయాల కంటే ఆటతీరునే ప్రమాణికంగా తీసుకోవాలని పేర్కొన్నాడు. దేశం కోసం ఆలోచించేటప్పుడు స్వార్థ పూరితంగా కాకుండా వాస్తవిక ధోరణితో, సానుకూల దృక్పథంతో ఆలోచించాలని పేర్కొన్నాడు. ప్రస్తుతం మొయిన్ అలీ కోల్ కతా నైట్ రైడర్స్ జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. అటు స్పిన్నర్ గాను, ఇటు లెఫ్టాండర్ బ్యాటర్ గాను తను బరిలోకి దిగగలడు. ఐపీఎల్లో చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్ తదితర జట్లకు తన ప్రాతినిథ్యం వహించాడు.



# సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్

ఐపీఎల్ లో బడా జట్లు అనగానే టక్కున గుర్తొచ్చే పేర్లు చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ముంబయి ఇండియన్స్. ఆ తర్వాత కోల్‌కతా నైట్ రైడర్స్. ఈ నాలుగు జట్లలో టైటిల్స్ పరంగా చూస్తే.. సీఎస్కే (5), ముంబయి (5), కేకేఆర్ (3) ముందు వరుసలో ఉన్నాయి. ఒక్క టైటిల్ కూడా సాధించకపోయినా క్రేజ్ పరంగా ఈ మూడు జట్లతో సమానంగా ఉంది ఆర్సీబీ. అదీ బెంగళూరు జట్టు ఘనత. వాస్తవంగా చెప్పాలంటే సోషల్ మీడియాలో ఆర్సీబీకే ఎక్కువ క్రేజ్ కనిపిస్తుంటుంది. ఇటీవలే ఇన్ స్టాలోనూ అత్యధిక ఫాలోవర్స్ ఉన్న జట్టుగానూ అవతరించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో 17.8 మిలియన్ మంది ఫాలోవర్స్ ను సంపాదించుకుంది.అయితే తాజాగా ఆర్సీబీ మరో ఘనత కూడా సాధించింది. ఐపీఎల్ 2025లో జియో హాట్ స్టార్‌లో ఆర్సీబీ ఆడిన మ్యాచులకే అత్యధిక వ్యూస్ వచ్చాయి. ఓపెనింగ్ మ్యాచ్ ఆర్సీబీ వర్సెస్ కేకేఆర్ మ్యాచ్ 41.7 కోట్లతో అత్యధిక వ్యూస్ అందుకున్న మ్యాచుగా నిలిచింది. ఆ తర్వాత స్థానంలో ఆర్సీబీ వర్సెస్ సీఎస్కే 37.4 కోట్లు, ఆర్సీబీ వర్సెస్ ఎంఐ 34.7 కోట్లు వ్యూస్ దక్కించుకున్నాయి. అంటే ఈ మూడు మ్యాచుల్లోనూ ఆర్సీబీనే ఉండటం విశేషం. ప్రస్తుతం ఈ సీజన్ లో ఈ నాలుగు జట్లలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరే (ఆర్సీబీ) మంచి ప్రదర్శన చేస్తూ ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడింటిలో గెలిచి పాయింట్ల పట్టికలో 6 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్కే) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 9వ స్థానంలో, ముంబయి ఇండియన్స్ (ఎంఐ) ఆడిన ఐదింటిలో నాలుగింటిలో ఓడిపోయి 2 పాయింట్లతో 8వ స్థానంలో, కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఆడిన ఐదింటిలో మూడింటిలో ఓడిపోయి 4 పాయింట్లతో 6వ స్థానంలో నిలిచాయి.

# ఇంకా మా అసలు సిసలు ఆట ఆడలేదు

**● పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్**

ఇంకా తమ అసలు సిసలు ఆట ఆడలేదని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా మంగళవారం ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 18 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించింది. ముందుగా విధ్వంసకర బ్యాటింగ్‌తో 219 పరుగుల భారీ స్కోర్ చేసిన పంజాబ్.. అనంతరం కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను 201 పరుగులకే పరిమితం చేసింది. పంజాబ్ కింగ్స్ యువ ఓపెన్ ప్రియాన్ష్ ఆర్య(42 బంతుల్లో 7 ఫోర్లు, 9 సిక్స్‌లతో 103) విధ్వంసకర సెంచరీతో పంజాబ్ కింగ్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ అనంతరం తమ విజయంపై స్పందించిన శ్రేయస్ అయ్యర్.. ఇది తమ బ్యాటింగ్ టెంప్లెట్ అని, వేదిక ఏదైనా.. పిచ్ మరేదైనా తమ అప్రోచ్‌లో తేడా ఉండదన్నాడు.'ఇది మా బ్యాటింగ్ టెంప్లెట్. గ్రౌండ్ ఏదైనా.. మా ఆట తీరు ఇలానే ఉంటుంది.

# ధోని ఐపీఎల్ నుంచి రిటైర్ కానున్నాడా?

మహేంద్ర సింగ్ ధోని అన్ని పార్మట్ క్రికెట్ టోర్నీల నుంచి నిష్క్రమించాడు. ఇప్పుడిక అతనికి మిగిలింది ఐపీఎల్ మాత్రమే. చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు వెన్నంటిగా, కుడిభుజంగా ఉంటూ వస్తున్న ఎంఎస్ ధోని ఎప్పుడు సడెన్ సర్‌ప్రైజ్ ఇస్తాడో తెలియని పరిస్థితి. రిటైర్మెంట్ ఆలోచన లేదన చెబుతున్నా ఆకశ్మిక నిర్ణయాలు అతనికి కొత్త కాదు.టీమ ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని ఒక్కొక్క క్రికెట్ ఫార్మట్ నుంచి వైదొలగిన విధానం అందర్నీ ఆశ్చర్య పరుస్తూనే సాగింది. కెప్టెన్ గా మంచి కెరీర్ కొనసాగుతుండగానే 2014 డిసెంబర్ నెలలో టెస్ట్ ఫార్మట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తరువాత 2020 ఆగస్టు 15న వన్డే, టీ20 ఫార్మట్‌కు గుడ్ బై చెప్పి అందరికీ షాక్ ఇచ్చాడు. వన్డే, టీ20 ఫార్మట్‌కు వీడ్కోలు పలకడం మాత్రం నిజంగా అందరికీ షాక్ ఇచ్చింది. అప్పట్నించి చెన్నై ఐపీఎల్ టీమ్ తరపున ఆడుతూనే ఉన్నాడు. ఐదేళ్లుగా మరో నిర్ణయం తీసుకోలేదు. ఇప్పటికీ తనలో ఆడే సత్తా, కీపింగ్ సామర్థ్యం ఉందని నిరూపిస్తూనే ఉన్నాడు. మూడేళ్ల క్రితం మాత్రం ఐపీఎల్ ఫ్రాంచైజీ కెప్టెన్సీ వదులుకున్నాడు.

ఇప్పటికీ 43 ఏళ్ల వయస్సులో బ్యాటింగ్ పరంగా రాణించలేకున్నా కీపింగ్‌లో తనకెవరూ సాటిలేరని నిరూపిస్తున్నాడు. ఎంతకాలం ఇంకా కొనసాగుతాడంటే సీఎస్కే టీమ్ ఉన్నంతవరకూ అని చెప్పేవాళ్లున్నారు. సీఎస్కే యాజమాన్యం ధోనీని తప్పించే సాహసం చేయదనేది చాలా మంది నమ్మకం. ఐపీఎల్ టోర్నీలో అత్యంత పెద్ద వయస్సు కలిగిన ఆటగాడు ధోనీ మాత్రమే. అందుకే అందరి దృష్టి ఎప్పుడూ ధోనీపై ఉంటుంది.అందరూ ఆతని రిటైర్మెంట్‌పై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్న తరుణంలో స్వయంగా ధోనీ స్పందించాడు. ఇప్పట్లో తన రిటైర్మెంట్ లేదని చెప్పేశాడు.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily



# ఎన్టీఆర్,ప్రశాంత్ నీల్ కాంబో 22 నుంచి షూటింగ్‌లోకి జూనియర్

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. ర ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఎన్టీఆర్ 31గా ఈ ప్రాజెక్ట్ రాబోతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నది. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. అయితే తాజాగా ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను ప్రకటించారు మేకర్స్. ఎన్టీఆర్ ఎప్పుడెప్పుడు ఈ మూవీ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నాడని అభిమానులు ఎదురుచూస్తుండగా.. వారికి గుడ్ న్యూస్ చెబుతూ.. 22 నుంచి తారక్ ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొంటారని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇక ఈ క్రేజీ అప్‌డేట్‌తో ఎన్టీఆర్ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందనున్న ఈ సినిమాకు రవి బస్రూర్ సంగీతం అందించనున్నారు.

# అవును..నేను ఒంటరినే: తమన్నా



అవును...నేను ఒంటరినే అంటూ తమన్నా భాటియా సమాధానం ఇచ్చారు. తమన్నా వ్యక్తిగత జీవితం విషయానికి వస్తే.. ఆమె కొన్నేళ్లుగా విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. వారిద్దరూ విడిపోయినట్లు కొన్ని రోజుల నుంచి వార్తలు వస్తున్నాయి. పెళ్లి విషయంలో ఇద్దరి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయని, అందుకే బ్రేకప్ చెప్పేసుకున్నారని తెలుస్తోంది. అయితే, బ్రేకప్ వార్తలపై వీరిద్దరూ ఎక్కడా స్పందించలేదు. 'ఓదెల 2'ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా పాల్గొంటున్న నటి తమన్నా తాజాగా జరిగిన ట్రైలర్ విడుదల ప్రచార కార్యక్రమంలో ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. నటుడు విజయ్ పేరును పరోక్షంగా ప్రస్తావిస్తూ ఒక విలేకరి తమన్నాను ప్రశ్నించారు.దీనిపై ఆమె తనదైన శైలిలో స్పందించారు. విజయ్ అనే పేరు ఎక్కడా రాకుండా ఆమె బదులిచ్చారు. కార్యక్రమంలో తమన్నాతోపాటు- ఇతర చిత్రబృందం పాల్గొంది. ఇందులోభాగంగా ఓ విలేకరి.. మంత్రాలు, తంత్రాలు ఉపయోగించి మీరు ఎవరిమీదనైనా విజయం సాధించాలను కుంటున్నారా అని ప్రశ్నించింది. దీనిపై తమన్నా స్పందిస్తూ.. 'మంత్ర, తంత్రాలతో అలాంటిది జరుగుతుందంటే నేను నమ్మను. ఒకవేళ అదే నిజమైతే మీపై ప్రయోగిస్తా. అందరూ నా చేతుల్లో ఉంటారు. నేను చెప్పింది వింటారు. నేను ఏం చెబితే అదే రాసుకుంటారని ఆమె సరదాగా బదులిచ్చారు. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విజయ్ పేరు ప్రస్తావించ డానికి కూడా తమన్నా ఇష్టం చూపించడం లేదని మాట్లాడుకుంటున్నారు. అనంతరం ఆధ్యాత్మిక జీవనం గురించి తమన్నా మాట్లాడారు. 'జీవితంలో మనకు ఎలాంటి సమస్య ఎదురైనా దానినుంచి బయట పడేందుకు ఎదుటి వ్యక్తులపై ఆధారపడాలను కుంటాం. ఆవిధంగా వారి నుంచి మనం సపోర్ట్ పొందుతాం. కానీ, ఆధ్యాత్మిక ప్రయాణంలో నేను ఒక విషయాన్ని నేర్చుకున్నా. ఆనందం లేదా బాధ మన చేతుల్లోనే ఉండాలి. ప్రశ్న ఏదైనా లోతుగా ఆలోచిస్తే సమాధానం కూడా దొరుకుతుందని ఆమె చెప్పారు. 2022లో విడుదలైన 'ఓదెల రైల్వేస్టేషన్'కు కొనసాగింపుగా 'ఓదెల 2' సిద్ధమైంది. ఇందులో తమన్నా శివశక్తిగా కనిపించనున్నారు. అశోక్ తేజ దర్శకుడు. 17న ఈ సినిమా విడుదల కానుంది.




# అజిత్ ఇచ్చిన ధైర్యమే ముందుకు నడిపించింది

సీనియర్ నటుడు అజిత్‌ను కలిసిన తర్వాత తన జీవితమే మారిపోయిందన్నారు దర్శకుడు అధిక్ రవిచంద్రన్. ఆయన తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ అజిత్‌పై ప్రశంసలు కురిపించారు. 22 ఏళ్ల దర్శకుడిగా తొలి సినిమాను తెరకెక్కించాను. ఆ తర్వాత ఓ సినిమా (అన్బానవన్ అసరాధవన్) ఫ్లాప్ అయింది. ఆ సమయంలో అజిత్ తప్ప నాకెవ్వరూ ధైర్యం చెప్పలేదు. ఆయన ఇచ్చిన మద్దతు ఎప్పటికీ మర్చిపోలేను. అప్పటినుంచి నా ఆలోచనల్లో మార్పు వచ్చింది. అప్పటితో పోలిస్తే ఇప్పుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను. ప్రేక్షకులు ఎలాంటి సినిమాలను ఆదరిస్తారో అర్థమైంది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తెరకెక్కించే సమయంలో ఆయన గురించి మరింత తెలుసుకునే అవకాశం వచ్చింది. ఆయన చుట్టూ ఉండే వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తారో తెలుసుకున్నాను. ఆయన ఒక లెజెండ్. ఎవరినీ బాధపెట్టరు. ఎవరి గురించి చెడుగా మాట్లడరు. ఆయన కోసం ఎన్నో కాస్ట్యూమ్స్ తయారుచేశాం. వాటిని ఎంతో ఓపికగా ధరించారు' అని చెప్పారు. అజిత్‌కుమార్ హీరోగా అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కోసం సినీప్రియులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే విడుదలైన -ట్రైలర్, పాటలు సినిమాపై అంచనాలు పెంచేశాయి. అజిత్, త్రిషల మధ్య సంభాషణలు ఆకట్టు-కునేలా ఉన్నాయి. తాజాగా ఈ సినిమాలోని 'గాడ్ బ్లస్ యూ' అంటూ సాగే రెండో పాటను చిత్రబృందం విడుదల చేసింది.

# వరుస ఫెయిల్యూర్స్‌తో కావ్య థాపర్ సైలెంట్



గత ఏడాది బాగా హడావుడి చేసిన బ్యూటీ కావ్య థాపర్ ఈ ఏడాది సైలెంట్ అయ్యింది. ఫ్లాప్స్ ఆమె కెరీర్ పై గట్టి దెబ్బే వేశాయి. స్టార్ హీరోలతో జోడీ కట్టినప్పటికీ ఇప్పుడు ఛాన్సుల కోసం వెయిట్ చేస్తోంది. ఈ మాయ ప్రేమేమిటోతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చిన కావ్య బేబీ ఈ ఏడేళ్లలో పది సినిమాలు కూడా చేయలేకపోయింది. కోలీవుడ్, బాలీవుడ్‌లోకి స్టెప్ ఇన్ అయినా పెద్దగా కలిసి వచ్చిందీ ఏమీ లేదు. ఏక్ మిని కథ, పిచ్చైకారన్ చిత్రాల్లో మంచి ఫెర్ఫామెన్స్ చూపించడంతో టాలీవుడ్ స్టార్ హీరోలతో నటించే ఛాన్సులు కొల్లగొట్టింది కావ్య. అప్పటి వరకు ఏడాదికి ఒక్క మూవీ చేసుకుంటూ వచ్చిన భామ లాస్ట్ ఇయర్ నాలుగు సినిమాలతో పలకరించింది. రవితేజ ఈగల్, సందీప్ కిషన్ ఊరు పేరు భైరవకోన, రామ్ డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ విశ్వమ్‌లో గ్లామరస్ రోల్‌లో కనిపించింది కానీ ఊరు పేరు బైరవ కోన మినహా మిగిలివన్నీ డిజాస్టర్లు. ఈ హ్యాట్రిక్ ఫ్లాప్స్ ఆమె కెరీర్‌పై గట్టి దెబ్బేశాయి. పేలవమైన స్క్రిప్ట్స్ కావ్యను ఫేడవుటుకు దగ్గర చేశాయి. విశ్వం తర్వాత కాస్త గ్యాప్ తీసుకునేందుకు వెకేషన్స్‌కు వెళ్లిన కావ్య థాపర్ మళ్లీ కెరియర్ పై ఫోకస్ చేస్తోంది. ఓ సినిమాకు కమి-ట్టైనట్లు- టాక్. ధమాకా దర్శకుడు త్రినాథ రావు నక్కిన అప్ కమింగ్ ప్రాజెక్టులో ఓకే అయినట్లు- టీఎఫ్ఐలో బజ్ నడుస్తోంది. హవీష్ హీరోగా తెరకెక్కుతోన్న ఈసినిమా ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లినట్లు- సమాచారం.



# ఆసుపత్రిలో కోలుకుంటున్న మార్క్ శంకర్..

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చిన్నకుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. సింగపూర్‌లోని స్కూల్లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో మార్క్ శంకర్ గాయపడ్డ సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో చిన్నారి మార్క్ కాళ్లు, చేతులకు గాయాలు కాగా, ఊపిరితిత్తుల్లోకి పొగ చేరింది. ప్రస్తుతం అతడు సింగపూర్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పవన్ కళ్యాణ్ అప్పటికప్పుడు సింగపూర్‌కి బయలుదేరి వెళ్లగా.. పవన్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి ఫ్యామిలీ కూడా మార్క్‌ని చూడడానికి వెళ్లారు.అయితే తాజాగా మార్క్ శంకర్ ఆసుపత్రిలో కోలుకుంటున్నట్లు ఫొటోను విడుదల చేశారు కుటుంబసభ్యులు. ఈ ఫొటోలో మార్క్ విజయానికి సంకేతం చూపిస్తున్నట్లుగా పోజ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటో ప్రస్తుతం వైరల్‌గా మారింది. మరోవైపు మార్క్ పూర్తిగా కోలుకోవడానికి మూడు రోజులు పట్టనున్నట్లు సమాచారం.


# లెనిన్‌గా వస్తోన్న అక్కినేని అఖిల్



అఖిల్ అక్కినేని హీరోగా, మురళీ కిషోర్ అబ్బురు దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెనిన్'. అక్కినేని నాగార్జున, సితార ఎంట్టంల్గ÷న్మెంట్స్ నాగవంశీ నిర్మాతలుగా వ్యవహరిస్తున్న ఈ సినిమాకు తాజాగా 'లెనిన్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. అఖిల్ పుట్టిన రోజును పురస్కరించుకుని లెనిన్ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేశారు. ప్రేమ కన్నా ఏ యుద్ధం హింసాత్మకమైనది కాదు.. అనే ట్యాగ్‌లైన్‌తో రూపొందిన ఈ సినిమా గ్లింప్స్ చూస్తుంటే లవ్, యాక్షన్, రొమాన్స్, డివోషనల్ అంశాలతో తెరకెక్కించినట్టు- క్లియర్‌గా అర్థమవుతుది. ముఖ్యంగా తమన్ బ్యాగ్రౌండ్ స్కోర్ అదిరిందనే చెప్పాలి. ఇదిలా ఉండగా లెనిన్ టైటిల్ గ్లిమ్స్ సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. యూట్యూబ్ లో టాప్ లో ట్రెండింగ్ అవుతోంది. ఈ విషయాన్ని మూవీ టీమ్ సోషల్ మీడియా ద్వారా తెలిపింది.

## అదృష్టం తలుపు తట్టింది.. కాని ఈ డైరెక్టర్స్ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు..!

సినిమా ఇండస్ట్రీలో రాణించాలి అంటే టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా ఉండాలి అంటారు. కొందరు దర్శకుల దగ్గర మంచి కథలు ఉన్నా కూడా స్టార్ హీరోల డేట్స్ దొరక్క ఇబ్బందులు పడుతుంటారు. ఒకవేళ దొరికిన కూడా ఏవో అవాంతరాలు వచ్చి ఆ ప్రాజెక్ట్స్ ఆగిపోతుంటాయి. ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో ఇద్దరు డైరెక్టర్స్ అలాంటి పరిస్థితిని ఫేస్ చేస్తున్నారు. వారిద్దరు ఎవరో కాదు హరీష్ శంకర్, క్రిష్ జాగర్ల మూడి. వీరిద్దరికి అదృష్టం తలుపు తట్టింది. కాని ఆ ఆనందం ఎక్కువ సేపు నిలవలేదు. పవన్ కల్యాణ్‌తో హరీష్ శంకర్ ఉస్తాద్ భగత్‌సింగ్ మూవీని దక్కించుకుంటే, క్రిష్ జాగర్లమూడి హరి హర వీరమల్లు ని తెరకెక్కించే ఛాన్స్ అందుకున్నారు.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861